సూర్య 18వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

సంపుటి 18 | సంచిక 229
బుధవారం | 11 జూన్ 2025 | విజయవాడ
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, జ్యేష్ఠ పౌర్ణమి మ.12.22, జ్యేష్ఠ రా.7.50 వర్జ్యం తె.4.24 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.31 నుంచి 12.23 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

- 53 పాయింట్లు తగ్గిన సెన్సెక్స్
- ఒకే పాయింట్ లాభంతో ముగిసిన నిఫ్టీ
- 1.67 శాతం పెరిగిన నిఫ్టీ ఐటీ ఇండెక్స్
- డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 85.67 వద్ద స్థిరం

## గవర్నర్, సీఎం మధ్య యుద్ధం




6 లో

ఇటీవల బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందడం సంచలనం రేపిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటన ఇప్పుడు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, గవర్నర్ థావర్చంద్ గహ్లోత్ మధ్య తీవ్ర వివాదంగా మారుతోంది.

## ప్రపంచ తయారీ కేంద్రంగా
# భారతావని

- సాంకేతిక వస్త్ర రంగం మరింత వేగవంతం
- అన్ని రంగాలలో దేశాన్ని అగ్రగామిగా నిలిపే ప్రయత్నం
- ఆవిష్కరణ మరియు ఎగుమతులను పెంచుతున్నాం
- ఔషధాలు మరియు ఆటోమొబైల్స్ వంటి కీలక రంగాలను లక్ష్యం చేస్తున్నాం
- పారిశ్రామిక వృద్ధి ఎగుమతి మన విజయానికి తార్కాణాలు
- జీ-7 కోసం కెనడాకు వెళ్లనున్న మోడీ
- మార్గం మధ్యలో సైప్రస్‌లో ఆగే అవకాశం
- టర్కీకి బిగ్ మెసేజ్ పంపిస్తున్న భారత్
- సామాజిక మాధ్యమంలో ప్రధాని మోడీ పోస్టు



భారతదేశ సాంకేతిక వస్త్ర రంగంలో వేగవంతమైన వృద్ధిని ప్రధానమంత్రి మోదీ ఎత్తి చూపారు నేషనల్ టెక్నికల్ టెక్స్టైల్స్ మిషన్ మరియు ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం వంటి కీలక ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ముందుకు సాగుతున్న భారతదేశ సాంకేతిక వస్త్ర రంగంలో వేగవంతమైన వృద్ధిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం హైలైట్ చేశారు. కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ రాసిన వ్యాసంపై స్పందిస్తూ, ప్రధానమంత్రి మోదీ బెక్స్ లో ఇలా పంచుకున్నారు, నేషనల్ టెక్నికల్ టెక్స్టైల్స్ మిషన్ మరియు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకం పథకం వంటి కీలక కార్యక్రమాల ద్వారా భారతదేశ సాంకేతిక వస్త్ర రంగం వేగవంతమైన వృద్ధిని సాధిస్తోంది.

## భారత్ జనాభా
# @146 కోట్లు



6 లో

- తగ్గిన సంతానోత్పత్తి
- ఐరాస వెల్లడి

ఈ ఏడాది కూడా జనాభాపరంగా ప్రపంచంలోనే నంబర్ 1 స్థానంలో భారత్ కొనసాగుతోంది ఐరాస అనుబంధ సంస్థ ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ పేర్కొంది. ఈ ఏడాది చివరికల్లా జనాభా 146 కోట్లకు చేరుకుంటుదని అంచనా వేసింది. స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ పేరుతో విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు తెలిపింది.

## తుఫాను ముప్పు తప్పేలా
# ముందే సాగునీరు

- ఖరీఫ్ పంట ప్రణాళిక పక్కాగా అమలు
- 365 రోజుల్లో 3 పంటలు పండించేలా చర్యలు
- నరేగా నిధులతో వరిపొలాల గట్లు వెడల్పు అంతర పంటలతో అధిక లాభాలు
- 35 లక్షల మెట్రిక్ టన్నులకు ఎరువుల వినియోగం తగ్గాలి
- వ్యవసాయ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు



2 లో

ఖరీఫ్ పంటలను తుఫాన్ల నుంచి రక్షించుకునేలా పంటకాలాన్ని ముందుకు తీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ మొదలుపెట్టారు. ఇందుకు అనుగుణంగా గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాలకు ఈ ఏడాది ముందుగానే సాగునీరు విడుదల చేశారు.

## నేడే ఏరువాక అన్నదాతల పండుగ

- వ్యవసాయ పనులకు శుభారంభం
- రైతన్నలకు మంత్రి నారా లోకేష్ ఏరువాక శుభాకాంక్షలు

2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## పట్టణ ప్రాథమిక ఆరోగ్య
# కేంద్రం ప్రారంభం



2 లో

- పేదల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- 50 వేల మందికిపైగా సీఎంఆర్‌ఎఫ్ నుంచి ఆర్థిక సాయం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. ముందుగా అద్దంకి పట్టణంలో రూ.1.50 కోట్లతో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి, జిల్లా కలెక్టర్ వెంకట మురళి రిబ్బను కత్తిరించి ప్రారంభించారు.

## కొమ్మినేనికి 14 రోజుల రిమాండ్

- అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో అరెస్ట్
- సోమవారం హైదరాబాద్‌లో కొమ్మినేనిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



2 లో

## రాష్ట్రంలో రిలయన్స్ పెట్టుబడులు

- బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు ఏపీ ప్రభుత్వంతో ఎంవోయు
- ఒకో ప్లాంట్ రూ.130 కోట్లు
- మొత్తం 500 ప్లాంట్లు



2 లో

ప్రముఖ సంస్థ రిలయన్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో పెట్టుబడి పెట్టనున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రిలయన్స్ సంస్థల మధ్య గతంలో ఎంవోయూ కుదిరింది. ఈ అవగాహన ఒప్పందం ప్రకార రాష్ట్రంలో 65 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చింది.

## రైతులకు వ్యవసాయ అధికారులు
# సలహాలు ఇవ్వాలి

- రైతులకు సకాలంలో నాణ్యమైన వేరుశనగ విత్తనం పంపిణీ
- పెడపల్లిలో సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ
- మహిళలకు ఆగస్టు 15వ తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణం
- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ



3 లో

వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సలహాలు ఇవ్వాలని ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు రైతులకు అందజేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. మంగళవారం పెడపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఖరీఫ్ సీజన్ ద్వారా వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు.

## అంతా ఇంతే!




మేం కూడా పూర్తి స్వేచ్ఛను వినియోగించుకుంటున్నాం సార్


## ఓటర్ల జాబితా డేటా తేదీని
# వెల్లడించండి



6 లో

మహారాష్ట్ర, హరియాణా విషయమై ఈసీని కోరిన రాహుల్ గాంధీ మహారాష్ట్ర, హరియాణా ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా (డేటా) సమాచారాన్ని అందించాలని ఎన్నికల సంఘం (ఈసీ) నిర్ణయించడం ప్రశంసనీయమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## రానున్న రెండు
# రోజులు వర్షాలు



2 లో

### గంటకు 60 కిలోమీటర్ల వేగంలో ఈదురుగాలులు

వాయువ్య ఉత్తర్రపదేశ్ నుండి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు ఉత్తర మధ్యప్రదేశ్, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మరియు మధ్య ఒడిశా మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీని ప్రభావంతో రానున్న రెండు రోజులపాటు రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు.

## యోగాడే రికార్డు కోసం
# ప్రపంచం చూపు విశాఖవైపు

- రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి
- పట్టుదల, కమిట్‌మెంట్‌తో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఇంటికి వెళ్లేవరకు అధికారులదే బాధ్యత
- అధికారులతో రాష్ట్ర విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ సమీక్ష



3 లో

విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం అత్యంత కీలకమైంది, ఆరోజున మనం సాధించబోయే రికార్డు కోసం ప్రపంచమంతా విశాఖ మహానగరం వైపు చూస్తోంది, ప్రధాని మోడీజీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులకు విజ్ఞప్తిచేశారు.




## రానున్న రెండు రోజులు వర్షాలు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : వాయువ్య ఉత్తరప్రదేశ్ నుండి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు ఉత్తర మధ్యప్రదేశ్, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మరియు మధ్య ఒడిశా మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. దీని ప్రభావంతో రానున్న రెండు రోజులపాటు రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. గంటకు 40-60కిమీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రజలు హోర్డింగ్స్, చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న గోడలు, భవనాలు వంటి వాటి దగ్గర నిలబడరాదన్నారు. మరోవైపు కొన్నిచోట్ల ఉక్కపోతతో పాటు ఎండ ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. విభిన్న వాతావరణ పరిస్థితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రేపు విజయనగరం, పార్వతీపురంమన్యం, పశ్చిమగోదావరి,ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, నెల్లూరు జిల్లాల్లో 40- 41ఓ వరకు ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యే అవకాశం ఉందన్నారు. రానున్న మూడు రోజులు వాతావరణం క్రింది విధంగా ఉండనున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వివరించారు. ప్రకాశం, నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్నిప్రాంతాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అకాశం ఉందన్నారు. నెల్లూరు, నంద్యాల, కర్నూలు, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాల్లో కొన్నిప్రాంతాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. అల్లూరి సీతారామరాజు, ప్రకాశం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అకాశం ఉంది. మిగతా జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తూర్పుగోదావరి, పల్నాడు, ప్రకాశం, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు కురిసే అకాశం ఉంది.

# ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఘటనలపై సీఎం బాబు సమీక్ష

- యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసులో వేగంగా విచారణ పూర్తి చేయాలని ఆదేశం
- పక్కాగా ఆధారాల సేకరణతో నిర్దిష్ట సమయంలో కఠిన శిక్షలు పడేలా చూడాలన్న సీఎం
- పోలీసులకు పూర్తి స్వేచ్ఛను ఇస్తున్నా...గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలన్న ముఖ్యమంత్రి
- రెండు ఘటనల్లో దర్యాప్తు, చర్యల వివరాలను సిఎంకు వివరించిన డీజీపీ, ఉన్నతాధికారులు
- అనంత పోలీసులకు సీఎం ఫుల్ పవర్స్
- నిందితుడి పథకాలు కట్, ఆస్తుల సీజ్
- ఆడబిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితి రాష్ట్రంలో తీసుకురావాలన్న సిఎం చంద్రబాబు





ఏపీ స్టేట్ బ్యూరో,సూర్య ప్రధాన ప్రతినిధి : ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆడబిడ్డలపై జరిగిన రెండు ఘటలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉండవల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేశారు. అనంతపురం పట్టణంలో ఇంటర్ విద్యార్థిని హత్య, శ్రీ సత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగురాళ్లపల్లిలో బాలికపై అత్యాచారం ఘటనపై సీఎం సమీక్షించారు. రెండు ఘటనలపై డీజీపీ సహా ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి దర్యాప్తు అంశాలను వివరించారు. అనంతపురం ఘటనలో తన్మయి అనే యువతి తెలిసిన వ్యక్తి చేతిలో హత్యకు గురికాగా....ఏడుగురాళ్లపల్లిలో బాలికపై కొద్దిమంది చాలా కాలంగా అత్యాచారానికి పాల్పడడం దారుణమని అన్నారు. ఈ రెండు ఘటనలపై సీఎం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కేసు పూర్వాపరాలు పూర్తిగా తెలుసుకున్న ముఖ్యమంత్రి...ఈ కేసుల్లో నిందితులకు వెంటనే శిక్షలు పడాలని అన్నారు. వెంటనే విచారణ పూర్తి చేసి ఛార్జ్‌షీట్ దాఖలు చేసి ట్రయల్స్ పూర్తయ్యేలా చూడాలన్నారు. ప్రత్యేక శ్రద్ధతో పక్కాగా ఆధారాలు సేకరించి నిందితులకు అత్యంత కఠిన శిక్షలు పడేలా చూడాలని సీఎం అన్నారు. మహిళలపై నేరాల విషయంలో పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలన్నారు. నేరం చేయాలనే ఆలోచన ఉన్నవారు పోలీసులు తీసుకునే చర్యల గురించి భయపడే పరిస్థితి రావాలన్నారు. ఆడబిడ్డలపై క్షణికావేశంలోనో...గంజాయి మత్తులోనో...వ్యవస్థీకృతంగానో నేరాలకు పాల్పడే వారికి శిక్షతప్పదనే అభిప్రాయాన్ని కలిగించాల్సి ఉందని సీఎం అన్నారు. ఈ రెండు ఘటనలే కాకుండా...మహిళలపై అఘాయిత్యాలకు, వారిపై హింసకు, లైంగిక దాడికి ఎవరు పాల్పడినా గట్టి సందేశం ఇచ్చేలా పోలీస్ శాఖ దర్యాప్తు, చర్యలు ఉండాలని సీఎం అన్నారు. గత ప్రభుత్వంలో 5 ఏళ్లు నేరగాళ్లపై నియంత్రణ లేదని, గంజాయి, డ్రగ్స్, చట్టం అంటే భయం లేకపోవడం వల్ల నేరగాళ్లు అదుపులో లేకుండా పోయారని...దీంతో నేటికీ కొందరు పాత అలవాట్లను మానుకోవడం లేదని అన్నారు. ముఖ్యంగా గంజాయి బ్యాచ్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని ఆదేశించారు. ఈ విషయంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నానని....100 శాతం మార్పు కనిపించాలని సీఎం తెలిపారు. ఈ సమీక్షలో చీఫ్ సెక్రటరీ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, ఇంటలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్రలడ్డా ఇతర అధికారులు పాల్గొన్నారు. అనంతపురంలో వరుసగా మహిళలపై చోటు చేసుకున్న రెండు ఘటనలు ప్రభుత్వాన్ని పూర్తిగా ఆత్మరక్షణలోకి నెట్టేసినట్లు కనిపిస్తోంది. ఓవైపు అమరావతి మహిళల్ని వేశ్యలుగా అభివర్ణిస్తూ సాక్షి టీవీలో జరిగిన డిబేట్ పై దూకుడుగా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వానికి రాయలసీమలో చోటు చేసుకున్న ఈ ఘటనలు ఇబ్బందికరంగా మారాయి. దీంతో సీఎం చంద్రబాబు వీటిపై తక్షణ చర్యలు తీసుకునేలా పోలీసులతో పాటు ఇతర అధికారులకు ఫుల్ పవర్స్ ఇచ్చేశారు. అనంతలో రెండు ఘటనలపై సీరియస్ గా ఉన్న సీఎం చంద్రబాబు పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్లు తెలిపారు. గంజాయి బ్యాచ్ ఆట కట్టించాలి ఆడ బిడ్డలపై చేయి వేయాలంటే భయపడే పరిస్థితి రావాలని వారికి సూచించారు.యువతి హత్య, మరో బాలికపై సామూహిక అత్యాచారం కేసులో విచారణ వేగంగా పూర్తి చేసి నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూడాలని ఆదేశించారు. దీంతో పోలీసులు, ఇతర అధికారులు రంగంలోకి దిగారు. ఈ రెండు ఘటనల్లో ఒకటైన ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య కేసును ఛేదించినట్లు ఎస్పీ ఇవాళ తెలిపారు. నిందితుడు నరేష్‌ను అరెస్ట్ చేశామన్నారు. పోస్ట్‌మార్టం రిపోర్టులో తలకు దెబ్బతగలడం వల్లే మృా ఎతిచెందిదని తేలిందన్నారు. నరేష్‌తో తన్మయికి 3 నెలల నుంచి పరిచయం ఉందని, పెళ్లి చేసుకుందామని తీసుకెళ్లి కొట్టి చంపేశాడని తెలిపారు. నెల రోజుల నుంచి పెళ్లి చేసుకోవాలని వేధిస్తున్నందునే నరేష్ ఈ హత్య చేసినట్లు తెలిపారు. అలాగే ఈ కేసులో నిర్లక్ష్యం వహించిన వన్‌టౌన్ సీఐ రాజేంద్రనాథ్ ను ఎస్పీ సస్పెండ్ చేశారు. ఇలాంటి ఘటనలను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటోందన్నారు. ఈ కేసులో నిందితునికి సంబంధించిన ఆస్తులన్నీ అటాచ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అలాగే ఆ కుటుంబానికి సంక్షేమ పథకాలన్నీ రద్దు చేసినట్లు తెలిపారు. ఇలాంటి కేసుల్లో నిందితులపై ఇకపై కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు.

# తుఫాను ముప్పు తప్పేలా ముందుగానే సాగునీరు

- ఖరీఫ్ పంట ప్రణాళిక పక్కాగా అమలు
- 365 రోజుల్లో 3 పంటలు పండించేలా చర్యలు
- నరేగా నిధులతో వరిపొలాల గట్లు వెడల్పు... అంతరపంటలతో అధిక లాభాలు
- 35 లక్షల మెట్రిక్ టన్నులకు ఎరువుల వినియోగం తగ్గాలి
- వ్యవసాయ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఖరీఫ్ పంటలను తుఫాన్ల నుంచి రక్షించుకునేలా పంటకాలాన్ని ముందుకు తీసుకురావాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ మొదలుపెట్టారు. ఇందుకు అనుగుణంగా గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాలకు ఈ ఏడాది ముందుగానే సాగునీరు విడుదల చేశారు. అధికారులు ఈ మేరకు వివరాలను మంగళవారం ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో జరిగిన వ్యవసాయ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రికి తెలిపారు. పశ్చిమ గోదావరి, ఏలూరు, కోనసీమ, తూర్పుగోదావరి, కాకినాడ, కృష్ణా జిల్లాల్లో భూములకు కాలువల ద్వారా ఇప్పటికే నీరు విడుదల చేశామని, జూలై మొదటివారంలో గుంటూరు, బాపట్ల, ప్రకాశం జిల్లాలకు నీరు ఇచ్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అలాగే రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో ప్రధానంగా వరి, కందులు, వేరుశనగ, ప్రత్తిసాగు చేస్తుండగా... వేరుశనగ, ప్రత్తి సాగు తగ్గుతూ వస్తోందని, కందుల సాగుమాత్రం పెరిగిందని, వరి సాగు స్థిరంగా కొనసాగుతోందని అధికారులు చెప్పారు.

**20 ఏళ్లల్లో 14 తుఫాన్లు :**

గత 20 ఏళ్లుగా పరిశీలిస్తే ఆంధ్రప్రదేశ్ 14 తుఫాన్లను ఎదుర్కొంది. వీటిలో 5 తుఫాన్లు అక్టోబర్‌లో, 6 తుఫాన్లు నవంబర్‌లో, 3 తుఫాన్లు డిసెంబర్‌లో రాష్ట్రంపై ప్రభావం చూపాయి. అక్టోబర్‌లో వచ్చే తుఫాన్లు ఎక్కువగా ఉత్తర కోస్తా, తూర్పుగోదావరి జిల్లాలకు నష్టం కలిగించాయి.

**ఇక నుంచి ఏటా 3 పంటలు**

365 రోజులు సాగుభూములు పచ్చగా ఉండేలా చూడాలని... ఇందుకోసం 3 పంటల విధానం తీసుకురావాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. వచ్చే ఏడాది వేసవిలో ఉత్తర కోస్తా, గోదావరి, కృష్ణా డెల్టా ప్రాంతాల్లోని 5 లక్షల ఎకరాల్లో వేసవి పంటలు వేయాలని చెప్పారు. అనంతపురం వంటి జిల్లాల్లో 365 రోజుల్లో కేవలం 4 నెలలే పంటలు సాగు చేసి, 8 నెలల పాటు భూములు ఖాళీగా వదిలేస్తున్నారని...దీనివల్ల భూసారం దెబ్బతింటోందని, అలాకాకుండా మిగిలిన 8 నెలలు కూడా ఏదో ఒక పంట సాగు చేసే పరిస్థితులు కల్పించాలని చెప్పారు. వచ్చే వేసవిలో జలవనరుల లభ్యత ఉన్న 141 మండలాల్లోనూ పంటల సాగు జరిగేలా రైతుల్ని సన్నద్ధం చేయాలన్నారు. ఇందులో 19 మండలాలు రిజర్వాయర్లు, 57 మండలాలు చెరువులు, 65 మండలాలు భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నాయని... వీటిని వినియోగించుకుని దిగుబడులు సాధించాలన్నారు. అలాగే వరిలో అధిక డిమాండ్ ఉన్న సన్నరకాలను పండించేలా రైతులను ప్రోత్సహించాలని చెప్పారు.

**వరి రైతు లాభపడేలా చర్యలు :**

వరి రైతుకు ఆదాయం మరింత పెరిగే మార్గాలు చూడాలని అధికారులకు చెప్పిన ముఖ్యమంత్రి... వరిలో అంతర పంటగా గట్లపై కూరగాయలు, పండ్ల మొక్కలు పెంచే విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలన్నారు. రైతుల పొలం మధ్యలో వెడల్పుగా అదనపు గట్లు వేసేలా అవగాహన కల్పించాలన్నారు. అవసరమైతే ఈ గట్లు నరేగా నిధులతో ఏర్పాటు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. అలాగే వరిపంట మధ్యలో లేదా, పంట చుట్టూ ఆక్వాకల్చర్, హార్టీకల్చర్ సాగును కూడా ప్రయత్నించాలన్నారు.

**కొనుగోళ్లతో పొగాకు రైతుల్లో సంతృప్తి :**

హెచ్డీ బర్లీ పొగాకు కొనుగోళ్లు పర్చూరు ఏఎంసీలో ప్రారంభించామని, దీనిపై రైతుల్లో సంతృప్తి వ్యక్తమైందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. హెచ్డీ బర్లీ స్థానంలో ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. కోకో, మామిడి కొనుగోళ్ల వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. మరోవైపు వాట్సాప్ గవర్నెన్స్ మన మిత్ర ద్వారా కొత్తగా వ్యవసాయ శాఖకు సంబంధించి 3 సేవలు అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు. పంటల బీమా, వ్యవసాయ యాంత్రీకరణ, మార్కెఫెడ్‌కు సంబంధించిన సేవలను ఇకపై వాట్సప్ ద్వారా రైతులు పొందే అవకాశం కలిగిందన్నారు. రైతులకు ఆఫ్ లైన్, ఆన్ లైన్ లో కూడా వ్యవసాయ విజ్ఞానంపై అవగాహన పెంచాలని ముఖ్యమంత్రి అన్నారు.

**ఎరువుల వినియోగం తగ్గాలి :**

ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి... భూసారాన్ని కాపాడేందుకు కృషి చేయాలి. ఎక్కడా ఎరువుల కొరత లేకుండా చూడాలి... ఎరువులు, పురుగుమందుల వినియోగంపై తాజా సమాచారం ఉండాలి. రాష్ట్రంలో గత ఏడాది పంటకాలంలో 39 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ ఏడాది దానిని 35 లక్షల మెట్రిక్ టన్నులకు తగ్గించేలా చూడాలి. పల్సెస్, మిల్లెట్స్ సాగు పెరగాలి. ఈ సీజన్‌లో రైతులు కోరిన 24 గంటల్లో బ్యాంకులు రుణాలు ఇవ్వాలి. అని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి

- పేదల ఆరోగ్యంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ
- 50 వేల మందికిపైగా సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సాయం
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అద్దంకి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. బాపట్ల జిల్లా అద్దంకి నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను మంత్రి ప్రారంభించారు. ముందుగా అద్దంకి పట్టణంలో రూ.1.50 కోట్లతో నిర్మించిన పట్టణ ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి గొట్టిపాటి, జిల్లా కలెక్టర్ వెంకట మురళి రిబ్బను కత్తిరించి ప్రారంభించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ మీడియాతో మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత నియోజకవర్గంలో ఐదు ఆరోగ్య కేంద్రాలు నెలకొల్పేందుకు అనుమతి ఇచ్చినట్లు గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. అద్దంకి పట్టణ పరిధిలో సుమారు రూ. 1.50 కోట్లు వెచ్చించి ఆసుపత్రిని నిర్మించినట్లు చెప్పారు. ఈ నెలాఖరుకి నియోజకవర్గం పరిధిలోని మరో 4 ఆరోగ్య కేంద్రాలను కూడా ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గం ప్రజల కోరిక మేరకు మేదరమెట్లలో త్వరలోనే డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. పేదల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని తెలిపిన మంత్రి.. గడిచిన ఏడాదిలో కాలంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 50,000 మందికి పైగా ఆర్థిక సాయం పొందారని మంత్రి పేర్కొన్నారు. అద్దంకి నియోజకవర్గంలో 700 మందికి పైగా సీఎంఆర్ఎఫ్ తో లబ్ధిపొందారని మంత్రి గుర్తు చేశారు. అనంతరం అద్దంకి మండలం గోవాడ గ్రామ పరిధిలో నామ్ రోడ్డు నుంచి గోవాడ గ్రామానికి రూ. 1.20 కోట్ల వ్యయంతో కొత్త నిర్మించిన తారు రోడ్డును మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ప్రారంభించారు. తొలి దశలో రూ. 6 కోట్ల వ్యయంతో నియోజకవర్గంలో రోడ్లు వేశామని, మరో రూ. 7.5 కోట్లతో రెండో దశలో రహదారుల వేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. కేంద్ర నిధులను వైసీపీ ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని మంత్రి గొట్టిపాటి ఆరోపించారు. పనికి ఆహార పథకం కింద వచ్చే నిధులను కూడా పక్కదారి పట్టించారని ఆయన వాపోయారు. అన్ని ప్రాంతాలకు తాగునీట సరఫరా, రోడ్ల నిర్మాణం, మరమత్తులతో పాటు మొత్తం 175 నియోజకవర్గాల పరిధిలో మౌలిక వసతుల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందన్నారు. అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను మరింత ప్రోత్సహించడానికే... షైనింగ్ స్టార్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిపివేసిన అభివృద్ధి పనులన్నింటినీ మరలా ప్రారంభించి పూర్తి చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా వివరించారు. అనంతరం కొటికలపూడి పంచాయితీ, పార్వతీపురం గ్రామ పరిధిలో జల జీవన్ మిషన్ కింద సురక్షిత మంచినీటి పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్థానికులతో ఆత్మీయ సంభాషణ చేశారు. పలు అంశాలను ప్రజల వద్ద ప్రస్తావించారు.





**సామాన్యులకు పెద్ద పీట వేస్తూ...**

రాజకీయ పార్టీలకు అతీతంగా పల్నాడు ప్రాంతం ప్రజల్లో తనకంటూ ఒక సొంత బ్రాండ్ క్రియేట్ చేసుకున్న ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్.., అభివృద్ధి పనులు, ప్రారంభోత్సవాల్లోనూ తన మార్కు చూపిస్తున్నారు. సామాన్యులకు పెద్ద పీట వేస్తూ కోట్లాది రూపాయిల అభివృద్ధి పనులను కూడా వారితోనే ప్రారంభం చేయిస్తూ... ప్రజల అభిమానాన్ని చూరగొంటున్నారు. ఎప్పుడూ అందుబాటులో ఉంటూ... ప్రజల అవసరాలను తీర్చుతున్నారు. అందుకే పల్నాడు ప్రాంత ప్రజలు కూడా తమ అభిమాన నేతను గుండెల్లో పెట్టుకుని ఆరాధిస్తున్నారు.

# నేడే ఏరువాక అన్నదాతల పండుగ

- వ్యవసాయ పనులకు శుభారంభం
- రైతన్నలకు మంత్రి నారా లోకేష్ ఏరువాక శుభాకాంక్షలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : నాగరికత ఎంతగా ముందుకు సాగినా.. నాగలి లేనిదే పని జరగదు. రైతు లేనిదే పూట గడవదు. అలాంటి వ్యవసాయానికి సంబంధించిన పండుగే ఏరువాక పౌర్ణమి. దీనినే హలపౌర్ణమి అని కూడా అంటారు. ఇంతకీ ఈ ఏరువాక పౌర్ణమి విశిష్టత ఏమిటి. దాన్ని ఈ రోజునే ఎందుకు చేసుకుంటారు అంటే... వైశాఖ మాసం ముగిసి జ్యేష్ఠం మొదలైన తరువాత వర్షాలు కురవడం మొదలవుతాయి. ఒక వారం అటూ ఇటూ అయినా కూడా, జ్యేష్ఠ పౌర్ణమినాటికి తొలకరి పడక మానదు. భూమి మెత్తబడకా మానదు. అంటే నాగలితో సాగే వ్యవసాయపు పనులకు ఇది శుభారంభం అన్నమాట. అందుకనే ఈ రోజున ఏరువాక అంటే దుక్కిని ప్రారంభించడం అనే పనిని ప్రారంభిస్తారు. అయితే జ్యేష్ఠ శుద్ధ పౌర్ణమి వరకూ ఎందుకు ఆగడం. ఖాళీగా ఉంటే కాస్త ముందర నుంచే ఈ దుక్కిని దున్నేయవచ్చు కదా అన్న అనుమానం రావచ్చు. ఎవరికి తోచినట్లు వారు తీరికని బట్టి వ్యవసాయాన్ని సాగిస్తే ఫలితాలు తారుమారైపోతాయి. సమిష్టి కృషిగా సాగేందుకు, పరాగ సంపర్కం ద్వారా మొక్కలు ఫలదీకరణం చెందేందుకు, రుతువుకి అనుగుణంగా వ్యవసాయాన్ని సాగించేందుకు... ఇలా రకరకాల కారణాలతో ఒక వ్యవసాయిక క్యాలండర్‌ను ఏర్పరిచారు మన పెద్దలు. అందులో భాగమే ఈ ఏరువాక పౌర్ణమి. కొంతమంది అత్యుత్సాహంతో ముందే పనిని ప్రారంభించకుండా, మరికొందరు బద్ధకించకుండా... ఈ రోజున ఈ పనిని చేపట్టక తప్పదు.

**వ్యవసాయ పనిముట్లకు పూజలు...**

ఏరువాక పౌర్ణమి రోజు వ్యవసాయ పనిముట్లు అన్నింటినీ కడిగి శుభ్రంచేసుకుంటారు రైతులు. వాటికి పసువుకుంకుమలు అద్ది పూజించుకుంటారు. ఇక ఎద్దుల సంగతైతే చెప్పనక్కర్లేదు. వాటికి శుభ్రంగా స్నానం చేయించి, వాటి కొమ్ములకు రంగులు పూస్తారు. కాళ్లకు గజ్జలు కట్టి, పసుపుకుంకుమలతో అలంకరించి హారతులిస్తారు. పొంగలిని ప్రసాదంగా చేసి ఎద్దులకు తినిపిస్తారు. ఇక ఈ రోజున జరిగే తొలి దుక్కిలో కొందరు తాము కూడా కాడికి ఒక పక్కన ఉండి ఎద్దుతో సమానంగా నడుస్తారు. వ్యవసాయ జీవనంలో తమకు అండగా నిలిచి, కష్టసుఖాలను పాలుపంచుకునే ఆ మూగ జీవాల పట్ల ఇలా తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తారు. ఇక ఏరువాక సాగుతుండగా, అలుపు తెలియకుండా పాటలు పాడుకునే సంప్రదాయమూ ఉంది. అందుకనే ఏరువాక పాటలు, నాగలి పాటలకి మన జానపద సాహిత్యంలో గొప్ప ప్రాముఖ్యత ఉంది. జ్యేష్ఠ మాసంలో మొదలయ్యే నైరుతి రుతుపవనాల ప్రభావం ఇంచుమించు భారతదేశమంతటా ఉంటుంది. మన దేశంలోని దాదావు 80 శాతం వర్షపాతం ఈ నైరుతి వల్లనే ఏర్పడుతుంది. కాబట్టి ఈ ఏరువాక పౌర్ణమిని దేశమంతటా జరువుకుంటారు. వున్నమి నాడు పూజలు చేయడం వల్ల ఆ సంవత్సరం అంతా పంటలు సమృద్ధిగా పండుతాయని అన్నదాతలు విశ్వసిస్తారు.

**రైతన్నలకు మంత్రి నారా లోకేష్ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు.**

తెలుగు రాష్ట్రాల్లోని రైతన్నలందరికీ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ ఏరువాక పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. వ్యవసాయ పనులను ప్రారంభిస్తూ ప్రకృతిని దైవంగా భావించి భూమిని పూజించే సంప్రదాయం మనదని పేర్కొన్నారు. వర్ష ఋతువు ఆరంభమయ్యే జ్యేష్ఠ పౌర్ణమి నాడు భూమిని పూజించడమే గాక వ్యవసాయానికి ఆధారమైన పశుసంపద రోగాల బారిన పడకుండా అన్నదాతలు సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహిస్తారని తెలిపారు.

## కొమ్మినేనికి 14 రోజుల రిమాండ్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యల విషయంలో ప్రముఖ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనను గుంటూరు జిల్లా మంగళగిరిలోని కోర్టు ముందు హాజరుపరిచారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం శ్రీనివారావుకు 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఉత్తర్వుల అనంతరం కొమ్మినేనిని గుంటూరు జిల్లా జైలుకు పోలీసులు తరలించారు. రాజధాని రైతులు, మహిళల ఫిర్యాదు మేరకు గుంటూరు జిల్లా తుళ్లూరు పోలీసు స్టేషన్‌లో ఈ కేసు నమోదైంది. ప్రముఖ టీవీ ఛానల్ లో కొమ్మినేని నిర్వహించిన చర్చా కార్యక్రమంలో కృష్ణంరాజు అమరావతి మహిళలపై షాకింగ్ కామెంట్స్ చేశారు. అయితే ఆ వ్యాఖ్యలను కొమ్మినేని సమర్థించినట్లు ఆరోపణలు రావడంతో అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో కొమ్మినేనితో పాటు మరో జర్నలిస్టు వాడపల్లి కృష్ణంరాజు కూడా నిందితుడిగా ఉన్నారు.ఇక ఇప్పటికే ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాల నుంచి తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, ఐటీ చట్టం కింద నాన్-బెయిలబుల్ సెక్షన్లలో కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజు, సాక్షి యాజమాన్యంపై కేసులు నమోదయ్యాయి. మరోవైపు సాక్షి యాజమాన్యం, వైసీపీ నేతలు కొమ్మినేని అరెస్టును వ్యతిరేకిస్తూ కామెంట్స్ చేస్తున్నారు.

## ఏపీ జాతీయ మహిళా కమిషన్ షాక్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో అధికార, విపక్షాలకు ఒకే రోజు జాతీయ మహిళా కమిషన్ షాకులిచ్చింది. రాష్ట్రంలో తాజాగా చోటు చేసుకున్న రెండు సంచలన ఘటనలపై సుమో టోగా కేసు నమోదు చేసి దర్యాప్తుకు ఏపీ డీజీపీకి ఆదేశాలు పంపింది. అంతే కాదు ఈ రెండు వ్యవహారాలపై తీసుకున్న చర్యలను తమకు తెలియజే యాలంటూ కూడా ఆదేశాల్లో పేర్కొంది. ఈ విషయాన్ని తమ ఎక్స్ హ్యాండిల్ లోనూ పోస్ట్ చేసింది. తాజాగా సాక్షి టీవీలో చర్చ సందర్భంగా అమరావతి మహిళలపై జర్నలిస్ట్ వి.వి.ఆర్. కృష్ణంరాజు చేసిన అవమానకరమైన వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన వార్తలను సుమోటోగా విచారణకు స్వీకరించినట్లు జాతీయ మహిళా కమిషన్ తెలిపింది. అమరావతిని వేశ్యల రాజధానిగా పేర్కొనడం మహిళా రైతులకు దారుణమైన అవమానమని తెలిపింది. ప్రజా చర్చలో ఇటువంటి ఆమోదయోగ్యం కాని, రెచ్చగొట్టే ప్రకటనలను ఎన్‌సిడబ్ల్యు తీవ్రంగా ఖండిస్తుందని, త్వరితగతిన దర్యాప్తు చేయాలని, సంబంధిత చట్టాల ప్రకారం రాజుపై కఠిన చర్యలు తీసుకోవాలని చైర్‌పర్సన్ విజయ రహత్కర్ ఆదేశించారు. ఈ మేరకు తగిన చర్యలు తీసుకుని మూడు రోజుల్లో తమకు నివేదించాలని ఆదేశించారు. అలాగే అనంతపురం విద్యార్థిని తన్మయి దారుణ హత్య నగరాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని జాతీయ మహిళా కమిషన్ మరో ట్వీట్ లో తెలిపింది. అధికారులు కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అనే శీర్షికతో వచ్చిన మీడియా నివేదికను జాతీయ మహిళా కమిషన్ స్వయంగా స్వీకరించిందని తెలిపింది. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం నివాసి అయిన 20 ఏళ్ల సాకే తన్మయి దారుణంగా హత్య చేయబడి, ఆమె మృాఎతదేహాన్ని తగలబెట్టారని ఆ నివేదిక పేర్కొందని తెలిపింది. నేరం యొక్క భయంకరమైన స్వభావం, బాధితురాలి కుటుంబం, సమాజానికి కలిగించిన గాయం పట్ల కమిషన్ తీవ్ర దిగ్భ్రాంతి చెందిందనట్లు వెల్లడించింది. ఇటువంటి హింసాత్మక చర్యలు మానవ హక్కులను తీవ్రంగా ఉల్లంఘించడం, మహిళల భద్రత , గౌరవాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయని తెలిపింది.

## కాకాణికి 14 రోజుల రిమాండ్





ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి సిబిఐ కోర్టు మంగళవారం 14 రోజుల రిమాండ్ విధించింది. అక్రమ మైనింగ్ కేసులో ఇప్పటికే ఆయన రిమాండ్‌లో ఉన్న సంగతి తెలిసిందే. మరో కేసులో 14 రోజుల రిమాండ్ విధించడంతో ..ఆయనను సిఐడి అధికారులు నెల్లూరు జిల్లా జైలుకు తరలించారు. మాజీ మంత్రి సోమిరెడ్డిపై అనుచిత పోస్టులపై మంగళగిరిలో కాకాణిపై సిఐడి కేసు నమోదు చేసింది.

## ఏపీలో రిలయన్స్ పెట్టుబడులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రముఖ సంస్థ రిలయన్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరో పెట్టుబడి పెట్టనున్నట్లు సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో బయో గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రిలయన్స్ సంస్థల మధ్య గతంలో ఎంవోయూ కుదిరింది. ఈ అవగాహన ఒప్పందం ప్రకార రాష్ట్రంలో 65 వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఒక్కో ప్లాంట్ 130 కోట్ల రూపాయల ఖర్చుతో 500 బయో గ్యాస్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి రిలయన్స్ ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. అయితే ఈ ఒప్పందం తర్వాత.. ఏపీలో మరోచోట పెట్టుబడులు పెట్టేందుకు రిలయన్స్ సంస్థ ఆసక్తి చూపుతోంది. రూ.1,622 కోట్లతో బెవరేజెస్ యూనిట్ ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ఆసక్తి ప్రదర్శిస్తోంది. రూ.1622 కోట్లతో కర్నూలు జిల్లాలో రిలయన్స్ బెవరేజెస్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆలోచిస్తోంది. ఈ మేరకు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి రిలయన్స్ సంస్థ సమర్పించింది. కర్నూలు జిల్లాలో ఏర్పాటు చేసే బెవరేజేస్ యూనిట్‌లో ప్యాకేజ్డ్ సాఫ్ట్‌డ్రింక్‌లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ తయారు చేయనున్నట్లు రిలయన్స్ తెలిపింది.

## టీడీపీ కొత్త ప్లాన్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది. వచ్చే జూలై 1 నుంచి గడపగడపకు కార్యక్రమాన్ని ప్రారంబించనుంది. దీనికి సంబంధించి పక్కా ప్రణాళికను ఇప్పటికే రూపొందిం చినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నా యి. ఏడాది పూర్తయిన నేపథ్యంలో పాలనా పరంగా తీసుకున్న నిర్ణయాలు, ప్రజలకు చేసిన మేళ్లు, సంక్షేమం, అభివృద్ధి వంటి అనేక అంశాలను ప్రజలకు వివరించనున్నారు. ప్రజల పరంగా పార్టీ హవా తగ్గకూడదన్న వ్యూహాన్ని కూడా అమలు చేస్తున్నారు. ప్రతి విషయంలోనూ పార్టీని ప్రజలకు కనెక్షన్ కలిపి ఉంచేలా నిర్ణయం తీసుకున్నారు.

**ఏంటి లక్ష్యం..?**

పాలనపరంగా ఏడాది పూర్తయినప్పటికీ.. పార్టీ అధినేత చంద్రబాబు ఆశిస్తున్న స్థాయిలో ప్రజల నుంచి ప్రభుత్వంపై రియాక్షన్ ఉండడం లేదు. నిజానికి చంద్రబాబు ఇప్పటికేచేయించిన సర్వేల్లో 80 శాతం సంతృప్తి ఉందని చెబుతున్నా.. క్షేత్రస్థాయిలో నాయకులకు అంతే మొత్తంలో ప్రజల నుంచి వ్యతిరేకత ఉందన్న విషయం తరచుగా చర్చకు వస్తోంది. దీనివల్ల పై స్థాయిలో ఎంత చేసినా.. రేవుఎన్నికల సమయానికి ఇబ్బందులు తప్పవన్న అంచనాలు ఉన్నాయి. ప్రధానంగా ఎన్నికల వరకు వేచి చూడకుండా.. ఇప్పటి నుంచి మురికి కడుక్కునే ప్రయత్నాలు చేస్తున్నారు. దీనిలో భాగంగానే సంక్షేమ పథకాలపై అసంతృప్తి ఉన్నవారిని, పథకాలు అందని వారిని కూడా గుర్తించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అదేవిధంగా ఎమ్మెల్యేలకు-ప్రజల మధ్య గ్యాప్ పెరుగుతున్నదన్న సంకేతాలు బలంగా వస్తున్న నేపథ్యంలో ఈ గ్యాప్ను సాధ్యమైనంత త్వరగా తగ్గించేందుకు కూడా ప్రభుత్వం పరంగా పార్టీ ఈ చర్యలకు నడుంబిగించింది. వాస్తవానికి క్షేత్రస్థాయిలో చంద్రబాబుకు ఉన్న పేరు గ్రాఫ్ పరంగా చూసుకుంటే పెరిగింది. కానీ, ఎన్నికల విషయానికి వస్తే.. చంద్రబాబును చూసి వేసే వారికంటే.. కూడా నాయకులను చూసి ఓటేసేవారు పెరుగుతారన్న అంచనా ఉంది.. ఈ నేపథ్యంలోనే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలను యాక్టివ్ చేసే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు. ఈ క్రమంలోనే గడపగడపకు కార్యక్రమాన్ని విజయవంతం చేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు.



# తెలుగువారి ఆత్మ గౌరవానికి ఎన్టీఆర్ కృషి చేశారు

అద్దంకి: ప్రభుత్వాలు మారినా... తరాలు మారినా... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మారనవి నందమూరి తారక రామారావు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు మాత్రమే అని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి మండలం పార్వతీపురంలో మంగళవారం నాడు, తెలుగుదేశం వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు విగ్రహాన్నిమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలుగువారి ఆత్మ గౌరవం కోసం వుట్టిన పార్టీ తెలుగుదేశం అన్నారు. నాడు తెలుగువారి ఆత్మ గౌరవం కోసం ఎన్టీఆర్ కృాషి చేస్తే... నేడు తెలుగు వారి అభ్యున్నతి కోసం సీఎం చంద్రబాబు నాయుడు కష్ట పడుతున్నారని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. తెలుగు ప్రజల తలసరి ఆదాయం పెంచే దిశంగా సీఎం చంద్రబాబు ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. చంద్రబాబు విజన్ 2020తోనే గ్రామాల్లోనూ సాఫ్ట్ వేర్ ఇంజనీర్లు వుట్టుకొచ్చారని మంత్రి గుర్తు చేశారు. విజన్ 2047పై జగన్ చేస్తున్న విమర్శలకు ప్రజలే సమాధానం చెబుతారని తెలిపారు. గడిచిన 43 సంవత్సరాలుగా టీడీపీని నాశనం చేయాలని ఎందరో, ఎన్నో ప్రయత్నాలు చేసినా.. అన్ని ఆటుపోట్లకు ఎదురొడ్డి టీడీపీ నిలబడిందని వ్యాఖ్యానించారు. టీడీపీ సిద్ధంతాలు ఎప్పటికీ బతికే ఉంటాయని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా తెలిపారు. వేల ఎకరాలు త్యాగం చేసిన వారిని...33 వేల ఎకరాలను త్యాగం చేసిన రాజధాని మహిళలను జగన్ మీడియా, జగన్ పార్టీ అనరాని మాటలు అందని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పార్టీ సమాజంలో ఉంటే ఇంట్లో చదలు పట్టినట్లే అని చెప్పారు. వ్యవసాయానికి వురుగు పడితే ఎంత నష్టమో... జగన్ వల్ల ఈ రాష్ట్రానికి కూడా అంతే నష్టం జరుగుతుందని వివరించారు. మహిళలను గౌరవించడం కూడా తెలియని పార్టీలు రాజకీయాలు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎంత విధ్వంసం జరిగిందో.., ప్రజలు ఎంత నష్ట పోయారో అందరూ చూశారన్నారు. కూటమి ప్రభుత్వంలో కుల, మతాలకు అతీతంగా అందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని గొట్టిపాటి తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు ప్రజలందరూ అభివృాద్ధి కావాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయం అన్నారు.

# యోగాడే రికార్డు కోసం ప్రపంచమంతా విశాఖవైపు చూస్తోంది!

● రాజకీయాలకు అతీతంగా ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి ● పట్టుదల, కమిట్ మెంట్ తో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
● కార్యక్రమానికి వచ్చే ప్రజలు ఇంటికి వెళ్లేవరకు అధికారులదే బాధ్యత ● అధికారులతో రాష్ట్ర విద్య, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేష్ సమీక్ష



విశాఖపట్నం: విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమం అత్యంత కీలకమైంది, ఆరోజున మనం సాధించబోయే రికార్డు కోసం ప్రపంచమంతా విశాఖ మహానగరం వైపు చూస్తోంది, ప్రధాని మోడీజీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులకు విజ్ఞప్తిచేశారు. ఆంధ్రా యూనివర్సిటీలోని సాగరిక కన్వెన్షన్ హాలులో ఈనెల 21న యోగా డే నిర్వహణ ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... ఒకే ప్రాంతంలో 5లక్షలమందితో నిర్వహించే ఈ ఈవెంట్ ప్రపంచంలోనే అతిపెద్దదిగా చరిత్ర సృాష్టించబోతోంది, ప్రధాని మోడీజీ హాజరు కాబోతున్నారు, అధికారులంతా పట్టుదల, క్రమశిక్షణ, కమిట్ మెంట్ తో పకడ్బందీగా కార్యక్రమాన్ని నిర్వహించాలి. ఇది రాష్ట్రప్రజలందరి కార్యక్రమం, రాజకీయాలకు అతీతంగా అన్ని రాజకీయపక్షాలు భాగస్వాములు కావాలి. యోగావల్ల ప్రజల మానసిక, శారీరక ఆరోగ్యం బాగుంటుందని ప్రధాని చెబుతున్నారు. దీనిపై ప్రసార మాధ్యమాల్లో విస్తృాత ప్రచారం కల్పించాలి. ఈనెల 21న ఆర్ కె బీచ్ నుంచి భీమిలి వరకు 26 కి.మీ.ల పొడవున 247 కంపార్ట్ మెంట్లలో నిర్వహించే ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలి. ఆరోజు ఉదయం 6.30గంటలకు ప్రధాని ఆర్ కె బీచ్ ఖాళీమాత ఆలయం వద్ద ప్రధాన ప్రాంగణానికి చేరుకుంటారు. అంతకు గంటముందే ప్రజలంతా ఆయా కంపార్ట్ మెంట్లకు చేరేలా రవాణా సౌకర్యం కల్పించండి. సుదూర ప్రాంతాల్లో నిలిపివేసి ఇబ్బందులకు గురిచేయొద్దు. 600 మీటర్లకు మించి ప్రజలను నడిపించకుండా వాహనాలను వదలాలి. ప్రజలను ఇళ్లవద్ద నుంచి ప్రాంగణానికి చేరేదగ్గర నుంచి తిరిగి వారు ఇంటికి చేరేవరకు బాధ్యత తీసుకోవాలి. 19,20,21 తేదీలు కీలకం, అధికారులంతా ప్రణాళికాబద్ధంగా, కలసికట్టుగా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి నారా లోకేష్ అధికార యంత్రాంగాన్ని కోరారు. సమావేశానికి ముందు ఎయు గ్రౌండ్స్ లో నిర్వసిస్తున్న యోగా శిక్షణను మంత్రి లోకేష్ తిలకించారు.

**ప్రతి కంపార్ట్ మెంట్ కు ఒక గెజిటెడ్ అధికారి!**

విశాఖలో నిర్వహించే 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి రాష్ట్రస్థాయి నోడల్ ఆఫీసర్ గా నియమితులైన ఎంటి కృాష్ణబాబు మాట్లాడుతూ... యోగాడే నిర్వహించే 247 కంపార్ట్ మెంట్లలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రతి కంపార్ట్ మెంట్ కు ఒక గెజిటెడ్ అధికారికి బాధ్యతలు అప్పగించాం, కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలంతా ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా వారిని నిర్ణీత కంపార్ట్ మెంట్లలోకి అనుమతిస్తాం. సుదూర ప్రాంతాల నుంచి వచ్చేవారిని రాత్రి 2గంటలనుంచే అనుమతించేలా చర్యలు చేపట్టాం. జనాన్ని తీసుకొచ్చే వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా క్రమబద్ధీకరించేందుకు వీలుగా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి, 1200 కెమెరాలను అమర్చాం. ఆర్ కె బీచ్ నుంచి భీమిలివరకు 30 ప్రధాన లోకేషన్లతోపాటు మరో 18అదనవు లోకేషన్లలో కూడా ఏర్పాట్లు చేశాం. కార్యక్రమ నిర్వహణ కోసం 2వేలమంది యోగా ఇన్ స్ట్రక్టర్లకు బాధ్యతలు అప్పగించాం. వారందరినీ ముందురోజు రాత ఎయు గ్రౌండ్స్ కి రప్పిస్తాం. ముందుజాగ్రత్త చర్యగా 116 అంబులెన్స్ లను సిద్ధం చేశాం. హాజరయ్యే వారందరికీ మ్యాట్స్, టీషర్ట్లు ఆయా కంపార్ట్ మెంట్ల వద్దే అందించేలా ఏర్పాట్లు చేశాం. 1400మంది బయో టాయ్ లెట్లను అందుబాటులో ఉంచుతాం. విశాఖతోపాటు పరిసర జిల్లాల నుంచి వచ్చే ప్రజల కోసం 3,500 ఆర్టీసి బస్సులు, 8వేల ప్రైవేటు, స్కూలు బస్సులను సిద్ధంచేశాం. ప్రజలను సురక్షితంగా రప్పించే తిరిగే తీసుకెళ్లేలా సెక్రటేరియట్ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించామని కృాష్ణబాబు తెలిపారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా బాలవీరాంజనేయుస్వామి, రాష్ట్రమంతలు వంగలవూడి అనిత, అనగాని సత్యప్రసద్, గుమ్మడి సంధ్యారాణి, కలెక్టర్ హరేంద్రప్రసాద్, రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# రోజాపై షర్మిల ఫైర్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : రక్త సంబంధాల గురించి, అక్క చెల్లెళ్ల గురించి మాట్లాడే హక్కు వైసీపీకి లేదని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలా అన్నారు. రక్త సంబంధం విలువ ఏంటో తనకే తెలుసన్నారు. గతంలో బాలకృష్ణ ఇంటి నుంచి జరిగిన తప్పుడు ప్రచారానికే తాను బాధపడితే, తన ఇంటి నుంచి జరిగిన విష ప్రచారానికి తాను ఎంత బాధ పడి ఉండాలని రోజాను షర్మిల ప్రశ్నించారు. తనకు అక్రమ సంబంధాలు అంటగట్టారని, తాను వైఎస్సార్‌కి వుట్టలేదు అని మీ సైతాన్ సైన్యం తో ప్రచారం చేయించారని రోజాకు గుర్తుచేశారు. అన్న అడిగాడు అని, రక్త సంబంధానికి విలువ ఇచ్చి 3 వేల కిలోమీటర్ల పాదయాత్ర చేశానని, అన్న ను ఎంతో ప్రేమించానని గుర్తుచేశారు. పాప నీ ప్రాణం కావాలని అడిగినా వెంటనే ఇచ్చేదాన్ని అన్నారు. అక్క చెల్లెళ్ళు అనేది మీకు ఊత పదం మాత్రమే అన్నారు. చంద్రబాబు కు మద్దతు ఇచ్చే పరిస్థితి వైఎస్సార్ బిడ్డకు లేదు, రాదని షర్మిల తెలిపారు. ఎవరు ఎవరికి మద్దతు ఇస్తున్నారో రాష్ట్రం అంతా తెలుసన్నారు. ఇన్నేళ్లు బీజేపీ కి జగన్ మద్దతు ఇచ్చాడని, వైఎస్సార్ వ్యతిరేకించిన పార్టీకి ఆయన కొడుకు మద్దతు ఇచ్చాడని గుర్తుచేశారు. మోడీకి జగన్ దత్తవుత్రుడుగా మారాడన్నారు. 5 ఏళ్లు బీజేపీ కి జగన్ ఊడిగం చేశాడని, ప్రతి బిల్లుకు కేంద్రంలో మద్దతు ఇచ్చారని గుర్తుచేశారు. తల్లిని,చెల్లిని దూరం చేసుకున్న నాడే మీరు మనిషి జాబితా బయటకొచ్చారంటూ జగన్ పై షర్మిల విమర్శలు గుప్పించారు. మీరు మనుషులు కారని, రక్త సంబంధాల గురించి మాట్లాడటానికి సిగ్గుండాలని తెలిపారు. విజయమ్మ ను పార్టీ నుంచి వెళ్లగొట్టిన నాడే మీ పతనానికి నాంది పడిందన్నారు. ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకోవాలని, తాను మద్దతు ఇచ్చేది ఆంధ్రా రాష్ట్రం కోసం అని, రాష్ట్ర సమస్యల మీద ప్రజా పోరాటాలకు తన మద్దతు ఉంటుందని షర్మిల తెలిపారు.

# రైతులకు అధిక దిగుబడులు రావాలి



● రైతులకు సకాలంలో నాణ్యమైన వేరుశనగ విత్తనం పంపిణీ ● పెడపల్లి లో సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసిన మంత్రి సవితమ్మ
● సూపర్ సిక్స్ పథకాలు సక్రంగా అమలు చేయుచున్నాము ● మహిళలకు ఆగస్టు 15వ తేదీ నుంచి ఉచిత బస్సు ప్రయాణం
● వ్యవసాయ అధికారులు సలహాలు ఇవ్వాలి ● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిది : వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులకు సలహాలు ఇవ్వాలని ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు రైతులకు అందజేస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. మంగళవారం పెడపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఖరీఫ్ సీజన్ ద్వారా వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా మంత్రి పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వుట్టపర్తి నియోజకవర్గం వుట్టపర్తి మండలం పెడపల్లి గ్రామంలో స్థానిక రైతు సేవ కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వం రాయితీ పై అందించిన వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం లో భాగంగా వుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందన్నారు. రైతులకు అధిక దిగుబడులు వచ్చే విధంగా నాణ్యమైన విత్తనాలు, సాంకేతిక మద్దతు ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న వేరుశనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే రైతులు సమయానికి సాగు పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు పంట సాగు విషయంలో అవసరమైన సలహాలు, సూచనలు అందించాలని, గ్రామాల్లో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి నెల వివిధ సామాజిక భద్రత పెన్షన్లు ఒకటో తేదీ ఆదివారం వస్తే ముందు రోజే పంపిణీ చేయుచున్నామని తెలిపారు, ఉమ్మడి అనంతవురం జిల్లా రైతుల కష్టాలు చూసి చంద్రబాబు నాయుడు, కృాష్ణా జలాలను రాయలసీమకు అందజేసిన మహనీయుడని తెలిపారు, ఉమ్మడి అనంతవురం జిల్లా రైతులు పండించిన పండ్లు ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నాయని మంత్రి తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రిప్ వ్యవసాయం ద్వారా ఎస్సీ ఎస్టీ రైతులకు ఐదు ఎకరాలు ఉన్న ఉచితంగా డ్రిప్ పరికరాలు అందజేయడం జరిగిందని. అలాగే అన్నదాత సుఖీభవ పథకానికి 20 వేల రూపాయలు అంత చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు రైతులు నాణ్యమైన విత్తనాలు పొంది మంచి ఫలితాలు సాధించాలని తెలిపారు. మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు.

# మహిళపై అత్యాచారం కేసులో ముద్దాయికి జీవిత ఖైదు, రూ. 1,50,000/- జరిమానా

### నాలుగు సంవత్సరాల క్రితం కడప జిల్లాలో జరిగిన అత్యాచారం కేసులో తీర్పు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఈ కేసులోని ఫిర్యాది కడప జిల్లా చెన్నూరు మండల పరిధిలో గల శేషయ్య గారి పల్లి లో నివాసం ఉంటూ గ్రామ సచివాలయ వాలంటీర్ గా పనిచేస్తూ ఉండేది. అయితే ఈ ఫిర్యాదికి సామాజిక మాంద్యమాల ద్వారా ప్రకాశం జిల్లాకు చెందిన బరకం వెంకటేష్ అను వ్యక్తి పరిచయం అయ్యాడు. ఆ వ్యక్తి వాలంటీర్ తో తరచూ ఫోన్ లో మాట్లాడుతూ ఫిర్యాదిపై ప్రేమ ఉన్నట్లు నమ్మించి, కడపకు రమ్మని కోరాడు. అక్కడే వివాహం చేసుకోవచ్చని చెప్పడంతో ఫిర్యాది కడప లాడ్జికి వచ్చింది. ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని తరువాత పెళ్లి ప్రస్తావన తీసుకువస్తే ఆమె కాలికి వేలు లేదని, నీవు వికలాంగురాలివని తిరస్కరించాడు. పెళ్లి విషయంలో తనను మోసం చేశాడని, శారీరకంగా అనుభవించాడని చెన్నూరు పోలీస్ స్టేషన్లో 20.06.2021 వ తేదిన ఫిర్యాదు చేసింది. అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు రెడ్డి కేసు రిజిస్టర్ చేసి కడప రూరల్ సీఐ మహమ్మద్ అలీకి అప్పగించగా ఆయన కేసు దర్యాప్తు చేసి కోర్టు లో ఛార్జి షీట్ దాఖలు చేశారు. బాధితురాలి పక్షాన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం, యాస్మిన్ వాదనలు వినిపించారు. ఈ కేసు లోని మొత్తం 12 సాక్షులను విచారించారు. మంగళవారం ఏడీజె కోర్ట్ జడ్జి రాజశ్రీ పూర్వాపరాలు పరిశీలించిన పిమ్మట ఈ కేసులోని ముద్దాయికి నేరస్తునిగా నేర నిరూపణ గావించబడి నందున జీవిత ఖైదు మరియు రూ.1,50,000/- జరిమానా విధించారు.

# ప్రగతి పథంలో పిఠాపురం

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పిఠావురం నియోజక వర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్నికల సమయంలో నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన మాట. ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తున్నారు. పిఠావురం నియోజకవర్గంలో అభివృాద్ధిని పరుగులు పెట్టిస్తున్నారు. ఏడాది కాలంలోనే రూ.308 కోట్లకు పైగా నిధులను పిఠావురం నియోజకవర్గ అభివృాద్ధికి వెచ్చించారు. విద్యా, వైద్యం, మౌలిక వసతుల కల్పనతోపాటు పారిశుధ్యం, సంపద సృష్టిపై దృష్టి సారించారు. పల్లె పండుగ ద్వారా పిఠావురం పల్లెల్లో రహదారులకు కొత్త కళ వచ్చింది. గ్రామ గ్రామాన సీసీ రోడ్లు, బీటీ రోడ్లతో ప్రజలకు రహదారి కష్టాలు తీరుతున్నాయి. 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ని 100 పడకల ప్రాంతీయ వైద్యశాలగా అభివృాద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టారు. సంక్షేమ హాస్టల్స్ వసతుల కల్పనకు శ్రీకారం చుట్టి విద్యార్థినుల్లో స్థైర్యం నింపారు. ఏడాది కాలంలోనే ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించారు. రికార్డు స్థాయిలో మినీ గోకులాల నిర్మాణంతో రైతులకు అండగా నిలిచారు. మహిళా స్వయం ఉపాధి లక్ష్యంగా టైలరింగ్ లో శిక్షణ ఇప్పించడంతో పాటు కుట్టు మిషన్లు, రైతులకు టార్పాలిన్లు, సబ్సిడీపై యంత్ర సామాగ్రి అందచేశారు. పిఠావురం ప్రాంతాన్ని ప్రత్యేక యూనిట్ గా అభివృద్ధి చేసేందుకు వీలుగా పిఠావురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేశారు.

# కూటమి పాలనకు ఏడాది

● శుక్రవారం అమరావతిలో భారీ సభ ● కేంద్రం నుంచి ప్రతినిధులు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో కూటమి సర్కార్ ఏడాది పాలన పూర్తి చేసుకుంది. గత ఎన్నికల్లో వైసీపీని పూర్తి స్థాయిలో మట్టికరిపించి 164 సీట్లతో అధికారం దక్కించుకున్న కూటమి ప్రభుత్వం ఈ ఏడాది కాలంలో ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకుంది. భారీ మెజార్టీతో తను గెలిపించిన ప్రజలకు దగ్గరయ్యేందుకు, వారి ఆకాంక్షలు నెరవేర్చేందుకు ప్రయత్నిస్తోంది. ఇదే క్రమంలో ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా భారీ బహిరంగసభ నిర్వహించాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. దీన్ని రాష్ట్ర పండుగగా కూడా గుర్తించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి సమీపంలో శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఇందులో గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబుతో పాటు రాష్ట్రమంతలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, కేంద్రమంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులు, పార్టీల అధ్యక్షులు, కీలక నేతలు హాజరవుతారు. ఈ సభకు భారీ ఎత్తున ఏర్పాటు చేసేలా ప్రభుత్వం ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు గుడ్ న్యూస్..! అలాగే ఏడాది పాలనలో సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలు, భవిష్యత్ విజన్ వంటి అంశాలపై వివిధ శాఖలు ప్రజంటేషన్లు ఇచ్చేందుకు సిద్ధం కావాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో కోరింది. దీంతో పాటు ప్రభుత్వం తమ విజన్ ను వివరించనుంది. రాష్ట్రంలో ఇప్పటికే అమలైన హామీలతో పాటు భవిష్యత్తులో తీసుకోబోయే నిర్ణయాలపై ప్రణాళికను కూడా సీఎం చంద్రబాబు ఇక్కడ విడుదల చేయబోతున్నారు.

రాష్ట్రంలో కూటమి సర్కార్ ఏడాది పాలన పూర్తి చేసుకుంటున్న సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సభకు రాజకీయంగా కూడా ప్రాధాన్యం ఉంది. మూడు పార్టీలతో కూడిన కూటమి రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏడాది పూర్తి చేసుకుంది. కాబట్టి మూడు పార్టీల అధినేతలు, ఇతర నేతలు ఈ సభకు హాజరై దీనిపైనా ప్రసంగాలు చేసే అవకాశం ఉంది. అలాగే కేంద్రం నుంచి కూడా ప్రతినిధులు హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# సీసీఎల్ఏ కమిషనర్‌తో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

● నాలుగు గ్రామాల రైతుల సమస్య ● త్వరితగతిన సమస్యను పరిష్కరించండి ● పట్టాల మంజూరు కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వండి
● ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



ఇనాం భూముల సమస్య పరిష్కారానికి సీసీఎల్ఏ (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) కమిషనర్ జి జయలక్ష్మి తో మంగళవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గం గత 70, 80 సంవత్సరాలుగా రైతులు సాగు చేసుకుంటున్న ఇనాం భూములకు రైతువారీ పట్టాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రధానంగా పర్చూరు నియోజకవర్గంలోని మార్టూరు మండలంలోని లక్కవరం, జంగమహేశ్వవురం, పర్చూరు మండలంలోని ఏదుబాడు, చెన్నుంబొట్ల అగ్రహారం గ్రామాలలో ఈ భూములు ఉన్నాయన్నారు. రైతులు గత 80 సంవత్సరాలుగా ఇనాం,ఎస్టేట్ భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని పేర్కొన్నారు. సన్న, చిన్నకారు రైతులు సాగు చేసుకుంటున్న ఈ భూములు ఇనాం భూములు కావటం వలన వీరికి పట్టాదారు పాసు వుస్తకాలు కానీ, ఏ ఇతర యాజమాన్య హక్కు పత్రాలు కానీ లేకపోవటం వలన వీరు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ల దృాష్టికి తీసుకెళ్లాలని వివరించారు. సమస్యను పరిష్కరించేలా ఇప్పటికే ముఖ్యమంత్రి, రెవిన్య మంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వం పరంగా అందించే ఎటువంటి సంక్షేమ పథకాలు, సబ్సిడి పథకాలు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.తక్షణమే సమస్యను పరిష్కరించేలా చొరవ చూపాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు.

# 26 కులాల ప్రతినిధులతో భేటీ అయిన బీసీ కమిషన్

● బీసీ జాబితాలో తిరిగి చేర్చడంపై గట్టి వాదనలు తెలంగాణ బీసీ కమిషన్లో రెండో రోజు విచారణ ఉత్కంఠభరితంగా సాగింది ● వివిధ కులాల ప్రాతినిధ్యంతో కమిషన్ ముందు విస్తృతంగా వాదనలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ నిర్వహిస్తున్న బహిరంగ విచారణ రెండవరోజూ ఉత్కంఠభరితంగా కొనసాగింది. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత బీసీ జాబితా నుంచి తొలగించబడిన 26 కులాలను మళ్లీ చేర్చాలన్న డిమాండ్తో వచ్చిన అనేక విజ్ఞప్తులపై కమిషన్ స్పందిస్తూ ప్రజలకు వేదిక కల్పించింది. ఈ సమావేశం మంగళవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. కమిషన్ ఛైర్మన్ శ్రీ జి.నిరంజన్ నేతృాత్వంలో జరిగిన ఈ బహిరంగ విచారణకు సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి రంగు, డిప్యూటీ డైరెక్టర్ యు.శ్రీనివాసరావు, స్పెషల్ ఆఫీసర్ జి.సతీష్ కుమార్, రీసెర్చ్ ఆఫీసర్ జి.లక్ష్మీనారాయణ హాజరయ్యారు.ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన 56 కుల సంఘాల ప్రతినిధులు తమ వాదనలను సమర్పించారు. ముఖ్యంగా గవర, తూర్పు కావు (గాజులకావు), శెట్టిబలిజ, నాగవంశం, కొప్పుల వెలమ సంఘాల నేతలు కమిషన్ ముందు తమ వర్గాలను మళ్లీ బీసీ జాబితాలో చేర్చాలని కోరారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాజ్యసభ సభ్యుడు పాక వెంకట సత్యనారాయణ కూడా కమిషన్ ఎదుట హాజరై శెట్టిబలిజ కులం తరవున గట్టి వాదనలు వినిపించారు. వారు మాట్లాడుతూ, రాష్ట్ర విభజనలో జరిగిన పరిపాలనా తేడాల వల్ల అన్యాయంగా కొన్ని కులాలు బీసీ జాబితా నుంచి తొలగించబడ్డాయి. వాటిని తిరిగి చేర్చకుండా వారి భవిష్యత్తును బలహీనపరిచే విధంగా వ్యవహరించకూడదు, అని పేర్కొన్నారు.కులాల చరిత్ర, వారసత్వ జీవన విధానం, ఆర్థిక స్థితిగతులు, సామాజిక వెనుకితనం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలంటూ వాదనలు వినిపించగా, మరోవైవు తెలంగాణ బీసీ-ఎ గ్రూవుకు చెందిన పలు కులాల ప్రతినిధులు మాత్రం అభ్యంతరాలు తెలిపారు. వునఃచేర్పు ద్వారా ఇప్పటికే ఉన్న వెనుకబడిన కులాల పరంగా నష్టాలు జరుగుతాయని భయపడుతున్నాం. ఇది రిజర్వేషన్లపై ప్రభావం చూపిస్తుంది. కొత్తగా చేర్చే కులాలపై సమగ్ర అధ్యయనం అవసరం అని వారు పేర్కొన్నారు.ఈ చర్చల్లో కమిషన్ సభ్యులు ప్రతినిధుల అభిప్రాయాలను శ్రద్ధగా విన్నారు. వాదనలు కేవలం ఆవేదనలుగా కాకుండా, డాక్యుమెంట్లు, వురావళులు, ప్రభుత్వం నాటి ఉత్తర్వులు, రాజకీయ సంఘాల నివేదికల ఆధారంగా వచ్చాయి. కొంతమంది సంఘాలు తమ చరిత్రను వివరించే ప్రచురిత గ్రంథాలను, నూతన ఆర్థిక సర్వే నివేదికలను కూడా సమర్పించాయి.కమిషన్ చెర్మన్ జి.నిరంజన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ విచారణ కేవలం వినికిడి మాత్రమే కాదు, సామాజిక న్యాయం పరంగా స్పష్టమైన అధ్యయనం. ప్రభుత్వానికి నివేదిక పంపించే ముందు ప్రతిపాదిత కులాల ప్రతినిధుల అభిప్రాయాలు, అభ్యంతరాలను సమగ్రంగా అధ్యయనం చేస్తాం. భవిష్యత్తు తరాలకు అన్యాయం జరగకుండా చూసే బాధ్యత మాకు ఉంది, అని తెలిపారు.ఈ బహిరంగ విచారణ బుధవారం కూడా కొనసాగనుంది. రేపటికి కూడా అనేక సంఘాలు తమ వాదనలను వినిపించేందుకు సిద్ధంగా ఉన్నాయి. బీసీ కమిషన్ కార్యాలయ ఆవరణలో ఉదయం నుంచే బిజీగా ఉండగా, పలువురు మేధావులు, రాజకీయ నేతలు, సామాజిక ఉద్యమకారులు విచారణను నిశితంగా గమనిస్తున్నారు.ఇది కేవలం జాబితాలో చేర్చడం మాత్రమే కాదు... సామాజిక న్యాయంపై సమకాలీన చర్చగా మారుతోంది.

# మహారాష్ట్ర,ఉత్తర్రప్రదేశ్‌లో మంత్రి నారాయణ బృందం పర్యటన

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధానప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ను డంపింగ్ యార్డ్ రహిత రాష్ట్రంగా మార్చేందుకు మున్సిపల్ శాఖ కసరత్తు చేస్తుంది...ముఖ్యంగా పట్టణాలు,నగరాల్లో ప్రతి రోజూ వచ్చే ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణ ను సమర్ధవంతంగా చేయడం ద్వారా లక్ష్యాన్ని సాధించాలని ప్రణాళికలు రూపొందిస్తుంది..ఇప్పటికే రాష్ట్రంలో విశాఖపట్నం,గుంటూరు లో ఉన్న చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్ ల ద్వారా ఘన వ్యర్థాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు..త్వరలో మరో రెండు ప్లాంట్ల ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు వూర్తయ్యాయి...అయితే ఘన వ్యర్థాల నుంచి కేవలం విద్యుత్ మాత్రమే కాకుండా కంపోస్ట్,ఇతర అవసరాలకు వినియోగించే పదార్థాలను కూడా తయారు చేస్తే మరింత ప్రయోజనం ఉంటుందని భావిస్తుంది...దీనికోసం పలు ప్రాంతాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్లను మంత్రి నారాయణ సందర్శిస్తున్నారు.

తాజాగా వ్యర్థాల నిర్వహణకు సంబంధించి అధ్యయనం చేసేందుకు మంత్రి నారాయణ బృాఎందం మహారాష్ట్ర,ఉత్తర్రప్రదేశ్ లో పర్యటించింది..సోమవారం సాయంత్రం వూణే చేరుకున్న మంత్రి నారాయణ బృాఎందం....అక్కడి నుంచి పింప్రి చించివాడ్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఉన్నటువంటి వేస్ టూ ఎనర్జీ ప్లాంట్ ను సందర్శించింది. అక్కడ ఘన వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తిని ఏ విధంగా అక్కడ అధికారులు మంత్రి నారాయణ బృాఎందానికి వివరించారు.. ఈ పర్యటనలో మంత్రి నారాయణతో పాటుగా స్వచ్ఛఆంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్ కుమార్ రెడ్డి కూడా పాల్గొన్నారు. పింప్రి చించివాడ్ వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లో ప్రతిరోజు కూడా 14 మెగావాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు.ఇదే ప్లాంట్ లో విద్యుత్ తో పాటు బయోగ్యాసును కూడా ఉత్పత్తి చేస్తున్నారు.. ప్లాంట్ పనితీరు, విద్యుత్ వినియోగంపై మున్సిపల్ మంత్రి నారాయణ కు అక్కడి కార్పొరేషన్ అధికారులు వివరించారు. ఇక బుధవారం మంత్రి బృాఎందం ఉత్తర్రప్రదేశ్ రాజధాని లక్నో చేరుకుంది.లక్నో చేరుకున్న మంత్రి నారాయణ బృాఎందానికి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ సృుష్మ ఖరాక్వాల్, కమిషనర్ గౌరవ్ కుమార్ ఘనస్వాగతం పలికారు.. లక్నో వెళ్లిన మంత్రి బృాఎందంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి రామ్, మున్సిపల్ శాఖ డైరెక్టర్ సంపత్ కుమార్, గ్రీనింగ్ కార్పొరేషన్ ఎండి శ్రీనివాసులు మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అలీమ్ భాష కూడా ఉన్నారు. లక్నోలో ప్రతిరోజు ఉత్పత్తి అవుతున్న ఘన వ్యర్థాలను పలు రకాలుగా విభజిస్తూ స్థానిక అవసరాలకు ఉపయోగిస్తున్నారు.. శివ్ ప్రాంతంలో ఉన్న ప్లాంట్ కు సంబంధించి ఘనవర్థాలను ఏరకంగా ఉపయోగిస్తున్నామనే అంశాలను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పవర్ పాయింట్



ప్రెజెంటేషన్ ద్వారా మంత్రి నారాయణ బృాఎందానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తర్వాత క్షేత్రస్థాయి పరిశీలనకు బయలుదేరి వెళ్లింది మంత్రి నారాయణ బృాఎందం. క్షేత్రస్థాయిలో సందర్శించింది. అక్కడ ఘన వ్యర్థాల నుంచి బయో గ్యాస్ తో పాటు చెత్త నుంచి వచ్చే పౌడర్ ద్వారా ఇటుకులను కూడా తయారు చేస్తున్నారు.. ఆ తర్వాత లక్నోలో 200 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నటువంటి జ్ఞానేశ్వర్ మిశ్రా పార్కును మంత్రి నారాయణ బృాఎందం సందర్శించింది..ఈ పార్కు లక్నో మున్సిపల్ కార్పొరేషన్ అద్భుతంగా నిర్మించింది.

Muthoot Finance

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్** GSTN - 37AABCT0343B1ZX

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300,
Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద పేర్కొనబడిన శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలు, రిడెంప్షన్ కోసం గడువు ముగిసినవి మరియు పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రిడెంప్షన్ చేయబడలేదు, సంబంధిత తాలూకా వేలం కేంద్రాలలో క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం వేలం వేయబడతాయని సంబంధిత వారందరికీ ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. ఏదైనా సందర్భంలో, క్రింద పేర్కొన్న తేదీన వేలం నిర్వహించలేకపోతే, వేలంపాటను తదుపరి 2వ వేలం తేదీలకు లేదా తదుపరి తేదీలలో ఇచ్చిన కేంద్రాలలో ఎటువంటి నోటీసు లేకుండా వాయిదా వేసే హక్కు వేలందారునికి ఉంది. వేలం తేదీలో ఏదైనా మార్పు వేలం స్థలంలో ప్రచురించబడుతుంది.

**మొదటి వేలం తేదీ : 18.06.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డో నెం 8-5-11 మరియు 12 పోలీస్ షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగా పెట్రోమాక్స్ వీధి (శ్రీకాకుళం తాలూక్)**

**2వ వేలం తేదీ : 20.06.2025,04:00PM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డే అండ్ నైట్ జంక్షన్ మెయిన్ రోడ్, శ్రీకాకుళం-డే నైట్ జంక్షన్ - 532001 (శ్రీకాకులం జిల్లా)**

శ్రీకాకుళం (1335)- MSL- 23000,

**మొదటి వేలం తేదీ : 18.06.2025,10:00 AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D. నెం 49-34-24 మెయిన్ రోడ్ అక్కేయపాలెం (విశాఖపట్నం అర్బన్ తాలూక్)**

**2వ వేలం తేదీ : 20.06.2025,10:00AM, వేలం చిరునామా : ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, D. నెం 49-34-24 మెయిన్ రోడ్ అక్కేయపాలెం, విశాఖపట్నం - 530016 (విశాఖపట్నం జిల్లా)**

విశాఖపట్నం-కంచర పాలెం(0815)- MSL- 41585,

గమనిక:- వేలం వేసే తేదీ (18.06.2025) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : విశాఖపట్నం
Date : 10.06.2025

For Muthoot Finance,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2,
Rukminipuri Colony, Behind Spencers, ECIL Post, Hyderabad - 62

# న్యాయవ్యవస్థపై నమ్మకమెట్లా కుదిరేది!?

గత మార్చి నెలలో ఢిల్లీ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అధికార నివాసంలో భారీ స్థాయిలో కాలిపోయిన నోట్ల కట్టల ఉదంతం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఆ దృశ్యాలన్నీ ప్రముఖ టీవీ ఛానల్లలో ప్రసారమవ్వడమే కాకుండా అన్ని పత్రికలు పతాక శీర్షికన ఆ వార్తను ప్రచురించడంతో న్యాయవ్యవస్థ విశ్వసనీయతపై నీలి నీడలు కమ్ముకున్నాయని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు. అంతేకాక అపనమ్మకం కలిగించే ఇలాంటి సంఘటనల గురించి ప్రజలు పలు విధాలుగా చర్చించుకునేందుకు తావివ్వడంతో పాటు ఇలాంటి సంఘటనలు అన్ని వ్యవస్థల్ని అసంతృప్తికి గురిచేస్తాయని వారు వాపోతున్నారు. సగటు పౌరుని అనుమానాన్ని నివృత్తి చేయడం ద్వారా న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని కలిగించేందుకు కేంద్రం దిద్దుబాటు చర్యలకు పూనుకుంటోంది.

దానికోసం వడివడిగా అడుగులు వేస్తోంది. అందుబాటులో ఉన్న అన్ని అస్త్రాలను సంధించి జస్టిస్ వర్మను సాగనంపడానికి సిద్ధపడుతోంది.

జస్టిస్ వర్మ ఇంట్లోకి ఆ నోట్లకట్టలు ఎలా వచ్చాయి? ఎవరిచ్చారు? అనే దానిపై విచారణ చేపట్టడానికి కోర్టులు అనుమతించలేదు. ఎఫ్ఐఆర్ చేయడానికి కూడా అవకాశం ఇవ్వలేదు. సుప్రీంకోర్టు ఎలాంటి బహిరంగ ప్రకటన చేయనప్పటికీ సుప్రీంకోర్టుయే చొరవ తీసుకుని ఇన్ హౌస్ కమిటీని వేసి విచారణ చేపట్టి నివేదిక ఇచ్చినట్లు సమాచారం. వర్మకు కీలక సూచనలు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. సుప్రీంకోర్టు జస్టిస్ వర్మను ఢిల్లీ నుండి అలహాబాద్ కోర్టుకు బదిలీ చేసింది. ఆయన అలహాబాద్ కు వస్తే బహిష్కరిస్తామని అక్కడి బార్ కౌన్సిల్ ప్రకటన చేసిన నేపథ్యంలో ఆయన రావడం రిపోర్టు చేయడం జరిగిపోయినప్పటికీ కేసులు అసైన్ చేయలేదు. అలా చేయడం న్యాయవ్యవస్థపై ప్రజల మనసులలో తొలుస్తున్న అనుమానాలకు సమాధానం కాదని పలువురు న్యాయకోవిదులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే అంశంపై ఉపరాష్ట్రపతి జగదీప్ దన్ ఖడ్ కూడా రెండోసారి వ్యాఖ్యానించడం ఈ సంఘటన ఎంత ప్రాధాన్యతను సంతరించుకున్నదో అవగతం అవుతున్నది. వ్యవస్థలను ప్రజలకు జవాబుదారీగా ఉంచాలనే ఉద్దేశంతోనే అభిశంసన తీర్మానము అనేది రాజ్యాంగంలో ప్రవేశపెట్టబడింది. ఈ అభిశంసన అనేది హైకోర్టు,సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పారదర్శకతపై అనుమానాలు, విమర్శలు, ఆరోపణలు తలెత్తినప్పుడు వారిని తొలగించేందుకు చేపట్టే ప్రక్రియ. ఇది చట్టపరంగా పార్లమెంటుకు ఉన్న ప్రత్యేకమైన వెసులుబాటు. ఈ ప్రక్రియను జడ్జెస్ ఎంక్వయిరీ యాక్ట్ 1968 ద్వారా చేపడతారు. లోక్ సభలో అయితే కనీసం 100మంది, రాజ్యసభ అయితే 50 మంది సభ్యులు ఈ తీర్మానం మీద సంతకం చేయాలి. రాజ్యసభ చైర్మన్ లేదా లోక్ సభ స్పీకర్ చేత నియమించబడ్డ విచారణ కమిటీ ద్వారా నివేదిక ఇవ్వబడుతుంది. ఆ నివేదిక ద్వారా న్యాయమూర్తి దోషిగా తేలితే దానిని పార్లమెంటు ఉభయ సభలలో ప్రవేశపెట్టబడి మూడింట రెండో వంతు మెజారిటీతో ఆమోదించబడితే రాష్ట్రపతి సదరు న్యాయమూర్తిని తొలగిస్తారు. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఆ మెజారిటీ సాధించడం అధికార పక్షానికి పెద్ద కష్టమేమీ కాదని రాజకీయ పండితులు అంచనా వేస్తున్నారు. విపక్షాలపై ఆధారపడకుండానే అభిశంసన ప్రక్రియను పూర్తి చేసే అవకాశం ఉన్నప్పటికీ వర్మ తీరును విపక్షాలు సైతం తప్పు పడుతుండడంతో అభిశంసనకు మరింత బలం చేకూరడం తథ్యమని విమర్శకులు సైతం విశ్లేషిస్తున్నారు. యశ్వంత్ వర్మ కేసు విషయంలో సుప్రీంకోర్టు నియమించిన ఇన్ హౌస్ కమిటీ నివేదికలో భారీ మొత్తంలో కాలిపోయిన నోట్ల కట్టల ఆధారాన్ని బలంగా పేర్కొనడంతో అభిశంసనకు మరింత మద్దతు పెరగడం ఖాయమని న్యాయనిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఇదిలా ఉండగా ఇప్పటివరకు అభిశంసన ప్రక్రియలు చాలా అరుదుగానే జరిగాయి. 1991లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ వి రామస్వామిపై ఆర్థిక అవకతవకల ఆరోపణలతో లోక్ సభలో 108 మంది సభ్యులచే అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టబడినప్పటికీ కాంగ్రెసు గైర్హాజరు కావడంతో ఈ తీర్మానం వీగిపోయింది. ఆయన పూర్తి కాలం కొనసాగినప్పటికీ ఆయనకు కేసులు మాత్రం అసైన్ చేయలేదు. ఇక 2011 లో కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సౌమిత్రా సేన్ పై ఆర్థిక అవకతవకలపై రాజ్యసభలో తీర్మానం ప్రవేశపెట్టబడి ఆమోదించబడింది. లోక్ సభలో ఓటింగ్ కు ముందే ఆయన రాజీనామా చేయడంతో ఆ వివాదం అంతటితో ముగిసిపోయింది. 2017లో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సి వి నాగార్జున్ రెడ్డిపై అభిశంసన తీర్మానం ప్రవేశ పెట్టబడినప్పటికీ కొంతమంది ఎంపీలు తమ సంతకాలను ఉపసంహరించడంతో అది కూడా వీగిపోయింది. 2018లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రాపై రాజ్యసభలో విపక్షాలన్నీ ఏకమై రాజకీయపరమైన అభిప్రాయాలతో అభిశంసన తీర్మానాన్ని ప్రవేశపెట్టినప్పటికీ రాజ్యసభ చైర్మన్ దాన్ని ప్రాథమిక దశలోని తిరస్కరించడంతో తీర్మానం ముందుకు పోలేదు.

ఇలా వెలుగులోకి వచ్చిన సంఘటనలు కొన్ని మాత్రమేనని చీకట్లో ఇంకా ఎన్ని ఉన్నాయోనని ప్రజాస్వామికవాదులు గుసగుసలాడుకుంటున్నారు. రాజ్యాంగ పరమైన అంశాలపై ఇటీవల దాఖలైన పలు పిటిషన్లను నామమాత్రమైనా పరిశీలించకుండానే ఆదిలోనే కొట్టివేయడాన్ని ఈ సందర్భంగా ఉటంకిస్తున్నారు. ప్రజాభిప్రాయానికి ప్రతిబింబంగా నిలిచే పార్లమెంటును సైతం న్యాయమూర్తుల నియామకంలో భాగస్వామ్యం చేయకపోవడమేంటని వారు ప్రశ్నిస్తున్నారు. మరోపక్క స్వయం ప్రతిపత్తి అనే పేరున న్యాయవ్యవస్థలో న్యాయమూర్తుల నియామకాన్ని న్యాయమూర్తులే చేపట్టడం వల్ల పారదర్శకత లోపిస్తున్నదని, జవాబుదారితనం అడుగంటుతుండడమేకాక "అంకుల్ జడ్జ్ సింద్రోమ్"వల్ల తమ అనుయాయులకే పెద్దపీట వేసే అవకాశం ఉన్నదని న్యాయకోవిదులు అభిప్రాయపడుతున్నారు. దీన్ని అధిగమించడానికి 99 వ రాజ్యాంగ సవరణ ద్వారా తీసుకువచ్చిన జాతీయ న్యాయ నియామకాల కమిషన్ తరహాలో సరికొత్త కమిషన్ ను ఏర్పాటు చేయవలసిన ఆవశ్యకత ఉన్నదని రాజ్యాంగ నిపుణులు సైతం కోరుతున్నారు. మొత్తం మీద పూర్తిస్థాయిలో వ్యవస్థను ప్రక్షాళన చేసి సగటు భారతీయునిలో రాజ్యాంగం పట్ల న్యాయవ్యవస్థ పట్ల గౌరవాన్ని పెంపొందించే విధంగా అడుగులు పడతాయని ఆశిద్దాం!

# ఆర్థిక వ్యవస్థలో ప్రగతి.. ఆదాయంలో అసమానతలు!

మహమ్మద్ ఆరిఫ్
7013147990



సుమారు 4.2 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారతదేశం రూపాంతరం చెందింది. జపాన్ ను వెనక్కి నెట్టి అమెరికా, చైనా, జర్మనీ తర్వాతి స్థానాన్ని ఆక్రమించింది. మరి కొన్నేళ్లలో జర్మనీని సైతం అధిగమించే అవకాశముంది. అయితే ఇది ఒకవైపు మాత్రమే. మరోవైపు నామినల్ పర్ క్యాపిటా జీడీపీలో మాత్రం భారత్ తీవ్రంగా వెనకబడి ఉంది. 196 దేశాలతో పోల్చుకుంటే 143వ స్థానంలో ఉంది. ఐఎంఎఫ్ అంచనా ప్రకారం భారత దేశ తలసరి ఆదాయం 2,880 డాలర్లు మాత్రమే. అంటే సుమారు రెండున్నర లక్షల రూపాయలు. జీడీపీలో టాప్-5లోని దేశాల్లో ఉన్న తలసరి ఆదాయం కంటే ఇది ఎంతో తక్కువ.

**పర్ క్యాపిటా జీడీపీలోఎంతో దూరం**

టాప్-5జీడీపీ దేశాల్లో ఉన్న పర్ క్యాపిటా జీడీపీతో పోల్చుకుంటే భారతదేశం ఎంతో వెనకబడి ఉంది. 30.34 ట్రిలియన్ డాలర్లతో జీడీపీలో మొదటి స్థానంలో ఉన్న అమెరికా.. 89,108 డాలర్ల (సుమారు రూ. 75 లక్షలు) పర్ క్యాపిటా జీడీపీతో తలసరి ఆదాయంలో 12వ స్థానంలో ఉన్నది. 19.53 ట్రిలియన్ డాలర్లతో జీడీపీలో రెండో స్థానంలో ఉన్న చైనా 13,657 డాలర్ల (సుమారు రూ. 11.65 లక్షలు)తో తలసరి ఆదాయంలో 70వ స్థానంలో ఉన్నది. 4.92 ట్రిలియన్ డాలర్లతో జీడీపీలో మూడో స్థానంలో ఉన్న జర్మనీలో పర్ క్యాపిటా జీడీపీ 55,952 డాలర్లు (రూ.47.67 లక్షలు) కాగా, తలసరి ఆదాయంలో ఆ దేశం 19వ స్థానంలో ఉన్నది. అదే భారతదేశానికి వస్తే 4.187 ట్రిలియన్ డాలర్లతో జీడీపీలో నాలుగో స్థానంలో ఉండగా, పర్ క్యాపిటా జీడీపీ మాత్రం 2,897 డాలర్లు (రూ. 2.5 లక్షలు) మాత్రమే. ప్రపంచ ర్యాంకింగ్ లో 143వ స్థానంలో ఉంది. మరోవైపు ఇటీవల భారత్ అధిగమించిన జపాన్ 4.186 ట్రిలియన్ డాలర్లు కాగా, ఆ దేశం 34,146 డాలర్ల (సుమారు రూ. 28.92 లక్షలు)తో పర్ క్యాపిటా జీడీపీలో 28వ స్థానంలో ఉండడం గమనార్హం. దీంతో జీడీపీ ఆధారంగా దేశాల ఆర్థిక వ్యవస్థలను పోల్చడం సరికాదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

**ఆర్థిక అసమానతలు..**

మొదటి నుంచి భారతదేశంలో ఆర్థిక అసమానతలు వెంటాడుతున్నాయి. హారూన్ ఇండియా రిచ్ లిస్ట్ అంచనా ప్రకారం భారతదేశంలో బిలియనీర్ల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉన్నది. అదే సమయంలో 50 శాతానికి పైగా దేశ జనాభా రోజుకు రూ. 300 కంటే తక్కువ ఆదాయం పొందుతున్నది. భారతదేశంలో ఒక శాతం జనాభా వద్ద 40 శాతం సంపద పోగుబడి ఉంటే.. 50 శాతం జనాభా వద్ద ఆరు శాతం సంపద మాత్రమే ఉన్నది. పది శాతం జనాభా 57 శాతం ఆదాయాన్ని పొందుతుండగా, దిగువన ఉన్న 50 శాతం జనాభా 13 శాతం ఆదాయాన్ని మాత్రమే పొందుతున్నది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ తలసరి ఆదాయంలో తీవ్ర వ్యత్యాసం ఉన్నది. పట్టణ ప్రాంతాల్లో తలసరి ఆదాయం రూ. 4 లక్షల వరకు ఉండగా.. గ్రామీణ ప్రాంతాల్లో అది రూ. 1.30 లక్షలు మాత్రమే.

**జీడీపీ లెక్కింపు ప్రామాణికతపై అనేక అనుమానాలు**

జీడీపీ లెక్కింపు ప్రక్రియ ప్రామాణికతపై అనేక అనుమానాలు ఉన్నాయి. మార్కెటేతర కార్యకలాపాలు, సెకండ్ హ్యాండ్ వస్తువుల అమ్మకాలు, ఇంకా అనేక రకాల కార్యకలాపాలు జీడీపీలో ఉండవు. రిజిస్టర్డ్ మార్కెట్లకు రాని వ్యవసాయ ఉత్పత్తులు అందులోకి రావు. జీడీపీని లెక్కించాలంటే వినిమయ వ్యయం, ప్రభుత్వ వ్యయం, పెట్టుబడి వ్యయం, నికర ఎగుమతులను లెక్కలోకి తీసుకుంటారు. అత్యధిక శాతమున్న అసంఘటిత రంగాన్ని ఇందులో లెక్కలోకి తీసుకోరు. ఇంకా చాలా రంగాలు జీడీపీ గణాంకాల్లో ప్రతిఫలించవు. దీంతో జీడీపీ పెరిగినా.. ఖర్చు చేయగలిగే ఆదాయం పడిపోవచ్చు. ప్రజల జీవితాలతో సంబంధం లేకుండా సంపద సృష్టి జరగవచ్చు. జీడీపీ పెరుగుదలను కొన్ని దేశాలు సంపద సృష్టిగా ప్రచారం చేసుకున్నా.. సగటు జీడీపీ పెరుగుదల పురోగతి కాకుండా తిరోగమనం కూడా కావచ్చు.

**ఇతర సూచికలపై ఆధారపడాల్సిందే..**

దేశ ప్రగతికి జీడీపీని పూర్తి స్థాయిలో కొలమానంగా భావించలేం. అయితే దీన్ని పూర్తిస్థాయిలో కూడా కొట్టిపారేయలేం. దేశ ఆర్థిక సగటును చూడాలంటే జీడీపీ ఒక ముఖ్యమైన సూచిక అని, భవిష్యత్ విధానాలను రూపొందించటానికి ఉపయోగపడతాయని ఆర్థిక నిపుణులు చెబుతారు. అయితే జీడీపీ అనేది ఉత్పత్తి ద్వారా వస్తున్న సంపదను మాత్రమే లెక్కిస్తుంది. కానీ ఆ సంపద ఎవరికి, ఎందరికి చేరిందనేది మాత్రం చెప్పదు. జీడీపీ లెక్కల ద్వారా సంపద సృష్టి జరిగి అందరూ లాభపడతారని భ్రమ కలిగిస్తారు. దీంతో జీడీపీ దాస్తున్న విషయాలను తెలుసుకోవాలంటే ఇతర సూచికలపై ఆధారపడాల్సిందే. ఆకలి, శాంతి, పర్యావరణ పనితీరు, వాయు కాలుష్యం, లింగ అసమానత, మానవ అభివృద్ధి తదితర సూచికలను పరిగణనలోకి తీసుకుంటేనే ఆ దేశ నిజమైన అభివృద్ధిని లెక్కించవచ్చు. అప్పుడే దేశ ప్రగతిని పూర్తిస్థాయిలో తెలుసుకునే అవకాశముంటుంది.

# ఎన్డీఏ పాలనలో దేశ సమస్యలు పరిష్కార మార్గాలున్నసవాళ్లు



డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్
9849328496.

- నిరుద్యోగం, ఉపాధి క్షీణత ప్రధాన సమస్యలు
- ప్రాక్కుల ఉల్లంఘన, రాజ్యాంగ సంస్థల దుర్వినియోగం మరోవైపు
- జనాభా వృద్ధికి సమానంగా కనిపించని ఉపాధి సృష్టి
- జనాభా వృద్ధికి సమానంగా కనిపించని ఉపాధి సృష్టి
- 1 శాతం ధనవంతుల చేతిలో దేశ సంపదలో 50 శాతం

భారతదేశం బహుముఖ సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న ఈ సందర్భంలో, ఎన్డీఏ కూటమి పార్టీలు దేశ హితం కోసం కలిసి పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రధాన సమస్యలైన నిరుద్యోగం, ఉపాధి క్షీణత, పేదరికం, రాష్ట్రాల హక్కుల ఉల్లంఘన, రాజ్యాంగ సంస్థల దుర్వినియోగం వంటి అంశాలపై ఎన్డీఏ నాయకులు సమర్థవంతంగా చర్చించి, పరిష్కారాలను అమలు చేయాలి.

**నిరుద్యోగం- ఉపాధి క్షీణత:**

నిరుద్యోగం భారతదేశంలో ప్రధాన సమస్యగా ఉంది. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) డేటా ప్రకారం, 2024లో భారతదేశంలో నిరుద్యోగ రేటు 7.8 శాతం గా నమోదైంది, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 8.4 శాతం కు చేరింది. యువతలో (15-29 సంవత్సరాలు) నిరుద్యోగ రేటు 17 శాతం కు పైగా ఉంది. ప్రపంచ బ్యాంక్ గణాంకాల ప్రకారం, భారతదేశంలో ఉపాధి సృష్టి జనాభా వృద్ధికి సమానంగా లేదు, ఇది ఆర్థిక అసమానతలను మరింత పెంచుతోంది. ఎన్డీఏ నాయకులు, ముఖ్యంగా చంద్రబాబు నాయుడు, నితీశ్ కుమార్ వంటి వారు, కేంద్రంపై ఒత్తిడి తెచ్చి, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, చిన్న తరహా పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలను పెంచేందుకు కృషి చేయాలి. విశాఖ స్టీల్, ఎల్ఐసీ వంటి ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను అడ్డుకోవడం ద్వారా ఉద్యోగ భద్రతను కాపాడాలి.

**పేదరికం: ఒక నిరంతర సవాల్ :**

ప్రపంచ బ్యాంక్ 2022 నివేదిక ప్రకారం, భారతదేశంలో 12.9 శాతం జనాభా (సుమారు 17.6 కోట్ల మంది) రోజుకు 2.15 కంటే తక్కువ ఆదాయంతో జీవిస్తున్నారు. ఆక్స్ఫామ్ 2024 నివేదిక ప్రకారం, భారతదేశంలో ఆర్థిక అసమానతలు గత దశాబ్దంలో 40 శాతం పెరిగాయి, దేశ సంపదలో 50 శాతం పైగా 1 శాతం ధనవంతుల చేతిలో ఉంది. మోడీ పాలనలో అమలైన ఉచిత పథకాలు, తాయిలాలు తాత్కాలిక ఊరటనిచ్చినప్పటికీ, దీర్ఘకాలిక పరిష్కారాలను అందించలేదు. ఎన్డీఏ కూటమి పేదరిక నిర్మూలన కోసం విద్య, వైద్యం, ఉపాధి రంగాలను బలోపేతం చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను కార్పొరేట్ సంస్థలతో పోటీపడే స్థాయికి తీసుకురావాలి.

**రాష్ట్రాల హక్కుల ఉల్లంఘన:**

రాష్ట్రాల హక్కులు గత దశాబ్దంలో తీవ్రంగా క్షీణించాయి. జీఎస్టీ అమలు తర్వాత రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యం సన్నగిల్లింది. నీతి ఆయోగ్ నివేదిక (2023) ప్రకారం, రాష్ట్రాలకు కేంద్రం నుంచి వచ్చే నితులలో 60 శాతం కంటే ఎక్కువ కేంద్రీకృత పథకాలకే కేటాయిస్తున్నారు, రాష్ట్రాల స్వేచ్ఛను పరిమితం చేస్తూ. జలసంపద, విద్యుత్, రవాణా వంటి రంగాలలో కేంద్రం ఏకపక్ష నిర్ణయాలు రాష్ట్రాల అభివృద్ధిని అడ్డుకున్నాయి. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్కు పోలవరం ప్రాజెక్ట్కు నిధులు ఆలస్యమవడం, బిహార్కు ప్రత్యేక హోదా నిరాకరణ వంటివి రాష్ట్రాలపై కేంద్ర ఆధిపత్యాన్ని చూపిస్తున్నాయి. చంద్రబాబు, నీతీష్ వంటి నాయకులు రాష్ట్రాల హక్కుల కోసం కృషి చేయాలి.

**సంస్థల దుర్వినియోగం-ప్రజాస్వామ్యంపై దాడి:**

సీబీఐ, ఐటీ, ఈడీ, ఎన్నికల సంఘం వంటి సంస్థల దుర్వినియోగం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారింది. హ్యూమన్ రైట్స్ వాచ్ (2024) నివేదిక ప్రకారం, 2014-2023 మధ్య సీబీఐ, ఈడీ విపక్ష నాయకులపై దాడులు 70 శాతం పెరిగాయి. అయితే అధికార పక్ష నాయకులపై కేసులు కేవలం 5 శాతం మాత్రమే నమోదయ్యాయి. ఎన్నికల సంఘం నిష్పాక్షికతపై కూడా ప్రశ్నలు తలెత్తాయి. ఉదాహరణకు, 2024 ఎన్నికలలో ఎన్నికల బాండ్ల వివరాలను బహిర్గతం చేయడంలో ఆలస్యం, విపక్ష పార్టీల ఖాతాలను ఐటీ శాఖ ఫ్రీజ్ చేయడం వంటివి గమనార్హం. ఈ సంస్థలను రాజకీయ ఆయుధాలుగా ఉపయోగించడం ఆపి, వాటి స్వతంత్రతను పునరుద్ధరించాలి.

**విమానయాన రంగం ధరల నియంత్రణ:**

విమానయాన రంగం గత దశాబ్దంలో దెబ్బతింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) గణాంకాల ప్రకారం, 2023లో దేశీయ విమాన సర్వీసుల సంఖ్య 15 శాతానికి తగ్గింది, టికె ధరలు 30 శాతం పెరిగాయి. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అందుబాటు ధరల్లో విమాన సేవలను అందించేంద కు ప్రణాళికలు రూపొందించాలి. అలాగే, నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోల్, డీజిల్ ధరలు, గ్యాస్ సిలిండర్ ధరలను నియంతరించాలి. ఆర్బీఐ డేటా (2024) ప్రకారం, ద్రవ్యోల్బణం 5.5 శాతానికి చేరడంతో సామాన్య ప్రజల జీవన వ్యయం పెరిగింది. జీఎస్టీ రేట్లను తగ్గించడం, బ్యాంకు వడ్డీ రేట్లను సమీక్షించడం ద్వారా ప్రజలకు ఉపశమనం కల్పించాలి.

**పరిష్కార మార్గాలు:**

1.విద్య వైద్యం:

ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులను బలోపేతం చేయడం.

యూనివర్సల్ హెల్త్ కవరేజ్, ఉచిత విద్య వంటి పథకాలను అమలు చేయడం.

2. ఉపాధి సృష్టి:

చిన్న తరహా పరిశ్రమలు, స్టార్టప్లకు ప్రోత్సాహం, ప్రభుత్వ సంస్థలను బలోపేతం చేయడం.

3.రాష్ట్రాల సాధికారత:

జీఎస్టీ నిధులలో రాష్ట్రాల వాటాను పెంచడం, కేంద్రీకృత సెస్ విధానం రద్దు చేయాలి.

4.సంస్థల స్వతంత్రత:

సీబీఐ, ఈడీ, ఎన్నికల సంఘం వంటి సంస్థలను రాజకీయ ఒత్తిడి నుంచి విముక్తి చేయడం అవసరం.

5.ధరల నియంతరణ:

జీఎస్టీ, పెట్రో ధరలను తగ్గించడం, నిత్యావసర వస్తువుల ధరలను అదుపులో ఉంచడం.

చివరిగా, ఎన్డీఏ కూటమి దేశ సమస్యలను పరిష్కరించడంలో నిజాయతీతో ముందడుగు వేయాలి. చంద్రబాబు, నీతీష్ వంటి నాయకులు కేవలం సొంత రాష్ట్రాల కోసం కాక, దేశీయ ప్రగతి కోసం కూడా కృషి చేయాలి. బీజేపీ గత దశాబ్దంలో ఆక్రమణ రాజకీయాలను వదిలి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగించాలి. పేదరికం, నిరుద్యోగం, రాష్ట్రాల హక్కులు, సంస్థల దుర్వినియోం వంటి సమస్యలను పరిష్కరించడం ద్వారా మాత్రమే ఎన్డీఏ ప్రభుత్వం ప్రజల నమ్మకాన్ని చేరుకోగలదు. దేశం కోసం, ప్రజల కోసం ఈ నాలుగేళ్ల కాలంలో ఎన్డీఏ కఠిన పరిశ్రమ చేయాల్సిన సమయం ఆసన్నమైంది.

# కవిత ధిక్కార స్వరం నిష్ఫల ప్రయోగం..!

డాక్టర్ సంగని మల్లేశ్వర్,
సెల్-9866255355

బీఆర్ఎస్ పార్టీ చీలుతుందా అన్న చర్చ దగ్గరి నుంచి కేసీఆర్ తనయ కవిత కొత్త పార్టీ పెట్టేస్తున్నారనే వార్తలు చక్కర్లు కొట్టే స్థాయికి చేరాయి. ఏడాదిన్నరగా రేవంత్ ప్రభుత్వాన్ని ఎలా ఎండగట్టాలి, ప్రజలను ఎలా రెచ్చగొట్టాలి బీఆర్ఎస్ పై వచ్చిన నిందలకు ఎలా సమాధానం చెప్పాలి అనే ప్రయత్నంలో కేసీఆర్ నిమగ్నమై ఉంటే పిడుగులాంటి 'మై డియర్ డాడీ' లెటర్ బీఆర్ఎస్ భవిష్యత్ పై దాడిగా వర్ణించక తప్పదు. ప్రభుత్వంలో ఉన్నన్ని నాళ్ళు ప్రగతిభవన్ గేటు తాకనియ్యలేదని మంత్రులు, ఒకవైపు ఎమ్మెల్యేలు మొత్తుకున్నట్టుగానే నేడు కవిత ఒక్కసారిగా దేవుడి చుట్టూ దయ్యాలంటూ వేదాలు వల్లించడం ఇప్పుడిప్పుడే ఊపిరి పోసుకుంటున్న పార్టీ ఒక్కసారిగా కుదుపుకు గురైంది. ఇన్నాళ్లు కేసీఆర్ అంతరంగం బయట ప్రపంచానికి తెలియకుండా పార్టీ గడప దాటకుండా ఆగింది. కానీ వరంగల్ స్వర్ణోత్సవ సభ పుణ్యమాని కవితలో దాగిఉన్న ఆవేదన తన్నుకొచ్చింది. బీఆర్ఎస్ లో ఏదో జరుగుతుందన్నది మాత్రం ఆమె లేఖ ద్వారానే లుకలుకలు బహిర్గతమైనాయి. 25 సంవత్సరాల పార్టీ ప్రస్థానంలో ఎందరో మేధావులు, రాజకీయ పండితులు ఎదిరించి కేసీఆర్ వ్యూహంలో బూడిద అయ్యారు, బతుకమ్మ చేసిన పనికి ఇప్పటి వరకు కేసీఆర్ స్పందించలేదంటే అయన ఎంత నొచ్చుకున్నారో కవితకు అర్థం అయ్యిఉండాలి. ఎనుకటికి ఒక సామెత ఉండే గడ్డిబండి కింద పోయే శునకం బండిని నేనే మోస్తున్నాను అని అనుకున్నట్లే కవిత బీఆర్ఎస్ మూల స్థంభంగా ఫీల్ అయిందేమో కానీ, పార్టీని ఇరకాటంలో పడేసి లబ్ది పొందాలనే కుట్ర కొట్టచ్చినట్టు కన్పిస్తున్నది. ఈ తతంగం చూస్తే కాంగ్రెస్,బీజేపీ లకు మేలు చేసే పనిలో పడ్డది, ఆమె వెనుక ఎవరు ఉన్నారో ఆమె బలం ఏమిటో ప్రజలకు తెలియనిది కాదు, బీఆర్ఎస్,బీజేపీ ఒక్కటే అన్నంత మాత్రాన కాంగ్రెస్ మాత్రం ఎందుకు అక్కున చేర్చుకుంటుంది? ఆధిపత్య పోరు చాపకిందనీరులా పారుతూ కేసీఆర్ గుండెలను పిండుతుందంటే అతిశయోక్తికాదు.

కవిత మంచి సృజనాత్మక వక్త అందులో ఎలాంటి అనుమానంలేదు, తెలంగాణ జాగృతి సంస్థ పాపులర్ కావడానికి కారణం కూడా కారణం అదే ? మీరు లేఖ రాస్తే తప్పేమిలేదు కానీ, బయటపెడితే తప్పేమిటి? గులాబీ పార్టీకి ఓనర్లం మేమే అన్నందుకు ఈటెల రాజేందర్ ను ఏకాకి చేసారు కదా? అప్పుడు ఈ దయ్యాలు కనిపించలేదా? కేసీఆర్ మనసులో ఏముందో తెలుసుకోకుండా అన్నను టార్గెట్ గా మాట్లాడడం ఎంతవరకు సమంజసం? అందరు చెప్పేది అదేకదా? నేను ఎవ్వరి నాయకత్వాన్ని స్వీకరించను అంటే ధిక్కారం దేనికోసం? కవితకు నలుగురిలో ఉన్న అర్హత ఏమిటి? జైలు కెళ్లిన ప్రతి ఒక్కరు ముఖ్యమంత్రి కాలేరుకదా? నిన్ను గుండెల్లో దాచుకుంటేనే ఆగమాగం అవుతున్నారు? 2018లో మేన బావ హరీశ్ మీ లెక్కన ఎంత బాధపడి ఉండాలే ? అయినా కేసీఆర్ మాట జవదాటలేదు రోడ్ ఎక్కలేదు. అటువంటిది మీరు పాము పగ.. తోక చుట్టం అన్నట్టుగా కేసీఆర్ మీద ఈగ వాలితే ఖబర్దార్ అంటూ మాట్లాడడం దేనికి సంకేతం.ఒక్కటి మాత్రం నిజం కవిత వల్ల పార్టీకి మేలు ఏమోగానీ లిక్కర్ దందాతో సంబంధం ఉన్నందుకు కేజ్రీవాల్ అధికారం కోల్పోయారు, కేసీఆర్ కట్టుకున్న ఆశల సౌధం పేకమేడలా కూలిపోయింది. కేసీఆర్ అండలేక పోతే బతుకమ్మ పేరు వచ్చేదా? కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక 2024లో బతుకమ్మ ఎక్కడ మాయమైంది.మీరు ఏమి చేసినా కేసీఆర్ తనయగానే గుర్తింపు ఉంది. కవితను,కేసీఆర్ ను వేరు వేరుగా చూడలేదు. అందుకే ఎక్కడపోయిన ఆదరణ దొరికింది. అధికారంలో ఉన్నప్పుడు బీసీల రిజర్వేషన్లు తగ్గించిన నోరుమెదపలేదు, ఫూలే విగ్రహం కోసం పట్టుబడుతున్నారు. సామాజిక తెలంగాణ రావాలంటూ డిమాండ్ చేస్తున్నది అధికార దాహం కాదా? మీరు అన్నట్టు బీఆర్ఎస్ ఏమైనా బీజేపీతో లాలూచి పడితే కవితను జైలునుండి తీసుకరావడానికి పడ్డదే తప్ప, అధికారం కోసం అయితే కాదు.ఎవరి ప్రయోజనాలు వారివి అయినప్పుడు అందుకు తగినవిధంగా ఎవరి వ్యూహాలు వారికీ ఉండటం సహజమైన విషయం కేసీఆర్ లాంటి అపరచాణిక్యుడు ముందు కుప్పిగంతులే. కవిత ధిక్కారం ..కాళేశ్వరం, ఈ-కార్, ఫోన్ ట్యాపింగ్ కేసుల వల్ల కేటీఆర్ సైడ్ అయ్యి, పార్టీ పగ్గాలు ట్రబుల్ షూటర్ హరీశ్ చేతికి అందుతాయా? అపర చాణిక్యుడు ఎలా సమన్వయం చేస్తారోననే అభిప్రాయం అందరిలో నెలకొంది.

బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విబేధాలు తారాస్థాయికి చేరాయా? అంటే అవుననేలా పరిస్థితులు కనిపిస్తున్నాయి. నిన్న కవిత, నేడు కేటీఆర్ ప్రత్యక్షంగా కాకున్నా పరోక్షంగా ఒకరిపై ఒకరు కామెంట్స్ చేసుకున్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి కుటుంబం నుంచి కూడా షర్మిల ఇలాగే కొత్త పార్టీ పెట్టారు. కానీ, మధ్యలోనే కాడెత్తేశారు. ఇప్పుడు కవిత సామర్థ్యాలపై ఓసారి పరిశీలిస్తే..కవితకు తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ కూతురుగా ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. అదే రీతిలో పార్టీలో కేసీఆర్ తర్వాత కేటీఆర్, హరీశ్ రావుకు ఎలాంటి ఫాలోయింగ్ ఉందో అలాంటి ఫాలోయింగ్ ను కవిత సంపాదించుకున్నారు. కొత్త పార్టీ పెట్టే వ్యక్తి రాజకీయ జీవితం మచ్చ లేనిదిగా ఉంటేనే పార్టీ నడపటం కష్టమైన ప్రస్తుత రాజకీయాల్లో అటువంటిది లిక్కర్ స్కాం ఆరోపణలతో పార్టీని పెట్టి దాన్ని నడపడం కవితకు కత్తిమీద సామే అని చెప్పాలి. ఏ పార్టీ స్థాపించినా దానికో లక్ష్యం ఉంటుంది. అయితే తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటికే కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, వామపక్షాల వంటి పార్టీలు ఓ బలమైన కారణాలతో పురుడు పోసుకున్నవి. పక్క రాష్ట్రంలో తీసుకున్నాటీడీపీ , వైసీపీ ఆవిర్భావం వెనుక బలమైన ప్రజా లక్ష్యాలు ఉన్నాయి. కొత్త రాజకీయ పార్టీ స్థాపన అంటే ఆషామాషీ వ్యవహారం కాదు. అయితే కవిత పెట్టే కొత్త పార్టీ తనకు అన్యాయం జరిగిందని చెబితే ప్రజలు ఆమోదం తెలిపే స్థితిలో లేరు.ఇప్పుడు బీసీ ప్రజల ఆకాంక్షలను లక్ష్యంగా పెట్టుకొని జాగృతం చేసేందుకు జాగృతి కొత్త కార్యాలయం ప్రారంభించింది. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్, అసమ్మతి వాదులను బీసీ వాదంతో చేరదీసి సెంటిమెంట్ రగిలిస్తే తప్ప కొత్త పార్టీ నిలదొక్కుకునే పరిస్థితి ఉండదు. అయితే కేసీఆర్ లాంటి లెంజడరీ నాయకుడ్ని,కేటీఆర్, హరీశ్ రావు లాంటి రాజకీయ చతురత ఉన్న నేతలను కాదని కవిత తన రాజీకీయ భవిష్యత్తు కోసం పార్టీ పెట్టి వారికి ఎదురెళ్లుతుందా ? ప్రత్యర్థులతో చెయ్యి కలిపే సాహసం చేస్తుందా ? అన్న ఉత్కంఠ పార్టీ వర్గాల్లో నెలకొంది. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినందుకు కవిత పై అధినేత స్పందన ఏ విధంగా ఉంటుంది? టీ కప్పులో తుపాను లా బీఆర్ఎస్ లో ఈ సంక్షోభం మ-ుగియనుందా? ధిక్కారస్వరం నిష్ఫల ప్రయోగమేనా అన్నది వేచి చూడాల్సిందే.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

## ముత్తూట్ ఫైనాన్స్ ₹1 లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్




భారతదేశంలో అతిపెద్ద బంగారు రుణం, కొచ్చిలో ప్రధాన కార్యాలయం కలిగిన నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ (ఎన్బిఎఫ్సి), కేరళ నుండి ప్రతిష్టాత్మకమైన ₹1 లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ (ఎం-క్యాప్) మైలురాయిని దాటిన మొదటి లిస్టెడ్ కంపెనీగా అవతరించింది. ఈ షేర్ ధర నేడు బిఎస్ఇలో ఆల్ టైమ్ గరిష్ట స్థాయి ₹2,542.90ని తాకింది. ముత్తూట్ ఫైనాన్స్ ఇప్పుడు ఎం-క్యాప్ పరంగా టాప్ 100 లిస్టెడ్ ఇండియన్ కంపెనీలలో ఒకటిగా నిలిచింది.ముత్తూట్ ఫైనాన్స్ మేనేజింగ్ డైరెక్టర్ జార్జ్ అలెగ్జాండర్ ముత్తూట్ ఇలా అన్నారు."₹1 లక్ష కోట్ల మార్కెట్ క్యాపిటలైజేషన్ మార్కును దాటడం ముత్తూట్ ఫైనాన్స్కు ఒక మైలురాయి విజయం. ఈ మైలురాయి మా బలమైన ఫండమెంటల్స్, స్థిరమైన పనితీరు, మా కస్టమర్-ముందు విధానం మరియు భారతదేశం అంతటా లక్షలాది మంది మాపై ఉంచిన నమ్మకంలో పాతుకుపోయింది. అవసరమైన సమయంలో భారతీయ కుటుంబాలకు చాలా కాలంగా జీవనాధారంగా పనిచేస్తున్న బంగారు రుణ రంగం యొక్క పెరుగుతున్న గుర్తింపు మరియు అధికారికీకరణను కూడా ఇది నొక్కి చెబుతుంది. మేము ఈ క్షణాన్ని జరుపుకుంటున్నందున, మా విస్తారమైన బ్రాంచ్ నెట్వర్క్ ద్వారా ఆర్థిక చేరికను ప్రోత్సహించడానికి మరియు మా అన్ని వాటాదారులకు స్థిరమైన విలువను అందించడానికి మేము లోతుగా కట్టుబడి ఉన్నాము."ముత్తూట్ ఫైనాన్స్ తన జాతీయ అడుగుజాడలను కూడా వేగంగా విస్తరించింది, ఇప్పుడు దేశవ్యాప్తంగా 4,800 కంటే ఎక్కువ శాఖలను నిర్వహిస్తోంది. కంపెనీ డిజిటల్ లెండింగ్ సొల్యూషన్స్ను రెట్టింపు అవుతోంది మరియు దాని విభిన్న నిలువు వరుసల ద్వారా వ్యక్తిగత రుణాలు, భారతదేశం యొక్క ప్రగతిశీల క్రెడిట్ ల్యాండ్స్కేప్ మధ్య, ముత్తూట్ ఫైనాన్స్ ఆర్థిక వివేకం, సాంకేతిక ఆవిష్కరణలు మరియు ఆర్థిక చేరిక మరియు సిఎస్ఆర్ కార్యకలాపాలకు అచంచలమైన నిబద్ధత ద్వారా ప్రత్యేకంగా నిలిచింది. స్థిరమైన లాభదాయకత రికార్డు, తక్కువ-రిస్క్ రుణ పద్ధతులు మరియు వేగంగా విస్తరిస్తున్న రుణ పుస్తకం ద్వారా గుర్తించబడిన వృద్ధి పథాన్ని ప్రోత్సహిస్తోంది, ఇది ఆర్థిక సేవల రంగంలో పెట్టుబడిదారులలో ప్రాధాన్యత గల ఎంపికగా నిలిచింది.

## ఎవిపిల్ ఇంటర్నేషనల్ డ్రోన్లు



వర్షాకాలంలో, డెంగ్యూ మరియు మలేరియా వంటి వ్యాధులను నివారించడానికి అనేక స్థానిక కార్యక్రమాలు అవసరం. అదే దిశగా పనిచేయడానికి, ఎవిపిల్ ఇంటర్నేషనల్ హైదరాబాద్లోని బంజారా సరస్సు మరియు సంగారెడ్డి సరస్సు అంతటా దోమల పెంపకం ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని దోమల లార్విసైడ్ను పిచికారీ చేయడానికి అధునాతన మీడియం కేటగిరీ డ్రోన్లను మోహరించింది.

ఈ చొరవ రెండు రోజుల ఆపరేషన్లో మొత్తం 3 ఎకరాల విస్తీర్ణంలో విస్తరించింది, ఈ ప్రాంతంలో సమగ్ర దోమల నియంత్రణ లక్ష్యంగా ఏడాది పొడవునా చేపట్టిన ప్రాజెక్టుకు నాంది పలికింది. స్ప్రేయింగ్ కోసం సెంట్రిఫ్యూగల్ నాజిల్తో కూడిన మీడియం-కేటగిరీ డ్రోన్ను ఉపయోగించారు, ఇది లార్విసైడ్ యొక్క ఖచ్చితమైన అనువర్తనాన్ని నిర్ధారిస్తుంది, అదే సమయంలో మానవ బహిర్గతం తగ్గించడం మరియు కవరేజీని పెంచుతుంది. ఎవిపిల్ యొక్క డిజిసిఏ-ఆమోదించబడిన రిమోట్ పైలట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఆర్ పిటిఓ) ద్వారా శిక్షణ పొందిన మరియు ధృవీకరించబడిన 2 పైలట్లతో కూడిన బృందం ఈ కార్యకలాపాలను నిర్వహించింది.

ఎవిపిల్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకురాలు మరియు ఎండీ ప్రీత్ సంధు మాట్లాడుతూ, "ఈ పరివర్తన కలిగించే ప్రజారోగ్యం మరియు భద్రతా చొరవ కోసం పనిచేయడం గౌరవంగా ఉంది. ఎవిపిఎల్లో, ప్రతిభను పెంపొందించడం ద్వారా లేదా సామాజిక ప్రయోజనం కోసం కమ్యూనిటీలను రక్షించడం ద్వారా దేశానికి సేవ చేయడానికి మేము లోతుగా కట్టుబడి ఉన్నాము."అని అన్నారు.

## ఆసూస్ లో ఎంట్రీ-లెవల్ గేమింగ్ ఎవల్యూషన్




భారతదేశపు నంబర్ 1 గేమింగ్ బ్రాండ్ అయిన రిపబ్లిక్ ఆఫ్ గేమర్స్ (ఆర్ఓజి) కి నిలయమైన ఆసూస్ ఇండియా, దాని ఆర్ఓజి మరియు టియుఎఫ్ లైనప్ను మరింత బలోపేతం చేస్తూ ఐదు కొత్త హై-పెర్ఫార్మెన్స్ మోడళ్లను ఆవిష్కరించింది.

టియుఎఫ్ గేమింగ్ ఎ16 మరియు టియుఎఫ్ గేమింగ్ ఎఫ్16 అసాధారణమైన పనితీరు మరియు కఠినమైన మన్నికను అందిస్తాయి, వీటిలో ఎన్విడియా జీఫోర్స్ ఆర్టిఎక్స్ 5070 జిపియు లు ఉంటాయి. ఆర్టిఎక్స్ 5060తో ఆర్ఓజి జెఫిరస్ జి14 మరియు ఆర్టిఎక్స్ 5070 మరియు 5060 వేరియంట్లతో ఆర్ఓజి స్ట్రిక్స్ జి16 తో సహా 2025 ఎన్విడియా జిపియు లైనప్ ద్వారా నడిచే నెక్స్ట్-జెన్ మోడళ్లను పరిచయం చేయడం ద్వారా ఆసూస్ గేమింగ్ ఆవిష్కరణను ముందుకు తీసుకువెళుతూనే ఉంది. ఈ విస్తరించిన లైనప్తో, ఆసూస్ ఆర్ఓజి గేమింగ్ ఎక్సలెన్స్ను పునర్నిర్వచిస్తోంది, తదుపరి స్థాయి పనితీరు, అత్యాధునిక టెక్నాలజీ మరియు ప్రతి గేమర్కు అనుగుణంగా రూపొందించబడిన లీనమయ్యే అనుభవాలను అందిస్తుంది.

## ఆసియన్ సినిమాస్‌తో ఐమ్యాక్స్ కలవనట్టే




హైదరాబాద్‌కు ఐమాక్స్ లొకేషన్ తీసుకురావడానికి ఐమాక్స్, ఆసియన్ సినిమాస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుందని ఇటీవల వచ్చిన వార్తలు పూర్తిగా అబద్ధం. ఐమాక్స్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడం గురించి ఐమాక్స్ వివిధ సంస్థలతో చర్చలు జరుపుతున్నప్పటికీ, ప్రస్తుతం ఎటువంటి ఒప్పందం అమలులో లేదు. ఐమాక్స్ హైదరాబాద్‌కు విస్తరించడానికి ఆసక్తిగా ఉంది మరియు అలా చేయడానికి అవకాశాలను ఇక ముందు కూడా చురుగ్గా అన్వేషిస్తూనే ఉంటుంది.

## ది వెల్త్ కంపెనీ ₹2000 కోట్ల భారత్ భూమి నిధి



పాంటోమత్ గ్రూప్‌లో భాగమైన ది వెల్త్ కంపెనీ అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, దాని ఐదవ భారత్ వాల్యూ ఫండ్ సిరీస్ కింద ₹1000 కోట్ల గ్రీన్ షూ ఆప్షన్‌తో ₹1000 కోట్ల కేటగిరీ ఐఐ ఎఐఎఫ్ అయిన భారత్ భూమి నిధిని ప్రారంభించింది. ఈ నిధి భారతదేశంలోని అభివృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ రంగానికి ప్రైవేట్ ఈక్విటీ-శైలి కఠినతను తీసుకువస్తుంది, అధిక-అవకాశ కారిడార్లు మరియు ప్రధాన నగరాల్లో అమలుకు సిద్ధంగా ఉన్న ప్రాజెక్టులపై దృష్టి సారించింది.

## బజాజ్ అలియాంజ్ లైఫ్ 2024-25 క్లెయిమ్ సెటిల్మెంట్

భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జీవిత బీమా సంస్థలలో ఒకటైన బజాజ్ అలియాంజ్ లైఫ్ ఇన్సూరెన్స్, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 99.29% వ్యక్తిగత మరణ క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి (సిఎస్ఆర్)ను సాధించింది.ఈ సంవత్సరంలో, కంపెనీ 13,994 వ్యక్తిగత జీవిత బీమా క్లెయిమ్‌లను పరిష్కరించింది, ₹ 862.79 కోట్ల క్లెయిమ్ చెల్లింపులను పంపిణీ చేసింది. ఈ మైలురాయి బజాజ్ అలియాంజ్ లైఫ్ తన కస్టమర్ల కుటుంబాలకు అత్యంత ముఖ్యమైన సమయంలో అండగా ఉండటానికి నిరంతర నిబద్ధతను నొక్కి చెబుతుంది. వేగవంతమైన, పారదర్శకమైన భరోసా ఇచ్చే క్లెయిమ్‌ల అనుభవాన్ని నిర్ధారించడం ద్వారా, పాలసీదారుల జీవిత లక్ష్యాలను ట్రాక్‌లో ఉంచడానికి కంపెనీ సహాయపడుతుంది.

## వరి సాగు కోసం "విప్లవాత్మక" కలుపు మందు

కలుపు మందుల విభాగంలో తన అడుగుజాడలను విస్తరించడంపై తీవ్ర దృష్టితో, భారతదేశంలోని ప్రముఖ వ్యవసాయ-రసాయన పరిష్కార సంస్థ క్రిస్టల్ క్రాప్ ప్రొటెక్షన్ లిమిటెడ్ నేడు ఒక ప్రధాన పరిశోధన-ఆధారిత కలుపు మందును ప్రారంభించినట్లు ప్రకటించింది. ఒకసారి ప్రవేశపెట్టిన తర్వాత, ది 3 లక్షల ఎకరాల వరిని కవర్ చేస్తుంది మరియు కీలక మార్కెట్లలో 2.5 నుండి 3 లక్షలకు పైగా ప్రగతిశీల వరి రైతులతో నేరుగా అనుసంధానిస్తుంది.

# ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు



దేశీయ స్టాక్ మార్కెట్ సూచీల వరుస లాభాలకు బ్రేక్‌పడింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో సూచీలు మోస్తరు స్థాయిలో కదలాడాయి. చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ముఖ్యంగా ఫైనాన్షియల్, రియల్టీ షేర్లలో లాభాల స్వీకరణ కనిపించింది. ఐటీ స్టాక్స్ రాణించాయి. సెన్సెక్స్ ఉదయం 82,643.73 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 82,445.21) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా 82,240.40-82,680.79 పాయింట్ల మధ్య ఓ మోస్తరు శ్రేణిలో కదలాడింది. చివరికి 53.49 పాయింట్ల నష్టంతో 82,391.72 వద్ద స్థిరపడింది. నిఫ్టీ ఒక పాయింట్ లాభంతో 25,104.25 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.62గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఏషియన్ పెయింట్స్, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఐసీఐసీఐ బ్యాంక్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 67.33 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3,350 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# వ్యక్తిగత యుపిఐ ఐడి లను ప్రవేశపెట్టిన పేటీఎం




name@ptyes మరియు name@ptaxis వంటి వ్యక్తిగత యుపిఐ హ్యాండిల్స్ను సృష్టించేందుకు అవకాశం కల్పిస్తుంది, దీని ద్వారా మొబైల్ నెంబర్లు దాచవచ్చు మరియు చెల్లింపుల సమయంలో వాటిని పంచుకోవడం అవసరం లేదు.

గోప్యతను బలపరిచి మరింత వ్యక్తిగత యుపిఐ చెల్లింపు అనుభవాన్ని అందిస్తుంది పేటీఎం (వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్), భారతదేశంలోని ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల పంపిణీ సంస్థ మరియు మొబైల్ చెల్లింపులు, క్యూఆర్ కోడ్స్ మరియు సౌండ్బాక్స్‌కు పయనీర్ అయిన పేటీఎం , ఇప్పుడు వ్యక్తిగత యుపిఐ ఐడి లను ప్రవేశపెట్టింది, ఇది గోప్యతను మెరుగుపరుస్తూ మొబైల్ చెల్లింపులను మరింత అనుకూలంగా మరియు భద్రంగా చేయడాన్ని సహాయపడుతుంది. ఈ అభివృద్ధి, నిత్య జీవితంలో డిజిటల్ చెల్లింపులను సులభతరం చేయడానికి మరియు భద్రత కల్పించడానికి సంస్థ తీసుకున్న కట్టుబాటును ప్రతిబింబిస్తుంది.

ఈ కొత్త సౌకర్యం name@ptyes లేదా name@ptaxis వంటి వ్యక్తిగత యుపిఐ ఐడి లను ఎంచుకునే అవకాశాన్ని ఇస్తుంది, దీని ద్వారా వ్యక్తులు తమ మొబైల్ నెంబర్ తెలియజేయకుండా డబ్బును పంపించవచ్చు లేదా స్వీకరించవచ్చు. ఇది ప్రస్తుతం యెస్ బ్యాంక్ మరియు యాక్సిస్ బ్యాంక్ అందిస్తున్న హ్యాండిల్స్తో అందుబాటులో ఉంది, మరియు త్వరలో ఇతర బ్యాంకింగ్ భాగస్వాములకు విస్తరించనుంది.

మీరు ఒక దుకాణదారునికి చెల్లిస్తున్నా, డెలివరీ ఎగ్జిక్యూటివ్తో లావాదేవీ చేస్తున్నారు లేదా కొత్త సరఫరాదారునికి డబ్బు బదిలీ చేస్తున్నారు - పేటీఎం భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన మరియు భద్రమైన చెల్లింపు మార్గంగా కొనసాగుతోంది. వ్యక్తిగత యుపిఐ ఐడి లతో పేటీఎం ఇప్పుడు మరింత గోప్యతను అందిస్తోంది. వినియోగదారు తన వ్యక్తిగత యుపిఐ ఐడి ను ఉపయోగించి డబ్బు పంపినప్పుడు లేదా స్వీకరించినప్పుడు, వారి మొబైల్ నెంబర్ లావాదేవీ వివరాల్లో కనిపించదు. ఇది వ్యక్తిగత సమాచారాన్ని రక్షించడమే కాకుండా వినియోగదారునికి ప్రత్యేకమైన మరియు సులభంగా గుర్తించదగిన చెల్లింపు గుర్తింపును సృష్టించడానికి అనుమతిస్తుంది. ఇది ఒక సరళమైన అనుభవం - నమ్మకం, భద్రత మరియు రోజువారీ సౌలభ్యం కోసం రూపొందించబడింది.

పేటీఎం ప్రతినిధి మాట్లాడుతూ, "మేము చెల్లింపులలో మరింత ఎంపిక మరియు గోప్యతను అందించేందుకు వ్యక్తిగత యుపిఐ ఐడి లను ప్రవేశపెట్టాము. మా వినియోగదారులు తమ మొబైల్ నెంబర్లు ప్రైవేట్గా ఉంచాలనే అభిప్రాయం తెలుపగా, మేము ఆ అవసరాన్ని తీర్చేందుకు ఈ పరిష్కారాన్ని అభివృద్ధి చేసాము. చెల్లింపులను అందరికీ మరింత భద్రంగా మరియు సౌకర్యవంతంగా చేసే ఆలోచనాత్మక కొత్తతనాన్ని అభివృద్ధి చేయడంలో మేము నిబద్ధంగా ఉన్నాము."అన్నారు.

# బిస్లెరి పర్యావరణ దినోత్సవం విజయవంతం



వివిధ రాష్ట్రాల కార్యక్రమం తమిళనాడు, కర్ణాటక, యునైటెడ్ ఆంధ్రప్రదేశ్, మరియు పాండిచ్చేరిల్లోని వేలాది మందిని సమీకరించింది.

బిస్లెరి ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ తమ సమగ్రమైన ప్రపంచ పర్యావరణ దినోత్సవం 2025 కాంపైన్ ను విజయవంతంగా ముగించింది, ప్లాస్టిక్ కాలుష్యంతో ఏకరీతి ప్రయత్నంతో పోరాడటానికి నాలుగు రాష్ట్రాల్లో వేలాది మంది వలంటీర్లను సమీకరించింది. అంతర్జాతీయ ఇతివృత్తం, "ప్లాస్టిక్ కాలుష్యానికి ముగింపు" తో కలిసి ఈ కార్యక్రమం తమిళనాడు, కర్ణాటక, యునైటెడ్ ఆంధ్రప్రదేశ్, పాండిచ్చేరీలలో వ్యూహాత్మకమైన భాగస్వాములు మరియు అట్టడుగు స్థాయి ప్రమేయాలతో గణనీయమైన ప్రభావం చూపించింది. తమిళనాడులో, బిస్లెరి తమిళనాడు వెట్ ల్యాండ్స్ మిషన్ భాగస్వామంతో చెన్నై ఎలైట్ బీచ్, బసంత్ నగర్ లలో నది ఒడ్డున నడక మరియు కోస్తా తీర ప్రాంతం శుభ్రపరిచే డ్రైవ్ కి నాయకత్వంవహించింది. ఈ డ్రైవ్ లో 100 మందికి పైగా వలంటీర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు మరియు . ఆర్. విద్యాధర్,, తమిళనాడు వెట్ ల్యాండ్స్ యొక్క అసిస్టెంట్ మిషన్ డైరెక్టర్ హాజరయ్యారు, ఐఐటి మద్రాస్ వారి ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ క్లీన్ వాటర్, ఇంటర్నేషనల్ డీకార్బొనైజేషన్ మరియు రెన్యువబుల్ ఎనర్జీ అసోసియేషన్, చెన్నై ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మరియు అర్బేజర్ సమీత్ సహా కీలకమైన భాగస్వాములను ఒక చోట సమావేశపరిచింది. కంపెనీ తిరువల్లూరులో నగరం వ్యాప్తంగా శుభ్రపరిచే కార్యక్రమం చేపట్టింది, 20 ప్రభుత్వ కార్యాలయాలను శుభ్రం చేసింది. ముఖ్యమంత్రి డాష్ బోర్డ్ పై ఈ ప్రయత్నాలు ప్రత్యక్ష ప్రసారం చేయబడి తద్వారా పరిధిని పెంచింది. చెన్నై మైలాపూర్ జిల్లాలో, ఇది "బాటిల్స్ ఫర్ ఛేంజ్ "కార్యక్రమం ద్వారా 21 రోజుల "రీసైకిల్ టు రివైవ్ మైలాయ్" సవాలను ప్రారంభించింది, ప్లాస్టిక్ వ్యర్థాల వేర్పాటును మరియు సేకరణను ప్రోత్సహించింది.

తమిళనాడు క్లైమేట్ మిషన్ మరియు జిల్లా పరిపాలనా విభాగం భాగస్వామంతో ఊటీలో రీసైకిల్ చేసిన ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించబడింది. స్థానిక కళాకారులు, ఔత్సాహికులు, విద్యార్థుల ద్వారా పర్యావరణానుకూలమైన ఆవిష్కరణలు ప్రదర్శించబడ్డాయి. తమిళనాడు పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మరియు కోయంబత్తూరు డిస్ట్రిక్ట్ అడ్మినిస్ట్రేషన్ ల సహకారంతో మెగా ఎగ్జిబిషన్ మరియు హ్యాండ్ సిగ్నేచర్ కాంపైన్ కూడా నిర్వహించబడింది. పాండిచ్చేరి కేంద్ర పాలిత ప్రాంతంలో, బిస్లెరి మరియు శ్రీ వెంకటేశ్వర గ్రూప్ లు కలిసి మొక్కలు నాటాయి మరియు అరియూర్, కరియమణికమ్ మరియు కరికలంపక్కంలో శుభ్రతా డ్రైవ్ నిర్వహించబడింది. పర్యావరణ చైతన్యాన్ని ప్రోత్సహించడానికి ఔలగరెట్ మునిసిపాలిటీలో 300 చదరపు అడుగుల "వాల్ ఆఫ్ ఇన్ఫర్మేషన్" చిత్రం ప్రారంభించబడింది. పెద్ద ఎత్తున ప్లాస్టిక్ సేకరణ డ్రైవ్ కూడా జరిగింది. రీసైకిల్ చేయబడిన ప్లాస్టిక్ కుండల్లో నాటిన మొక్కలను దీనిలో పాల్గొన్నవారు అందుకున్నారు, ఇది వలయాకారపు ఆర్థిక వ్యవస్థ నమూనాను తెలియచేసింది.

కర్ణాటకలో, విద్యా భాగస్వాముల ద్వారా యువత నాయకత్వంవహించిన కార్యక్రమాలు వర్ధిల్లాయి. టెరేషియన్ కళాశాల విద్యార్థులు గ్రామాలు మరియు పర్యాటక ప్రాంతాల్లో చైతన్య కార్యక్రమాలు మరియు పరిశుభ్రతా కార్యక్రమాలు నిర్వహించారు, నాగార్జున కళాశాల పాఠశాలలు, సమాజాల్లో ప్లాస్టిక్ సేకరణ డ్రైవ్స్ ను నిర్వహించింది. బెంగళూరులో, నెక్సస్ మాల్ "రీసైకిల్ మరియు రిప్లెనిష్" కార్యక్రమంతో ప్రజా సేకరణ పాయింట్ ను ప్రారంభించింది.

యునైటెడ్ ఆంధ్రప్రదేశ్ లో, మేఘా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫర్ విమెన్, ఒమేగా ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, మరియు ఘట్‌కేశర్ లో ఒమేగా %ా+% కళాశాల నాయకత్వంలో కంపెనీ వారి శక్తివంతమైన విద్యా-సమాజ సహకారం ప్రభావవంతమైన కార్యక్రమాలు జరిగాయి.ఈ కార్యక్రమాల గురించి మాట్లాడుతూ, కే. గణేష్, డైరెక్టర్-సస్టైనబిలిటి %ఁ% కార్పొరేట్ అఫైర్స్, బిస్లెరి ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్, ఇలా అన్నారు, "సమిష్టి చర్య కోసం అత్యవసర అవసరాన్ని చూపించడానికి ప్రపంచ పర్యావరణ దినోత్సవం ఒక అవకాశం కల్పిస్తోంది మరియు ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతం చేసే దిశగా తగిన చర్యలు తీసుకోవడానికి దక్షిణ భారతదేశం అంతటా మేము సమాజాలను సమీకరించినందుకు గర్విస్తున్నాం అన్నారు.

# ఎత్నిక్ స్కిన్ రివైవ్ ప్రారంభం




ఫంగల్ ఇన్ఫెక్షన్లకు సంబంధించిన భయంకరమైన సీజన్లోకి భారతదేశం అడుగుపెడుతున్నందున, సహజ వైద్యంలో ఒక పురోగతి ప్రధాన శీర్షికలను సృష్టిస్తోంది : దీర్ఘకాలిక ఫంగల్ చర్మ ఇన్ఫెక్షన్ల కోసం పేటెంట్ పొందిన, స్టెరాయిడ్ రహిత నివారణ, స్కిన్ రివైవ్ ను ఎత్నిక్ అభివృద్ధి చేసింది. శాస్త్రీయ ధ్రువీకరణతో ఆహార ఆధారిత సంప్రదాయాన్ని మిళితం చేసే తదుపరి తరం వెల్నెస్ బ్రాండ్, ఎత్నిక్ .ఈ ఆవిష్కరణ కీలకమైన సమయంలో వస్తుంది. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ డెర్మటాలజిస్ట్స్, వెనిరాలజిస్ట్స్ అండ్ లెప్రాలజిస్ట్స్ (ఐఎడివిఎల్) ప్రకారం, డెర్మటోఫైటోసిస్ వంటి ఫంగల్ ఇన్ఫెక్షన్లు కొన్ని భారతీయ రాష్ట్రాలలో 61% వరకు జనాభాను ప్రభావితం చేస్తాయి, తేమతో కూడిన వర్షాకాల నెలల్లో కేసులు పెరుగుతాయి. అయినప్పటికీ సాంప్రదాయ చికిత్సలు తరచుగా స్టెరాయిడ్-ఆధారిత క్రీములపై ఆధారపడ తాయి, ఇవి తిరిగి వచ్చే ప్రమాదం కలిగించటం తో పాటుగా ఔషధనిరోధకతను కలిగిస్తాయి. ఇది చర్మవ్యాధి నిపుణులలో ఆందోళన గా మారుతుంది. స్కిన్ రివైవ్ ఇక్కడ వేరే మార్గాన్ని తీసుకుంది. భారతదేశం మరియు అంతర్జాతీయంగా పేటెంట్ పొందిన ఈ ఫార్ములా, దాని ప్రత్యేకమైన కూర్పు మరియు చర్యా విధానం పరంగా విభిన్నమైనది. బాదం సారం, కొబ్బరి నూనె, యూకలిప్టస్ నూనె మరియు చమోమిలేలను కలిపి - ప్రత్యేక ఉష్ణోగ్రత పీడన వెలికితీత పద్ధతుల ద్వారా ప్రాసెస్ చేయబడింది. సి.టి.ఆర్.ఐ. వద్ద నమోదు చేయబడిన క్లినికల్ ట్రయల్స్ 90% కంటే ఎక్కువ సామర్థ్యాన్ని ప్రదర్శించాయి.ఫంగల్ చర్మ వ్యాధులకు నిజంగా పేటెంట్ పొందిన సహజ నివారణను మార్కెట్లోకి తీసుకురావడం ఇదే మొదటిసారి" అని ఎత్నిక్ సహ వ్యవస్థాపకుడు తాజిందర్ విర్క్ అన్నారు. "సాంప్రదాయ వైద్యం పూర్తి గా ప్రభావవంతంగా పని చేయలేని లేని చోట పరిష్కారాలను అందించడానికి మేము ఎత్నిక్ను తీర్చిదిద్దాము. ఆహార ఆధారిత నివారణల జ్ఞానాన్ని కఠిన మైన క్లినికల్ సైన్స్తో మిళితం చేయటం జరిగింది. స్కిన్ రివైవ్ మా మొదటి రుజువు పాయింట్ - మరియు ఇది ప్రారంభం మాత్రమే" అని అన్నారు.

"మా క్లినికల్ ఫలితాలు సాంప్రదాయ చికిత్సలు విఫలమైన కేసులలో స్పష్టమైన, స్థిరమైన మెరుగుదలను చూపుతున్నాయి" అని డాక్టర్ సునీత అన్నారు.

## 4 వ వసంతంలోకి సిట్రోయెన్



సిట్రోయెన్ ఇండియా దేశంలో తన నాల్గవ వార్షికోత్సవాన్ని జరుపుకోవడం గర్వంగా ఉంది, ఇది సౌకర్యం, ఆవిష్కరణ మరియు కస్టమర్-కేంద్రీకృత మొబిలిటీ సొల్యూషన్లను అందించే దాని ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ సందర్భాన్ని జ్ఞాపకం చేసుకోవడానికి మరియు వారి నిరంతర మద్దతుకు కస్టమర్లకు ధన్యవాదాలు తెలియజేయడానికి, సిట్రోయెన్ దాని మొత్తం ఉత్పత్తి శ్రేణిలో ప్రత్యేక వార్షికోత్సవ వేడుక ఆఫర్ను విడుదల చేస్తోంది.

స్టెల్లాంటిస్ ఇండియా ఆటోమోటివ్ బ్రాండ్స్ బిజినెస్ హెడ్ %ఁ% డైరెక్టర్ కుమార్ ప్రియేష్ మాట్లాడుతూ, "భారతదేశంలో మా ప్రయాణం ఆవిష్కరణ, ఆశయం మరియు కస్టమర్లకు అర్థవంతమైన విలువను అందించడంపై స్పష్టమైన దృష్టితో నడిచింది. కేవలం నాలుగు సంవత్సరాలలో, సిట్రోయెన్ యొక్క ప్రపంచ డిజైన్ భాషను లోతైన స్థానిక ఔచిత్యంతో కలిపే వాహనాల పోర్ట్ఫోలియోను మేము ప్రవేశపెట్టాము. భారతదేశంలో సిట్రోయెన్ నాలుగు సంవత్సరాలను జరుపుకుంటున్న సందర్భంగా, మా యువ బ్రాండ్పై నమ్మకం ఉంచినందుకు మా కస్టమర్లకు నేను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేయాలనుకుంటున్నాను. ఉత్పత్తుల నుండి అమ్మకాల తర్వాత సేవల వరకు మా ఆఫర్లను రూపొందించడంలో వారి అభిప్రాయం మరియు ప్రోత్సాహం కీలక పాత్ర పోషించాయి. ఈ పునాదిపై నిర్మించడానికి మరియు దేశవ్యాప్తంగా అనేక మంది కస్టమర్లకు 'సిట్రోయెన్ కంఫర్ట్' అనుభవాన్ని అందించడానికి మేము కట్టుబడి ఉన్నాము." అన్నారు.

## పెరిగిన యుష్ ఆర్ట్ అండ్ బులియన్ లిమిటెడ్ ఆదాయం

గతంలో ఎకెఎం క్రియేషన్స్ లిమిటెడ్గా పిలువబడే ఆయుష్ ఆర్ట్ అండ్ బులియన్ లిమిటెడ్ (బిఎస్ఇ: 540718), మార్చి 31, 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి హెచ్ 2 ఆర్థిక సంవత్సరం 25 మరియు ఆర్థిక సంవత్సరం25 కోసం ఆడిట్ చేయబడిన ఏకీకృత ఆర్థిక ఫలితాలను ఈరోజు ప్రకటించింది. కంపెనీ తన ప్రధాన విభాగాలలో బలమైన డిమాండ్ మరియు వ్యూహాత్మక వ్యాపార చొరవల కారణంగా ఆదాయం మరియు లాభదాయకతలో గణనీయమైన వృద్ధిని నమోదు చేసింది. ఇది కంపెనీ యొక్క క్రమశిక్షణా ఆర్థిక నిర్వహణ మరియు వృద్ధి వైపు దృష్టి సారించిన విధానాన్ని ప్రతిబింబిస్తుంది.

ఆయుష్ ఆర్ట్ అండ్ బులియన్ లిమిటెడ్ కంపెనీ నిర్వహణ ఇలా చెప్పింది, "ఆయుష్ ఆర్ట్ అండ్ బులియన్ లిమిటెడ్ కు ఆర్థిక సంవత్సరం 25 ఒక పరివర్తన సంవత్సరం, బలమైన ఆదాయ వృద్ధి మరియు లాభదాయకతలో గణనీయమైన మెరుగుదల ద్వారా ఇది గుర్తించబడింది. ఈ పనితీరు మా వ్యూహాత్మక కార్యక్రమాల విజయవంతమైన అమలు, క్రమశిక్షణ కలిగిన ఆర్థిక నిర్వహణ మరియు మా అంకితభావంతో కూడిన బృందం ప్రయత్నాలకు నిదర్శనం. స్థిరమైన లాభదాయకత వైపు మేము మలుపు తిరుగుతున్నప్పుడు, మేము మా వ్యాపారాన్ని బాధ్యతాయుతంగా స్కేల్ చేయడం, మా వాటాదారులకు దీర్ఘకాలిక విలువను సృష్టించడం మరియు వృద్ధి మరియు ఆవిష్కరణల ప్రయాణాన్ని కొనసాగించడంపై దృష్టి సారించాము." అన్నారు.

మార్చి 31, 2025తో ముగిసిన అర్ధ సంవత్సరానికి (అక్టోబర్ 1, 2024- మార్చి 31, 2025), కంపెనీ మొత్తం ఆదాయం రూ. 47.19 కోట్లుగా నమోదైంది, ఇది హెచ్ 1 ఆర్థిక సంవత్సరం 25 (ఏప్రిల్ 1, 2024- సెప్టెంబర్ 30, 2024) మొత్తం ఆదాయం రూ. 26.58 కోట్లతో పోలిస్తే 77% వృద్ధి. హెచ్ 1 ఆర్థిక సంవత్సరం 25లో నికర లాభం రూ. 1.56 కోట్లుగా నివేదించబడింది, ఇది హెచ్ 1 ఆర్థిక సంవత్సరం 25లో నివేదించబడిన రూ. 24 లక్షల నికర లాభం. హెచ్ 1 ఆర్థిక సంవత్సరం 25లో ఇపిఎస్ రూ. 0.17తో పోలిస్తే హెచ్ 2 ఇపిఎస్ రూ. 1.02.

## కస్టమర్లకు భద్రతకు వీటీ మార్కెట్స్ ట్రేడింగ్




భారతదేశంలో ప్రముఖ మల్టీ అసెట్ బ్రోకరేజ్ సంస్థ 'వీటీ మార్కెట్స్' రిస్క్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో భారీ అప్‌గ్రేడ్‌ను ప్రకటించింది. ఇందులో ఇంటెలిజెంట్ ఆటోమేషన్, అధునాతన రియల్‌టైమ్ మానిటరింగ్ టెక్నాలజీతో కూడిన యాంటీ ఫ్రాడ్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రవేశపెట్టారు. ఇది కస్టమర్లకు సురక్షితమైన, పారదర్శకమైన, ఫస్ట్ ట్రేడింగ్ వాతావరణాన్ని కల్పించిందని చెప్పవచ్చు. ఈ యాంటీ ఫ్రాడ్ ప్లాట్‌ఫారమ్ మేధస్సుతో కూడిన రూల్ ఇంజిన్ ఆధారంగా పని చేస్తుంది. ఇది తొమ్మిది అధునాతన డిటెక్షన్ రూల్స్ ఉపయోగించి అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించగలదు. మోసాన్ని ముందుగానే పసిగడుతుంది. ట్రేడింగ్ను రియల్‌టైమ్‌లో గమనించగలదు. ఈ శక్తివంతమైన ఆటోమేటెడ్ రిస్క్ మేనేజ్మెంట్ వ్యవస్థకు ప్రత్యేక బ్యాక్ ఆఫీస్ ఇన్వెస్టిగేషన్ మెకానిజం మద్దతు ఉంటుంది.

ఈ నెక్స్ట్ జనరేషన్ యాంటీ ఫ్రాడ్ ప్లాట్‌ఫారమ్‌ను అమలు చేస్తూ వీటీ మార్కెట్స్ తమ కస్టమర్లకు ఎన్నో ప్రయోజనాలు అందిస్తుంది. ఖాతాలను 24/7 నిఘా ద్వారా మోసపూరిత చర్యల నుంచి రక్షణ కల్పిస్తుంది. ముప్పును ముందుగా గుర్తించి వెంటనే స్పందిస్తుంది. అవరోధం లేకుండా ట్రేడింగ్ చేసుకోవడానికి అవకాశం ఇస్తుంది. భద్రతా చర్యలపై స్పష్టమైన సమాచారం, కస్టమర్లకు భరోసా కల్పించడం చేస్తుంది. ఈ విప్లవాత్మక యాంటీ ఫ్రాడ్ అప్‌గ్రేడ్ వీటీ మార్కెట్స్ రెండో దశకంలోకి అడుగుపెట్టిన ఏడాదిలో వచ్చిన ఒక ముఖ్యమైన ముందడుగుగా చెప్పవచ్చు. ఈ యాంటీ ఫ్రాడ్ సిస్టమ్ అప్‌గ్రేడ్ ద్వారా వేగంగా మారుతున్న ప్రస్తుత పరిస్థితులలో ఎదురయ్యే భద్రతా సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడం సాధ్యమవుతుంది. ఆటోమేషన్, అధునాతన మానిటరింగ్ టూల్స్ ద్వారా కస్టమర్ల ఆస్తులను రక్షించగలుగుతుంది.

## లైఫ్ పాలసీదారులకు హెచ్ డి ఎఫ్ సీ రూ. 4102 కోట్ల బోనస్

భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థలలో ఒకటైన హెచ్డిఎఫ్సి లైఫ్, ఏప్రిల్ 17, 2025న జరిగిన కంపెనీ బోర్డు సమావేశంలో రూ. 4102 కోట్ల బోనస్ను ప్రకటించింది. ఇది హెచ్డిఎఫ్సి లైఫ్ తన పార్టిసిపేటింగ్‌లి పాలసీలపై ప్రకటించిన అత్యధిక బోనస్, దీని ద్వారా 21.90 లక్షలకు పైగా పాలసీదారులకు ప్రయోజనం చేకూరింది. ఈ మైలురాయిని మరింత ప్రత్యేకంగా చేసే విషయం ఏమిటంటే ఇది హెచ్డిఎఫ్సి లైఫ్ ప్రయాణం యొక్క 25వ సంవత్సరంతో సమానంగా ఉంటుంది! హెచ్డిఎఫ్సి లైఫ్ ప్రకటించిన వార్షిక బోనస్ ప్రతి నాలుగు సంవత్సరాలకు దాదాపు రెట్టింపు అయింది, తద్వారా లాభాలతో కూడిన నిధి పనితీరు మరియు పాలసీదారు విలువలో స్థిరమైన వృద్ధిని ప్రతిబింబిస్తుంది. ప్రారంభం నుండి అర్హత కలిగిన పాల్గొనే పాలసీలన్నింటికీ కలిపి కంపెనీ మొత్తం రూ. 22,500 కోట్లకు పైగా సంచిత బోనస్ మొత్తాన్ని ప్రకటించింది. మా పాలసీదారులను మరియు వారి కుటుంబాలను జీవిత బీమాతో ఆర్థికంగా భద్రపరచడం మా ప్రయత్నం, తద్వారా వారు నమ్మకంగా సవాళ్లను ఎదుర్కోవడానికి మరియు భవిష్యత్తు కోసం సిద్ధం కావడానికి వీలు కల్పిస్తుంది. కస్టమర్-కేంద్రీకృత విధానంతో, మేము జీవితాలను సురక్షితంగా ఉంచడం కొనసాగిస్తాము మరియు '2047 నాటికి అందరికీ బీమా' అనే దార్శనికతను సాధించడానికి దోహదపడతాము."



# గవర్నర్,-సీఎంల మధ్య యుద్ధం

ఇటీవల బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి చెందడం సంచలనం రేపిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఘటన ఇప్పుడు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, గవర్నర్ థావర్చంద్ గెహ్లాత్ మధ్య తీవ్ర వివాదంగా మారుతోంది. విధాన్ సౌధలో జరిగిన కార్యక్రమాన్ని తాము ఏర్పాటు చేయలేదని సీఎం సిద్ధరామయ్య ప్రకటించిన నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. గవర్నర్ థావర్చంద్ను.. సీఎం సిద్ధరామయ్యే అధికారికంగా ఈ విజయోత్సవ వేడుకకు ఆహ్వానించారని రాజ్భవన్ వెల్లడించింది.
ముందుగా ఆర్సీబీ టీమ్కు రాజ్భవన్లో ఆతిథ్యం ఇవ్వాలని అనుకున్నారు. అయితే ఈ అంశంపై గవర్నర్ కార్యాలయం రాష్ట్ర చీఫ్ సెక్రటరీని సంప్రదించి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేయాలని కోరింది. కానీ ఇలా కాకుండా రాష్ట్ర ప్రభుత్వమే విధాన సౌధాలో నిర్వహించాలని నిర్ణయం తీసుకుందని చీఫ్ సెక్రటరీ తెలిపారు. విధాన సౌధలో నిర్వహించే ఆర్సీబీ ఆటగాళ్ల అభినందన కార్యక్రమంలో పాల్గొనాలని సీఎం.. గవర్నర్ను ఆహ్వానించారని రాజ్భవన్ తెలిపింది.
అయితే తొక్కిసలాట ఘటన స్టేడియం వద్ద జరిగిందని.. విధానసౌధ కార్యక్రమం సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటన జరగలేదని కర్ణాటక సర్కార్ అంటోంది. విపక్షాలు దీన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నాయని ఆరోపణలు చేసింది. అంతేకాదు ఈ కార్యక్రమానికి తాను ఆహ్వానితుడిని మాత్రమేనని.. రెండు గంటలు ఆలస్యంగా తనకు తొక్కిసలాట సమాచారం అందిందని సిద్ధరామయ్య తెలిపారు. విధాన సౌధలో వేడుకకు క్రికెట్ వర్గాల నుంచి తనకు ఆహ్వానం వచ్చిందని.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున కాదని తెలిపారు. అలాగే తనను స్టేడియం వద్ద జరగనున్న కార్యక్రమానికి ఆహ్వానించలేదని చెప్పారు.

# ప్రపంచ తయారీ కేంద్రంగా భారతావని

● సాంకేతిక వస్త్ర రంగం మరింత వేగవంతం ● అన్ని రంగాలలో దేశాన్ని అగ్రగామిగా నిలిపే ప్రయత్నం ● ఆవిష్కరణ మరియు ఎగుమతులను పెంచుతునాం ●అవు షధాలు మరియు ఆటోమొబైల్స్ వంటి కీలక రంగాలను లక్ష్యం చేస్తున్నాం ● పారిశ్రామిక వృద్ధి ఎగుమతి మన విజయానికి తార్కాణాలు ● జీ-7 కోసం కెనడాకు వెళ్లనున్న మోదీ ●మార్గం మధ్యలో సైప్రస్లో ఆగే అవకాశం ● టర్కీకి బిగ్ మెసేజ్ పంపిస్తున్న భారత్ ● సామాజిక మాధ్యమంలో ప్రధాని మోదీ పోస్టు

న్యూఢిల్లీ: భారతదేశ సాంకేతిక వస్త్ర రంగంలో వేగవంతమైన వృద్ధిని ప్రధానమంత్రి మోదీ ఎత్తి చూపారు నేషనల్ టెక్నికల్ టెక్స్టైల్స్ మిషన్ మరియు ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం వంటి కీలక ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ముందుకు సాగుతున్న భారతదేశ సాంకేతిక వస్త్ర రంగంలో వేగవంతమైన వృద్ధిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం హైలైట్ చేశారు.కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ రాసిన వ్యాసంపై స్పందిస్తూ, ప్రధానమంత్రి మోదీ ఎక్స్ లో ఇలా పంచుకున్నారు, "నేషనల్ టెక్నికల్ టెక్స్టైల్స్ మిషన్ మరియు ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకం పథకం వంటి కీలక కార్యక్రమాల ద్వారా భారతదేశ సాంకేతిక వస్త్ర రంగం వేగవంతమైన వృద్ధిని సాధిస్తోంది. ఈ ప్రయత్నాలు తయారీ, ఆవిష్కరణ మరియు ఎగుమతులను పెంచుతున్నాయి, భారతదేశాన్ని ప్రపంచ నాయకుడిగా నిలబెట్టాయి, అని కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ రాశారు."సాంకేతిక వస్త్రాలు వాటి సౌందర్య ఆకర్షణ కంటే వాటి క్రియాత్మక మరియు సాంకేతిక లక్షణాల కోసం రూపొందించబడిన మరియు తయారు చేయబడిన బట్టలను సూచిస్తాయి. అవి బలోపేతం, వడపోత, రక్షణ మరియు మరిన్ని వంటి నిర్దిష్ట పనులను నిర్వహించడానికి రూపొందించబడ్డాయి.దేశంలో సాంకేతిక వస్త్ర రంగాన్ని ప్రోత్సహించడానికి, 2020%-%21 నుండి 2025%-%26 వరకు ?1,480 కోట్ల వ్యయంతో నేషనల్ టెక్నికల్ టెక్స్టైల్స్ మిషన్ ప్రారంభించబడింది. వివిధ ప్రధాన పథకాలు మరియు వ్యూహాత్మక రంగాలలో సాంకేతిక వస్త్రాల వాడకాన్ని ప్రోత్సహించడంపై మిషన్ దృష్టి పెడుతుంది. పరిశోధన, ఆవిష్కరణ మరియు అభివృద్ధిబీ ప్రమోషన్ మరియు మార్కెట్ విస్తరణబీ ఎగుమతి ప్రమోషన్బీ అలాగే విద్య, శిక్షణ మరియు నైపుణ్యం కోసం ఎన్ టిటి ఎం నిధులు కేటాయించబడతాయి.ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహకం పథకం స్వావలంబన లక్ష్యంగా ఉంది.

ఎలక్ట్రానిక్స్, వస్త్రాలు, ఔషధాలు మరియు ఆటోమొబైల్స్ వంటి కీలక రంగాలను లక్ష్యంగా చేసుకుని, ఈ పథకం పెరిగిన ఉత్పత్తి మరియు పెరుగుతున్న అమ్మకాలు వంటి స్పష్టమైన పనితీరు కొలమానాలతో అనుసంధానించబడిన ఆర్థిక ప్రోత్సాహకాలను అందిస్తుంది. ఈ ఫలితాల ఆధారిత విధానం దేశీయ మరియు విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడానికి మరియు స్కేల్ ఆర్థిక వ్యవస్థల సాధనకు మద్దతు ఇస్తుంది.ప్రధానమంత్రి మోదీ ఆమోదం భారతదేశాన్ని అన్ని రంగాలలో ప్రపంచ తయారీ కేంద్రంగా మార్చాలనే ప్రభుత్వ విస్తృత దృక్పథాన్ని ప్రతిబింబిస్తుంది. సాంకేతిక వస్త్ర పరిశ్రమ ముందుకు దూసుకుపోతున్న కొద్దీ, ఇది భారతదేశ పారిశ్రామిక వృద్ధి, ఆవిష్కరణ ఆర్థిక వ్యవస్థ మరియు ఎగుమతి విజయానికి ముఖ్యమైన స్తంభంగా మారడానికి సిద్ధంగా ఉంది. అన్నారు మోడీ జీ7కు హాజరు

**కానున్న ప్రధాని:**

ప్రధాని నరేంద్రమోడీ ఈ నెల 15-17 వరకు కెనడాలోని అల్బెర్టాలో జరగబోయే గ్రూప్ ఆఫ్ సెవెన్ దేశాల శిఖరాగ్ర సమావేశానికి వెళ్లనున్నారు. ఇటీవల, కెనడా ప్రధాని మార్క్ కార్నీ స్వయంగా ప్రధాని మోడీకి ఫోన్ చేసిన జీ-7 సమావేశానికి హాజరుకావాలని ఆహ్వానించారు, దీనికి మోడీ ఒప్పుకున్నారు. అయితే, కెనడాకు వెళ్తూ, మార్గం మధ్యలో సైప్రస్లో ప్రధాని మోడీ ఆగనున్నట్లు తెలుస్తోంది.మధ్యదరా ప్రాంతంలోని దేశాలకు భారత్ చాలా ప్రాముఖ్యత ఇస్తోంది.

సైప్రస్, గ్రీస్ వంటి దేశాలతో సంబంధాలు పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా, ఈ ప్రాంతంలో టర్కీతో సైప్రస్, గ్రీస్ దేశాలకు వైరం ఉంది. ఇదే సమయంలో టర్కీ మనకు వ్యతిరేకంగా పాకిస్తాన్కి సహకరిస్తోంది.



దీంతో, భారత్ శత్రువుకు శత్రువు మిత్రుడు అనే ధోరణిని అవలంబిస్తోంది.ఈ నేపథ్యంలోనే ప్రధాని మోడీ సైప్రస్లో కొద్ది సమయం ఆగవచ్చనే సమాచారం ప్రాముఖ్యతను సంతరించుకుంది. సైప్రస్లో ఇంధనం నింపుకునేందుకు ఉపయోగిస్తారని తెలుస్తోంది. ప్రధాని మోడీ తన స్వల్పకాలిక పర్యటనలో ఆ దేశ అగ్రనాయకత్వంతో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించవచ్చని సంబంధిత వర్గాలు చెప్పాయి. ఈ ప్రాంతంలో టర్కీ దుందుడుకు వైఖరి, విస్తరణవాదంపై సైప్రస్, గ్రీస్ దేశాలు టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ని విమర్శిస్తున్నాయి.గ్రీస్ ప్రాదేశిక జలాల్లో చమురు, గ్యాస్ అన్వేషణ ప్రణాళికలు, సైప్రస్ మారిటైమ్ ఎకనామిక్ జోన్లలో డ్రిల్లింగ్ నిర్వహించడంపై టర్కీపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత్, సైప్రస్, గ్రీస్తో తన బంధాన్ని బలోపేతం చేసుకుంటోంది. ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన 10 ఏళ్లలో సైప్రస్తో సంబంధాలు బలపడ్డాయి. పలు సందర్భాల్లో టర్కీకి వ్యతిరేకంగా సైప్రస్కి భారత్ మద్దతు తెలిపింది.

## ప్రధాని మోదీకి మల్లికార్జున ఖర్గే సంచలన లేఖ



భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం లేఖ రాశారు. లోక్సభలో డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీపై ప్రధానికి లేఖ రాశారు. లోక్సభ డిప్యూటీ స్పీకర్ నియామకం ఆలస్యమవుతుండటంపై లేఖలో మల్లికార్జున ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు.

ఢిల్లీ: భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇవాళ(మంగళవారం) లేఖ రాశారు. లోక్సభలో డిప్యూటీ స్పీకర్ పదవి ఖాళీపై ప్రధానికి లేఖ రాశారు. లోక్సభ డిప్యూటీ స్పీకర్ నియామకం ఆలస్యమవుతుండటంపై లేఖలో ఖర్గే ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 93 ప్రకారం డిప్యూటీ స్పీకర్ ఎన్నిక తప్పనిసరి అని తెలిపారు మల్లికార్జున ఖర్గే.

స్పీకర్ తర్వాత లోక్సభలో రెండో అత్యున్నత స్థానం డిప్యూటీ స్పీకర్దేనని మల్లికార్జున ఖర్గే గుర్తుచేశారు. ప్రతి కొత్త లోక్సభ రెండో లేక మూడో సెషన్లో డిప్యూటీ స్పీకర్ను ఎన్నుకోవడం సంప్రదాయమని ఉద్ఘాటించారు. మొదటి నుంచి పదహారో లోక్సభ వరకు అన్ని లోక్సభల్లో డిప్యూటీ స్పీకర్ ఉన్నారని వివరించారు. కానీ 17వ, 18వ లోక్సభల్లో ఆ పదవి ఖాళీగా ఉందని చెప్పుకొచ్చారు మల్లికార్జున ఖర్గే.

ఇది ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమని మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ప్రధాన ప్రతిపక్షానికి డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వడం సంప్రదాయమని చెప్పారు. ఈ స్థానం ఖాళీగా ఉండటం రాజ్యాంగ ఉల్లంఘన అని తెలిపారు. వెంటనే డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ప్రక్రియ ప్రారంభించాలంటూ ప్రధాని మోదీకి మల్లికార్జున ఖర్గే విజ్ఞప్తి చేశారు.

## "అలాంటి వారు అమెరికాకు వచ్చే హక్కు లేదు"

### భారతీయ విద్యార్థికి సంకెళ్లపై వివరణ



అమెరికాలోని న్యూవార్క్ విమానాశ్రయంలో భారతీయ విద్యార్థికి అక్కడి అధికారులు చేతికి సంకెళ్లు వేసి, బహిష్కరించిన ఘటన దేశవ్యాప్తంగా వైరల్గా మారింది. ఈ ఘటనపై అమెరికా తీరును ప్రవాస భారతీయులతో పాటు, దేశంలోని ప్రజలు ఖండించారు. అయితే, ఈ ఘటనపై భారతదేశంలోని యూఎస్ రాయబార కార్యాలయం కీలక వ్యాఖ్యలు చేసింది.అమెరికా చట్టబద్ధమైన ప్రయాణికులను స్వాగతించడం కొనసాగిస్తున్నప్పటికీ, అక్రమ ప్రవేశం, వీసాల దుర్వినియోగం, అమెరికా చట్టాలను ఉల్లంఘించడాన్ని సహించబోమని, అలాంటి వారికి అమెరికా సందర్శించే హక్కు లేదని యూఎస్ ఎంబసీ పేర్కొంది. "యునైటెడ్ స్టేట్స్ మా దేశానికి చట్టబద్ధమైన ప్రయాణికులను స్వాగతిస్తూనే ఉంది. అయితే, చట్టవిరుద్ధమైన వారికి యునైటెడ్ స్టేట్స్ను సందర్శించే హక్కు లేదు. అక్రమ ప్రవేశం, వీసాల దుర్వినియోగం, యుఎస్ చట్ట ఉల్లంఘనను మేము సహించము" అని భారతదేశంలోని యుఎస్ రాయబార కార్యాలయం ఎక్స్లో రాసింది.అమెరికాలో ఓ భారతీయ విద్యార్థిని నేరస్తుడిగా చూస్తున్నట్లు చేతులకు సంకెళ్లు వేసి, నేలకు నొక్కిపట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్గా మారడంతో వివాదం తలెత్తింది. "నిన్న రాత్రి న్యూవార్క్ విమానాశ్రయం నుండి ఒక యువ భారతీయ విద్యార్థిని బహిష్కరించడం నేను చూశాను చేతులకు సంకెళ్లు వేశారు, అతను ఏడుస్తున్నాడు, అతడి పట్ల నేరస్థుడిలా ప్రవర్తించాడు. ఒక, నేను నిస్సహాయంగా, హృదయ విదారకంగా భావించాను. ఇది ఒక మానవ విషాదం" అని ఓ ఎన్ఆర్ఐ ఈ వీడియోను ఎక్స్లో పోస్ట్ చేశారు.సోషల్ మీడియా యూజర్ కునాల్ జైన్, ఒక సోషల్ ఎంటర్ప్రెన్యూర్ ప్రకారం, ఆ విద్యార్థి హర్యాన్విలో మాట్లాడుతూ, తాను పిచ్చివాడిని కాదని నొక్కి చెబుతున్నాడు, కానీ అధికారులు అతన్ని అలా చూపించడానికి ప్రయత్నిస్తున్నారని చెప్పారు. " ఈ పిల్లలు వీసాలు పొంది ఉదయం విమానంలో వెళ్తారు. ఏదో ఒక కారణం చేత, వారు ఇమ్మిగ్రేషన్ అధికారులకు తమ సందర్శనకు కారణాన్ని వివరించలేకపోతున్నారు. సాయంత్రం విమానంలో నేరస్థుల వలె కట్టి పంపబడ్డారు. ప్రతిరోజూ ఇలాంటి కేసులు 3-4 జరుగుతున్నాయి. గత కొన్ని రోజులుగా ఇలాంటి కేసులు మరిన్ని జరుగుతున్నాయి" అని జైన్ అన్నారు.

దీనిపై అమెరికాలోని భారత రాయబార కార్యాలయం కూడా స్పందించింది. ఈ విషయంపై స్థానిక అధికారులతో సంప్రదిస్తున్నామని చెప్పింది. ముందస్తు నోటీసు లేకుండా వీసాలను రద్దు చేయడం ద్వారా అంతర్జాతీయ విద్యార్థులపై అమెరికా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో ఇది జరిగింది.

"భారతీయత 2025"- అమెరికా నేలపై

# భారతీయ సంస్కృతికి ఘన నమస్సు

### భారతీయత ఒక భావం మాత్రమే కాదు అది జీవన విధానం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:
భారతీయత, ఒక భావం మాత్రమే కాదు %-% అది జీవన విధానం. అది సంప్రదాయానికి ఆలంబన, ఆధునికతకు మార్గదర్శకత్వం. ఈ భావాన్ని ఆధారంగా చేసుకొని సత్సంకల్ప ఫౌండేషన్ నిర్వహించిన "భారతీయత 2025" కార్యక్రమం జూన్ 7న కనెక్టికట్లోని ఏవాన్ హై స్కూల్ వేదికగా అత్యంత వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమం సమకాలీన ప్రపంచంలో భారతీయ ధర్మ, విలువలు, జ్ఞాన సంపదలకు వేదికగా నిలిచింది. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చిన సుమారు 800 మంది ప్రేక్షకులు, కళాకారులు, కుటుంబ సభ్యులు ఈ వేడుకలో పాల్గొన్నారు. భారత దౌత్య కార్యాలయం, న్యూయార్క్ నుండి శ్రీ పీయూష్ సింగ్ గారు ముఖ్య అతిథిగా, గత సంవత్సరం పురస్కార గ్రహీత డా. ఉమా వైజయంతిమాల గారు మరియు లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ఐఏఎస్ అధికారి డా. జయప్రకాశ్ నారాయణ విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతిష్ఠాత్మకమైన శివానంద స్మృతి పురస్కారం ఈ క్రింది ప్రముఖులకు ప్రదానం చేశారు: డా. శారదా పూర్ణ సొంఠీ %-% సంగీతం, సాహిత్యం, విద్యా రంగాల్లో విశిష్ట సేవలకు ప్రొఫెసర్ స్థానేశ్వర్ తిమల్సిన %-% తత్వశాస్త్రంలో లోతైన పరిశోధనలకు డా. సుబ్బారావు బొల్లెపల్లి %-% వైద్య సేవలతో పాటు ధార్మికం, సామాజిక సేవలలో నిబద్ధతకు ఈ సందర్భంగా సత్సంకల్ప సభ్యులచే రూపొందించబడిన "అగస్త్య మహర్షి జీవితం మరియు ఉపదేశాలు" అనే కళాత్మక ప్రదర్శన ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. ఇందులో అగస్త్య మహర్షి, లోపాముద్ర, పరమశివుడు వంటి పాత్రలకు కనెక్టికట్ ప్రాంతానికి చెందిన కళాకారులు జీవం పోసారు.

ప్రాచీన ఋషుల జీవన తత్వాన్ని నేటి యువతకి చేరవేసే ప్రయత్నంగా ఈ నాటిక నిలిచింది. వేదిక పూర్వీక గురుకులాన్ని తలపించేలా అలంకరించబడింది ు ధ్యాన స్థితిలో అమర్చిన చిన్నారుల ప్రతిమాకార అలంకరణ వేదికను ఒక గురుకుల దృశ్యంలా మలిచింది. అగస్త్య మహర్షి ఆధారితంగా నిర్వహించిన శ్లోక పఠనం, చిత్రలేఖన పోటీలు వంటి కార్యక్రమాల ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిన్నారుల నైపుణ్యాన్ని ప్రోత్సహించారు. సత్సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాళ్ళపాక శ్రీధర్ ఈ సందర్భంగా భారతీయత, ధర్మం వాటిని జీవితంలో ఎలా అనుసరించాలో వివరించారు. మహర్షుల జీవితాలపై ఫౌండేషన్ చేపడుతున్న పరిశోధనల గురించి, ముఖ్యంగా అగస్త్య మహర్షిని ఆధారంగా తీసుకున్న ఈ సంవత్సరానికి రెండు గల ప్రధానాంశాన్ని ఆయన విశదీకరించారు. భారతదేశం మరియు అమెరికా అనే రెండు దేశాల పట్ల మనకు ఉన్న ఋణాన్ని, సనాతన ధర్మాన్ని మరియు భారతీయతను ఆచరణలో పెట్టడం ద్వారా తీర్చగలమని స్పష్టం చేశారు. పీయూష్ సింగ్, డా. జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ %-% "మనమంతా భారతీయులమన్న గర్వంతో జీవించాలి. అమెరికాలో నివసిస్తూ రెండు సంస్కృతులనూ ఆనందంగా పండగలా జరుపుకోవాలి" అని అన్నారు. డా. ఉమా వైజయంతి మాల యువతను ఉద్దేశించి %-% "మన శాస్త్రాలను నేర్చుకోవాలని, మన పరంపరల్ని గౌరవిస్తూ జీవించాలనే మార్గాన్ని అనుసరించాలి" అని సూచించారు.

పూజ్య గురువులు శ్రీ శివానంద మూర్తి స్ఫూర్తితో ప్రారంభమైన సత్సంకల్ప ఫౌండేషన్, తరతరాలకు భారతీయతను అందించాలనే దీర్ఘదృష్టితో ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఇది ఒక ఉత్సవం మాత్రమే కాదు ు ఒక పునఃస్మరణ, ఒక ఆత్మవిమర్శ, ఒక ధర్మపథానికి ఆహ్వానం.

## గ్రెటా థన్బర్గ్ను వెనక్కి పంపిన ఇజ్రాయెల్



స్వీడిష్ పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్బర్గ్ను తమ దేశం నుంచి ఫ్రాన్స్కు పంపిస్తున్నామని ఇజ్రాయెల్ విదేశాంగశాఖ వెల్లడించింది.గాజాలో మానవతాసాయం అందించేందుకు ఓ నౌకలో బయల్దేరి వెళ్తుండగా స్వీడిష్ పర్యావరణ ఉద్యమకారిణి గ్రెటా థన్బర్గ్ సహా 12 మందిని ఇజ్రాయెలీ సైన్యం అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఆమెను దేశం నుంచి వెనక్కి పంపినట్లు ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. గ్రెటాను ఫ్రాన్స్కు పంపిస్తున్నామని, అక్కడి నుంచి స్వీడన్కు వెళ్తుందని పేర్కొంటూ..ఇజ్రాయెల్ విదేశాంగశాఖ ఆమె ఫొటోను ఎక్స్లో పోస్టు చేసింది. ఆంక్షలను ఉల్లంఘించి తమ సముద్ర జలాల్లో ప్రవేశించినందుకు గాను ఈ చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించింది. గ్రెటా, మరో ఇద్దరు కార్యకర్తలు, ఓ జర్నలిస్టు ఇజ్రాయెల్ను విడిచివెళ్లడానికి అంగీకరించడంతో వారిని ఫ్రాన్స్కు పంపించామని ఇజ్రాయెల్లోని లీగల్ రైట్స్ గ్రూప్ అదాలా పేర్కొంది. ఇతర కార్యకర్తలు అక్కడి నుంచి వెళ్లడానికి నిరాకరించడంతో వారిని నిర్బంధంలో ఉంచి..అధికారులు విచారిస్తున్నారని తెలిపింది,గాజా పౌరుల కోసం ఆహారం, బేబీ ఫార్ములా తీసుకుని గ్రెటా థన్బర్గ్, మెంబర్ ఆఫ్ యూరోపియన్ పార్లమెంట్ రీమా హసన్తో పాటు మొత్తం 12 మంది జూన్ 6న సిసిలీ ప్రాంతం నుంచి ఓ నౌకలో బయల్దేరారు. ఈ సాయంత్రానికి గాజా చేరుకోవాల్సి ఉండగా.. సోమవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ ఆర్మీ అంత్జాతీయ జలాల్లో వీరిని అడ్డుకుంది. అనంతరం నౌకను ఇజ్రాయెల్ పోర్టుకు మళ్లించాయి. గాజా నలువైపులా ఆంక్షలు ఉండటంతో వీరి నౌకను అదుపులోకి తీసుకున్నట్లు ఇజ్రాయెల్ దళాలు వెల్లడించాయి. అయితే అది సాయం అందించడం కోసం వస్తోన్న నౌక కాదని, కేవలం సెలబ్రిటీల 'సెల్ఫీ' యాత్ర అని ఇజ్రాయెల్ విదేశీ మంత్రిత్వ శాఖ.

# మస్క్తో స్నేహానికి బీటలు.. టెస్లా కారుపై ట్రంప్



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్తో వివాదం నేపథ్యంలో ఇటీవల కొనుగోలు చేసిన టెస్లా కారును దూరం పెడతారంటూ జరుగుతున్న ప్రచారంపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ల మధ్య బంధం ఇటీవల బీటలువారిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో మస్క్కు చెందిన టెస్లా నుంచి కొనుగోలు చేసిన కారును ట్రంప్ దూరం పెడతారనే ప్రచారం జరిగింది. దీనిపై తాజాగా ట్రంప్ స్పందిస్తూ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మస్క్ కు చెందిన టెస్లా కంపెనీ నుంచి ట్రంప్ ఇటీవల ఓ కారు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. మస్క్, ట్రంప్ల మధ్య వివాదం సమయంలో ఆ కారు వైట్హౌస్ వద్ద ఉంది. దీంతో ట్రంప్ ఆ కారును వదులుకుంటారని జోరుగా ప్రచారం జరిగింది. సోమవారం విలేకరుల సమావేశంలో ఓ విలేకరి దీనిపై ప్రశ్నించారు. దీనికి ట్రంప్ బదులిస్తూ.. 'అలాంటిదేమీ లేదు. నేను అందులో చక్కర్లు కొడతా' అని పేర్కొన్నారు. ఈసందర్భంగా వైట్హౌస్లో స్టార్లింక్ సేవలను నిలిపివేసే ఉద్దేశం తనకు లేదని ఆయన స్పష్టంచేశారు. అది మంచి సేవలను అందిస్తుందని కొనియాడారు.

**అమెరికన్ చిన్నారులకు ట్రంప్ ఖాతాలు:** 1,000 డాలర్ల సాయంఇక, మస్క్తో మాట్లాడాలనుకుంటున్నారా? అని మరో విలేకరి ప్రశ్నించగా.. 'నేను అతడి స్థానంలో ఉంటే.. మాట్లాడాలనే అనుకునేవాడిని. అతడు అదే అనుకుని ఉండవచ్చు. ఈ విషయం అతడినే అడగాలి. మా మధ్య మంచి సంబంధం ఉంది. అతనికి అభినందనలు తెలుపుతున్నా' అని పేర్కొన్నారు. కాగా.. ట్రంప్ చేసిన ఈ వ్యాఖ్యల వీడియోను ఓ నెటిజన్ ఎక్స్లో పోస్టు చేశారు. దీనికి మస్క్ హార్ట్ ఎమోజీతో రియాక్టయ్యారు. ఇదిలాఉండగా.. టెస్లా అధినేత వైట్హౌస్లో డ్రగ్స్ వినియోగించారా అనే ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ.. తనకు దాని గురించి కచ్చితంగా తెలియదన్నారు. అయితే మస్క్ అలా చేసి ఉండరనే నమ్మకం తనకు ఉందని పేర్కొన్నారు.ట్రంప్ 'బిగ్ బ్యూటిఫుల్ బిల్'ను మస్క్ వ్యతిరేకించిన నేపథ్యంలో ఇరువురి మధ్య విభేదాలు తలెత్తాయి. ఆ తర్వాత వీరిద్దరూ బహిరంగంగానే పరస్పరం తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ విజయానికి తానే కారణమని మస్క్ చేసిన వ్యాఖ్యలను ట్రంప్ తోసిపుచ్చారు. తానెవరి సాయం లేకుండా నెగ్గానని, డోజ్ నుంచి తప్పించినందుకే మస్క్కు అంత ఆక్రోశమని విమర్శించారు. ఈ క్రమంలోనే లైంగిక వేధింపుల నిందితుడు జెఫ్రీ ఎప్స్టైన్ కేసులో ట్రంప్ పాత్ర ఉందని, అందుకే ఆ కేసు దర్యాప్తు పత్రాలు బయటపెట్టడం లేదని టెస్లా అధినేత ఆరోపించారు.ఈ క్రమంలోనే మస్క్ కొత్త పార్టీ చర్చ కూడా జరిగింది.

## ఐదేళ్లలో రష్యా నాటో దేశాలపై దాడులు

### నాటో జనరల్ సెక్రటరీ హెచ్చరికలు

రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం ఇంకా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా నాటో జనరల్ సెక్రటరీ మార్క్ రూట్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రష్యా నుంచి ముప్పును ఎదుర్కోవాలంటే నాటో సభ్యదేశాలు తమ రక్షణ రంగాన్ని 400 శాతం పెంచుకోవాలని హెచ్చరించారు. ఐదేళ్లలో రష్యా అమెరికా, యూకే సహా నాటో దేశాలపై దాడులు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. లండన్ పర్యటనలో ఉన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.అలాగే ఈ నెల చివర్లో నెదర్లాండ్లో జరగనున్న సదస్సులో 32 నాటో దేశాలు తమ మిలటరీ వ్యయాన్ని పెంచుకుంటాయని ఆశిస్తున్నానని తెలిపారు. మరోవైపు ఉక్రెయిన్పై రష్యా చేస్తున్న భీకర దాడులతో నాటో దేశాల్లో ఆందోళనలు మొదలయ్యాయి. ఉక్రెయిన్తో కొనసాగుతున్న యుద్ధంలో రష్యా ఒకే రాత్రిలో దాదాపు 500 డ్రోన్లతో దాడులు చేసిందని ఉక్రెయిన్ వాయుసేన తెలిపింది. మరోవైపు ఉక్రెయిన్పై రష్యా వరుస డ్రోన్ దాడులతో విరుచుకుపడుతోంది. సోమవారం రాత్రి ఉక్రెయిన్పై 315 షాహెద్ డ్రోన్లతో దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో ఏడుగురు మృతి చెందారు. మరో 34 మంది తీవ్రంగా గాయపడ్డారు.

# భారత్ జనాభా ఏ 146 కోట్లు- తగ్గిన సంతానోత్పత్తి

### 2025నాటికి భారత్ జనాభా 146 కోట్లకు చేరుకుంటుందని ఐరాస అంచనా

ఈ ఏడాది కూడా జనాభాపరంగా ప్రపంచంలోనే నంబర్ 1 స్థానంలో భారత్ కొనసాగుతోంది ఐరాస అనుబంధ సంస్థ ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ (%ఖచీఖీూూ%) పేర్కొంది. ఈ ఏడాది చివరికల్లా జనాభా 146 కోట్లకు చేరుకుంటుదని అంచనా వేసింది. స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ (%ూూపొూ%) పేరుతో విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు తెలిపింది. అయితే జననాల రేటు నిర్దేశిత స్థాయి కంటే దిగువకు పడిపోయిందని వెల్లడించింది. భారత్లో సంతానోత్పత్తి ప్రధాన సమస్యగా ఉందని వివరించింది.

**40 ఏళ్ల తర్వాత తగ్గుముఖం**

ఐరాస నివేదిక ప్రకారం ప్రస్తుతం భారత్లో జననాల రేటు 1.9గా ఉంది. ఏ దేశంలోనైనా సగటు 'రీప్లేస్మెంట్ రేటు' కనీసం 2.1గా ఉండాలి. కానీ, భారత్లో సంతానోత్పత్తి రేటు పడిపోయింది. జననాల రేటు తగ్గిపోయినప్పటికీ భారతదేశ జనాభా సంఖ్య నిలకడగా కొనసాగుతోందని ఐరాస కితాబిచ్చింది. ప్రస్తుతం భారతదేశ జనాభా 146 కోట్ల దరిదాపుల్లో ఉంది. రాబోయే 40 ఏళ్లలో భారత జనాభా 170 కోట్ల గరిష్ఠ స్థాయికి చేరొచ్చు. ఆ తర్వాతి నుంచి జనాభా తగ్గుదల మొదలయ్యే అవకాశం ఉందని ఐరాస విశ్లేషించింది.

**ఐరాస నివేదికలోని అంశాలివీ**

భారత్లోని 68 శాతం జనాభా 15 నుంచి 64 ఏళ్లలోపు వయో వర్గానికి చెందినది. ఇది వర్కింగ్ ఏజ్ గ్రూప్.

అత్యధిక జనాభా వర్కింగ్ ఏజ్ గ్రూప్లో ఉండటం అనేది భారత్కు కలిసొచ్చే అంశం. వర్కింగ్ ఏజ్లోని వారికి తగినన్ని ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ విధానపరమైన మద్దతు లభిస్తే భారత్ ఆర్థికంగా మంచి పురోగతిని సాధిస్తుంది.

భారత జనాభాలో 10-24 ఏళ్లలోపు వారు 26శాతం, 0-14 ఏళ్లలోపు వారు 24శాతం, 10-19 ఏళ్లలోపు వారు 17 శాతం మంది ఉన్నారు.

65 ఏళ్లకుపైబడిన వారు భారత్లో కేవలం 7 శాతం మందే ఉన్నారు.

ప్రజల ఆయుర్దాయాలు పెరుగుతున్నందున రాబోయే కొన్ని దశాబ్దాల్లో 65 ఏళ్లకుపైబడిన వయో వర్గంలోని వృద్ధుల సంఖ్య మరింత పెరగొచ్చు.

2025 నాటికి భారత దేశంలోని పురుషుల సగటు ఆయుర్దాయం 71 ఏళ్లుగా, మహిళల సగటు ఆయుర్దాయం 74 ఏళ్లుగా ఉంది.

ప్రపంచ దేశాల్లో సంతానోత్పత్తి సంక్షోభం

ప్రపంచ దేశాల్లో సంతానోత్పత్తి సంక్షోభం ఏర్పడిందని ఐరాస ఆందోళన వ్యక్తం చేసింది. కుటుంబ నియంత్రణ చర్యలు, గర్భనిరోధక సాధనాల వినియోగం, లైంగిక ఆరోగ్యం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని ప్రజలు ఎవరికి వారుగా సంతానోత్పత్తి నిర్ణయాలను తీసుకోవాలని నివేదికలో పేర్కొంది. ఇప్పటికీ ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు వారి వ్యక్తిగత సంతానోత్పత్తి లక్ష్యాలను గుర్తించలేకపోయారని, జనాభా అంశంలో ప్రస్తుతానికి ఇదే నిజమైన సంక్షోభమని అని ఐరాస హెచ్చరించింది.

**'భారతీయ మహిళల వల్లే ఈ మార్పు'**

1970వ దశకం నాటికి భారతీయ మహిళల సగటు సంతానోత్పత్తి రేటు ఐదుగురు పిల్లలని, కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయిందని యూఎన్ఎఫ్ భారత విభాగం ప్రతినిధి ఆండ్రియా ఎం వోజ్నర్ తెలిపారు. 'భారత ప్రభుత్వం చొరవ వల్ల మహిళల్లో అన్ని రకాల అవగాహన పెరిగింది. ఇప్పుడు భారతీయ మహిళలు సగటున ఇద్దరు పిల్లలకే జన్మనిస్తున్నారు.



ప్రెగ్నెన్సీ సమయంలో సంభవించే మహిళల మరణాలు తగ్గిపోయాయి. అయితే ఈవిషయంలో భారత్లోని వివిధ రాష్ట్రాలు, కులాలు, ఆదాయ వర్గాల్లో తేడాలున్నాయి. సంతానం ఎంతమంది ఉండాలనే దానిపై స్వేచ్ఛగా నిర్ణయం తీసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. సంతానోత్పత్తిలో ప్రజలకు స్వేచ్ఛను కల్పిస్తూ, ఆర్థిక ఉన్నతిని సాధించే గొప్ప అవకాశం భారత్ ఎదుట ఉంది' ఆండ్రియా పేర్కొన్నారు.

# అమ్మకానికి ఆర్‌సీబీ.. ధర రూ.17 వేల కోట్లు




ఐపీఎల్ 2025 సీజన్లో విజేతగా నిలిచిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) 18 ఏళ్ల తమ నిరీక్షణకు తెరదించింది. ఐపీఎల్ జట్లలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన టీమ్గా ఆర్సీబీ గుర్తింపు పొందింది. గత 18 ఏళ్లుగా ఆ జట్టు టైటిల్ గెలవకపోయినా.. అభిమానుల సంఖ్య తగ్గలేదు. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రాతినిధ్యం వహిస్తుండటంతో ఆర్సీబీ క్రేజ్ చెక్కుచెదరలేదు. తాజాగా టైటిల్ కూడా గెలవడంతో ఆ జట్టు ఫ్యాన్ ఫాలోయింగ్ రెట్టింపు అయ్యింది. అయితే ఇంతటి ప్రజాదారణ ఉన్న ఈ ఫ్రాంచైజీని అమ్మేందుకు యాజమాన్యం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఆర్సీబీ ఫ్రాంచైజీని భారత బిజినెస్ టైకూన్ విజయ్ మాల్యా ప్రారంభించారు. ఆయన కంపెనీ కింగ్ఫిషర్ ఎయిర్లైన్స్ లిమిటెడ్.. 2012లో బ్యాంకులకు రుణం చెల్లించలేక మూతపడింది. దాంతో విజయ్ మాల్యా స్పిరిట్స్ వ్యాపారాన్ని కొనుగోలు చేయడం ద్వారా.. డయాజియో ఆర్సీబీని స్వాధీనం చేసుకుంది. ఆర్సీబీ ధర రూ. 16,834 కోట్లు

ఆర్‌సీబీ జట్టును పూర్తిగా లేదా ఫ్రాంచైజీలోని కొంత భాగాన్ని విక్రయించేందుకు డయాజియో ప్రయత్నిస్తున్నట్లు బ్లూమ్‌బెర్గ్ అనే అమెరికా మీడియా సంస్థ పేర్కొంది. ఇప్పటికే డయాజియో కంపెనీ ఆర్థిక సలహాదారులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. జట్టు విలువ సుమారు 2 బిలియన్ డాలర్ల (సుమారు రూ.16,834 కోట్లు) ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. అయితే ఫ్రాంచైజీ విక్రయంపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదని ఆర్‌సీబీ వర్గాలు పేర్కొన్నాయి. అయితే ఈ విషయంపై డయాజియా కంపెనీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.

**అమ్మకం ఎందుకంటే..?**

18 ఏళ్ల తర్వాత ఆర్‌సీబీ తొలి టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఈ విజయం ఫ్రాంచైజీ బ్రాండ్ వాల్యూను రెట్టింపు చేసింది. ఈ సమయంలో ఫ్రాంచైజీని విక్రయించడం ద్వారా డయాజియో గరిష్ట లాభాలను పొందాలని యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆల్కహాల్, పొగాకు సంబంధించిన ప్రత్యక్ష, పరోక్ష ప్రకటనల ప్రచారాన్ని నిషేధించాలని, క్రికెటర్ల ద్వారా ఇతర అనారోగ్యకరమైన ఉత్పత్తుల ప్రమోషన్‌ను ఆపాలని భారత ఆరోగ్య మంత్రిత్వ శాఖ ఒత్తిడి చేస్తోంది. డయాజియో కంపెనీ ప్రధాన వ్యాపారం మద్యం. ప్రభుత్వ నియంత్రణలు వారి వ్యాపారానికి అడ్డంకిగా మారనున్నాయి. ప్రస్తుతం డయాజియో సోడా వంటి నాన్-ఆల్కహాలిక్ బ్రాండ్ ఎక్స్‌టెన్షన్‌ల ద్వారా ప్రచారం చేస్తున్నప్పటికీ, భవిష్యత్తులో ఈ ప్రకటనలను కూడా నిషేధించే అవకాశం ఉంది.

**తొక్కిసలాటతో..**

డయాజియోకు అమెరికా అతిపెద్ద మార్కెట్. అయితే అక్కడ సుంకాలు పెరగడం, వినియోగదారుల తగ్గడంతో ప్రీమియం మద్యం అమ్మకాలపై ప్రభావం పడింది. దాంతో ఆ సంస్థ..ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటుంది. ఈ క్రమంలోనే ఆర్‌సీబీ ఫ్రాంచైజీని అమ్మడం ద్వారా వచ్చే డబ్బులను ప్రధాన వ్యాపారంపై పెట్టాలనే యోచనలో డయాజియో ఉన్నట్లు తెలుస్తోంది. విజయోత్స వేడుకల్లో 11 మంది మరణించడంతో ఆర్‌సీబీ ఫ్రాంచైజీపై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటన డయాజియో కంపెనీపై అదనపు ఒత్తిడి తీసుకొచ్చిందనే అభిప్రాయం కలుగుతుంది.

# టీమిండియా జాక్‌పాట్.. పాపం పాకిస్థాన్



ప్రపంచ టెస్ట్ చాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) విజేత ఎవరో తేలిపోయే సమయం ఆసన్నమైంది. లండన్లోని లార్డ్స్ మైదానంలో బుధవారం నుంచి డబ్ల్యూటీసీ ఫైనల్ జరగనుంది. పాయింట్ల పట్టికలో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా టైటిల్ కోసం బరిలోకి దిగనున్నాయి. గత రెండు ఎడిషన్లతో పోలిస్తే ఈసారి విజేతకు రెండింతల ఎక్కువ ప్రైజ్మనీ దక్కుతుంది. టెస్ట్ క్రికెట్కు పూర్వవైభవం తెచ్చేందుకు ప్రైజ్మనీని భారీగా పెంచింది ఐసీసీ.

డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచే జట్టుకు ఈసారి 3.6 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 30.8 కోట్లు) ప్రైజ్మనీ సొంతమవుతుంది. రన్నరప్కు 2.1 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 17.9 కోట్లు) నగదు బహుమతి అందుతుంది. హ్యాట్రిక్ ఫైనల్ మిస్సయి 3వ స్థానంలో నిలిచిన టీమిండియా కూడా భారీగానే ప్రైజ్మనీ అందుకోబోతోంది. మూడో స్థానంలో నిలిచినప్పటికీ గత రెండు ఎడిషన్ల విజేతల కంటే ఎక్కువ సొమ్మును భారత్ దక్కించుకోబోంది. 1.44 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 12.34 కోట్లు) నగదు బహుమతి పొందనుంది. పాయింట్ల పట్టికలో 4వ స్థానంలో నిలిచిన న్యూజిలాండ్కు 1.2 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 10.26 కోట్లు) ప్రైజ్మనీ వస్తుంది.

**పాపం పాకిస్థాన్!**

పాకిస్థాన్ క్రికెట్ జట్టు పరిస్థితి రానురాను మరింత దయనీయంగా తయారవుతోంది. డబ్ల్యూటీసీ సైకిల్ 2023-2025లో పాక్ టీమ్ చివరి స్థానంతో సరిపెట్టుకుంది. దీంతో బంగ్లాదేశ్, వెస్టిండీస్ కన్నా తక్కువ మొత్తం ఆ జట్టుకు దక్కుతుంది. బంగ్లాదేశ్ 7.2 లక్షల డాలర్లు (దాదాపు రూ. 6.16 కోట్లు), వెస్టిండీస్ 6.1 లక్షల డాలర్లు (సుమారు రూ. 5.21 కోట్లు) నగదు బహుమతిగా అందుకోనున్నాయి.

పాకిస్థాన్కు దాదాపు 4.1 కోట్ల రూపాయల (4.8 లక్షల డాలర్లు) నగదు మాత్రమే దక్కనుంది. పాయింట్ల పట్టికలో బంగ్లాదేశ్ 7, వెస్టిండీస్ 8 స్థానాల్లో నిలవగా, పాకిస్థాన్ చివరిదైన 9వ స్థానంలో ఉంది.

డబ్ల్యూటీసీ సైకిల్ 2023-2025 పాయింట్ల పట్టికలో ఇంగ్లండ్, శ్రీలంక ఐదారు స్థానాల్లో నిలిచాయి. ఇంగ్లండ్ 9.6 లక్షల డాలర్లు (సుమారు రూ. 8.21 కోట్లు), శ్రీలంక 8.4 లక్షల డాలర్లు (దాదాపు రూ. 7.18 కోట్లు) నగదు బహుమతి అందుకుంటాయి. కాగా, 2019-21లో న్యూజిలాండ్, 2021-23లో ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ టైటిల్ గెలిచిన సంగతి తెలిసిందే. ఈ రెండు జట్లు ఇండియాపైనే గెలవడం గమనార్హం.

# పోర్చుగల్ నేషన్స్ లీగ్ విజయం

## క్రిస్టియానో రొనాల్డో ఆనంద కన్నీళ్లు

క్రిస్టియానో రొనాల్డోకు మరో ట్రోఫీ. మరిన్ని రికార్డులు, మరిన్ని ప్రశంసలు. ఆదివారం తన జట్టు నేషన్స్ లీగ్ను గెలవడానికి సహాయం చేసిన తర్వాత పోర్చుగల్ స్టార్ కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఫైనల్లో పోర్చుగల్ స్పెయిన్తో 2-2తో సమం చేయడంలో రొనాల్డో గోల్ చేశాడు, ఆపై అతని సహచరులు పెనాల్టీ షూటౌట్ను 5-3తో గెలవడాన్ని చూశాడు.

నా క్లబ్లతో నాకు చాలా టైటిళ్లు ఉన్నాయి, కానీ పోర్చుగల్ గెలవడం కంటే మెరుగైనది ఏదీ లేదు అని రొనాల్డో అన్నారు. "ఇవి కన్నీళ్లు. ఇది లక్ష్యం నెరవేరింది మరియు చాలా ఆనందంగా ఉంది. 40 ఏళ్ల రొనాల్డో ప్రీ-గేమ్ వార్మప్ కోసం మైదానంలోకి మొదటగా పరిగెత్తాడు, పోర్చుగల్ మద్దతుదారుల నుండి పెద్ద గర్జన వచ్చింది, అతని పేరు చెక్కబడిన జెర్సీలను ధరించిన వారు కూడా ఉన్నారు.

అతని ప్రదర్శన చాలా మంది మద్దతుదారులు సూపర్ స్టార్ను చర్యలో చూడగలిగేటప్పుడు అతనిని రికార్డ్ చేయడానికి వారి సెల్ ఫోన్లను బయటకు తీయడానికి ప్రేరేపించింది. రొనాల్డో శనివారం తాను ఎప్పటికీ ఆడలేనని అంగీకరించాడు.

నేషన్స్ లీగ్ సెమీఫైనల్స్లో 2-1 విజయానికి పోర్చుగల్కు 25 సంవత్సరాల తర్వాత తొలి విజయాన్ని సాధించడంలో అతను పోర్చుగల్కు సహాయం చేసిన మూడు రోజుల తర్వాత అది జరిగింది.ఆదివారం అతను జట్టును మళ్ళీ నడిపించాడు, అయితే ఇది ప్రారంభంలో నిరాశపరిచే ఆట అయినప్పటికీ, స్పెయిన్ కష్టపడి పనిచేసే డిఫెండర్లచే అతని అవకాశాలు పరిమితం చేయబడ్డాయి.మార్టిన్ జుబిమెండి స్పెయిన్ తరపున స్కోరింగ్ ప్రారంభించిన తర్వాత నునో మెండెస్ పోర్చుగల్ను సమం చేశాడు. తర్వాత మైకెల్ ఒయార్జాబల్ విరామ సమయంలో స్పెయిన్ను 2-1తో ఆధిక్యంలో ఉంచాడు.

కానీ రొనాల్డో సరైన సమయంలో సరైన స్థానంలో ఉన్నాడు, మెండిస్ నుండి ఈక్వలైజర్ను కొట్టాడు. 61వ ఆటలో క్రాస్ చేయడం ద్వారా తన నమ్మకమైన అభిమానుల మధ్య ఆనందకరమైన దృశ్యాలు ప్రారంభమయ్యాయి. ఇది పోర్చుగల్ తరపున రొనాల్డో చేసిన 138వ గోల్. తమ దేశం కోసం ఎవరూ ఇంతకంటే ఎక్కువ గోల్ చేయలేదు.

రొనాల్డో దేశం తరపున తన రికార్డును విస్తరించిన 221వ ప్రదర్శనలో ప్రయత్నిస్తూనే ఉన్నాడు, కానీ చివరికి అభిమానుల నుండి నిలబడి చప్పట్లు కొట్టడం మరియు కోచ్ రాబర్టో మార్టినెజ్ కౌగిలింతతో 88వ ఆటలో అలసిపోవలసి వచ్చింది.

రొనాల్డో ఆటలోకి గాయం మోస్తున్నట్లు చెప్పాడు.

"వార్మప్ సమయంలో నేను ఇప్పటికే దానిని అనుభవించాను, కొంతకాలంగా నేను దానిని అనుభవిస్తున్నాను, కానీ జాతీయ జట్టు కోసం, నా కాలు విరగాల్సి వస్తే, నేను దానిని విరగగొట్టేవాడిని" అని రొనాల్డో చెప్పాడు. "ఇది ట్రోఫీ కోసం, నేను ఆడవలసి వచ్చింది మరియు నేను నా సర్వస్వం ఇచ్చాను."సౌదీ క్లబ్ అల్-నాస్ర్ తో రొనాల్డో ఒప్పందం జూన్ నెలాఖరు వరకు మాత్రమే ఉండటంతో అతని భవిష్యత్తు అనిశ్చితంగా ఉంది. ఈ సీజన్ లో ఆ క్లబ్ చివరి సౌదీ ప్రో లీగ్ ఆట తర్వాత అతను సోషల్ మీడియాలో "ఈ అధ్యాయం ముగిసింది" అని పోస్ట్ చేశాడు.సభ్య క్లబ్ ల నుండి "చాలా తక్కువ" ఆఫర్లు వచ్చినప్పటికీ, క్లబ్ వరల్డ్ కప్ కు వెళ్లకూడదని తాను దాదాపు నిర్ణయించుకున్నానని శనివారం అతను చెప్పాడు.రొనాల్డో ఏ క్లబ్ లో ఆడినా, అతను పోర్చుగల్ కోసం ప్రయత్నిస్తూనే ఉంటాడు.

"నేను చాలా దేశాలలో నివసించాను, నేను చాలా క్లబ్ ల కోసం ఆడాను, కానీ పోర్చుగల్ గురించి చెప్పినప్పుడు, అది ఎల్లప్పుడూ ఒక ప్రత్యేక అనుభూతి" అని అతను చెప్పాడు.



# ధోని అంటే కూల్ అండ్ కామ్



టీమ్ఇండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనికి ఐసీసీ హాల్ ఆఫ్ ఫేమ్లో చోటు దక్కిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పలువురు మాజీ క్రికెటర్లు ధోని గురించి మాట్లాడారు.

**అతడో అద్భుతం** :'ఎంఎస్ ధోని ఓ అద్భుతమైన ఆటగాడు. భారత్కు వరల్డ్ కప్పు అందించిన గొప్ప క్రికెటర్. తన జట్టులోని ఆటగాళ్ల బలాలేంటో ఓ కెప్టెన్గా అతడికి తెలుసు. అందుకే వాటిని జట్టు కోసం పూర్తిస్థాయిలో ఉపయోగించాడు.భారత్.. వరల్డ్ కప్ గెలుచుకునేలా కృషి చేశాడు. ఐపీఎల్లోనూ తాను ప్రాతినిధ్యం వహిస్తున్న జట్టును అయిదుసార్లు టైటిల్ విజేతగా నిలిపాడు.' అని దినేశ్ కార్తిక్ అన్నాడు.

**వేగానికి పెట్టింది పేరు:** 'ఎంఎస్ ధోని వేగానికి పెట్టింది పేరు. కళ్లు మూసి తెరిచేంతలో చాలా స్పీడ్గా స్టంపింగ్ చేయడంలో దిట్ట. అలాగే క్రికెట్లో సాధారణంగా కెప్టెన్లు తీవ్రమైన ఒత్తిడిలో ఉంటారు. కానీ ధోని ఎప్పుడూ ఒత్తిడిలో కనిపించలేదు. మైదానంలో కూల్ అండ్ కామ్గా ఉండేవాడు. సారథిగా సరైన నిర్ణయాలు తీసుకునేవాడు' అని నాసిర్ హుస్సేన్ కొనియాడాడు.

**హెలికాప్టర్ షాట్లతో..**:'ఎంఎస్ ధోని హెలికాప్టర్ షాట్లతో పరుగులు రాబట్టాడు. జట్టుకు అవసరమైన సమయంలో అద్భుతంగా రాణించేవాడు' అని రికీపాంటింగ్ అన్నాడు.

**నాకు చాలా గౌరవం..:**

'ఎంఎస్ ధోని అంటే నాకు ఎంతో గౌరవం. చాలా ఏళ్లు అతడు క్రికెట్కు సేవలందించాడు. జట్టును ఎన్నోసార్లు గెలిపించాడు. అతడు ఆడిన విధానం అద్భుతం' అని ఏబీ డివిలియర్స్ అభిప్రాయం వ్యక్తంచేశాడు.

## టీమిండియావైపు దూసుకొస్తున్న

# నయా ఫాస్ట్ బౌలింగ్ సంచలనం



తమిళనాడుకు చెందిన 17 ఏళ్ల నయా ఫాస్ట్ బౌలింగ్ సంచలనం ఆర్ డి ప్రణవ్ రాఘవేంద్ర తనకు మాత్రమే సాధ్యపడుతున్న అసాధారణ వేగంతో బ్యాటర్లను బెంబేలెత్తిస్తున్నాడు. ఇటీవల జరిగిన ఓ టోర్నీలో గంటకు 147.3 కిమీ వేగంతో బంతిని సంధించి వార్తల్లో నిలిచాడు. భారత అండర్-19 క్రికెట్ చరిత్రలో ఇదే అత్యంత వేగవంతమైన బంతిగా రికార్డైంది. గత కొంతకాలంగా ప్రణవ్ ఇంచుమించు ఇదే స్పీడ్ను మెయిన్టైన్ చేస్తున్నాడు. ప్రణవ్ ఇదే కొనసాగిస్తే త్వరలో గంటకు 150 కిమీ స్పీడ్ను కూడా అందుకునే అవకాశం ఉంది. భారత ఫాస్ట్ బౌలింగ్కు సంబంధించి గంటకు 150 కిమీ స్పీడ్ అనేది చాలా అరుదైన మైలురాయి.భారత ఫాస్ట్ బౌలర్లు ఈ స్పీడ్ను అంత ఈజీగా అందుకోలేరు. ఇప్పటివరకు మనం చూసిన వారిలో ఉమ్రాన్ మాలిక్, మయాంక్ యాదవ్ వంటి వారు ఈ స్పీడ్ పరిసరాల్లోకి చేరారు. ఈ స్పీడ్ను చేరుకోవడం ఓ ఎత్తైతే, దీన్ని నిలకడగా ప్రదర్శించడం మరో ఎత్తు. దీన్ని మెయింటైన్ చేయడం చాలా కష్టం. స్పీడ్ను సాధించే క్రమంలో తీవ్రమైన గాయాలవుతుంటాయి. ఒక్కోసారి కెరీర్లే అర్ధంతరంగా ముగిసిపోతుంటాయి.తాజాగా ఈ స్పీడ్ను అందుకొని, మెయింటైన్ చేయగల సామర్థ్యమున్న ఫాస్ట్ బౌలర్గా ప్రణవ్ కనిపిస్తున్నాడు. 150 కిమీ వేగాన్ని అందుకున్న వారిలో ప్రణవ్ అతి పిన్న వయస్కుడు. రెండేళ్లలో ప్రణవ్ 130 నుంచి 147 కిమీ వరకు వేగాన్ని పెంచుకోగలిగాడు. ఇదే అతనిపై అంచనాలను పెంచుతుంది. త్వరలో ఇంగ్లండ్లో పర్యటించబోయే భారత అండర్-19 జట్టుకు ఎంపికైన ప్రణవ్.. అదే పర్యటనలో గంటకు 150 కిమీ వేగాన్ని అందుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదని అతని చూసిన వారంటున్నారు. ఈ చెన్నై స్పీడ్ గన్ ఇంగ్లండ్ పర్యటనలో రెండు టెస్టు, ఐదు వన్డేలు ఆడనున్నాడు. ఈ సిరీస్లు జూన్ 27 నుంచి మొదలుకానున్నాయి.ప్రస్తుతం బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్లో శిక్షణలో ఉన్న ప్రణవ్ తన భవిష్యత్ లక్ష్యాల గురించి మాట్లాడుతూ ఇలా అన్నాడు. నాకు వేగంగా బౌలింగ్ చేయడమంటే చాలా ఇష్టం. రాకాసి బౌన్సర్లతో బ్యాటర్లను భయపెట్టడాన్ని చాలా ఇష్టపడతాను. విపరీతమైన వేగంతో బ్యాటర్ల గ్లోవ్స్ను టార్గెట్ చేస్తుంటే చాలా గొప్పగా అనిపిస్తుంది. ఈ స్పీడ్ను కొనసాగించేందుకు ఖచ్చితత్వంతో సహా చాలా అంశాలపై పని చేయాలి. టీమిండియాకు ఆడటమే నా లక్ష్యమని అన్నాడు. కొసమెరుపు ఏంటంటే.. ప్రణవ్కు ఫాస్ట్ బౌలింగ్ మొదటి ప్రేమ కాదు. చిన్నతనంలో అతను స్ప్రింటర్ కావాలని అనుకున్నాడు. టీనేజ్లోకి అడుగుపెట్టకముందే 100 మీటర్ల రేసును 13.76 సెకెన్లలో పూర్తి చేశాడు.

సూర్య
విజయవాడ
బుధవారం
11 జూన్ 2025



suryachitramagazine@gmail.com

సూర్య సినిమా

# 'కుబేర' వెరీ డిఫరెంట్ ఫిల్మ్ శేఖర్ కమ్ముల అద్భుతంగా తీశారు - కింగ్ నాగార్జున



సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియా మూవీ శేఖర్ కమ్ముల 'కుబేర'. అద్భుతమైన తారాగణంతో కుబేర ఇండియన్ సినిమాలో గేమ్-ఛేంజర్గా నిలవబోతోంది. ఇప్పటికే విడుదలైన కుబేర ప్రమోషనల్ కంటెంట్కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. పోయిరా మామ, 'ట్రాన్స్ ఆఫ్ కుబేర' చార్ట్ బస్టర్ రెస్పాన్స్ తో మ్యూజిక్ చార్ట్స్ లో టాప్ ట్రెండింగ్ లో వున్నాయి. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్తో కలిసి ఎస్విసిఎల్ఎల్పిపై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు. కుబేర తెలుగు, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ, మలయాళ భాషలలో జూన్ 20న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్గా విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని 'పీ పీ డుమ్ డుమ్' పాటని ముంబయిలో గ్రాండ్గా లాంచ్ చేశారు. హీరో కింగ్ నాగార్జున మాట్లాడుతూ... మీరందరూ చూపించే ప్రేమకి కృతజ్ఞతలు. శివ, క్రిమినల్..ఇలా నా కెరీర్ బిగినింగ్ నుంచి నా చిత్రాలకి ఇక్కడ ప్రేక్షకులు ఎంతగానో ఆదరించారు. నా డబ్బింగ్ చిత్రాలు కూడా ఇక్కడ చాలా అద్భుతంగా యాక్సెప్ట్ చేశారు. కుబేర నాకు చాలా స్పెషల్ ఫిలిం. ఏదైనా డిఫరెంట్గా చేయాలి అనుకున్నప్పుడు శేఖర్ వచ్చారు. ఆయనతో గత 15 ఏళ్లుగా పని చేయాలని అనుకుంటున్నాను. ఆయన ఈ సినిమా గురించి చెప్పినప్పుడు మరో ఆలోచన లేకుండా ఓకే చేశాను. శేఖర్ బ్రిలియంట్ ఫిలిం మేకర్. తన సెన్సిబిలిటీస్ అద్భుతంగా ఉంటాయి. తన మనసు చాలా స్వచ్ఛంగా ఉంటుంది. అది స్క్రీన్ మీద కనిపిస్తుంది. జిమ్ సర్భ్ తో కలిసి పనిచేయడం మంచి ఎక్స్పీరియన్స్. తెలుగు చాలా చక్కగా మాట్లాడారు. రష్మిక పవర్ హౌస్ ఆఫ్ టాలెంట్. తన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్స్ అవుతున్నాయి. తను ఈ సినిమాలో అద్భుతంగా నటించింది. డబ్బింగ్ చూసిన తర్వాత తనకు ఫోన్ చేసి అభినందించాను. ఇందులో తన పెర్ఫార్మన్స్ మిమ్మల్ని అలరిస్తుంది. దేవిశ్రీ నా ఫేవరెట్ మ్యూజిక్ డైరెక్టర్. ఈ సినిమా కోసం అవుట్ స్టాండింగ్ మ్యూజిక్ ఇచ్చారు. తన సంగీతంతో సినిమాని మరో స్థాయికి తీసుకువెళ్లారు. ధనుష్ బ్రిలియంట్ యాక్టర్. ఈ సినిమాలో అద్భుతంగా చేశారు. తన ప్రతి సినిమాకి వైవిధ్యం చూపిస్తుంటారు. తనతో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. జూన్ 20న మీరందరూ సినిమా చూసి ఎంజాయ్ చేయాలి' అన్నారు.

## 'ఉస్తాద్ భగత్ సింగ్' షూటింగ్లో జాయిన్ అయిన పవర్ స్టార్



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, డైరెక్టర్ హరీష్ శంకర్, మైత్రి మూవీ మేకర్స్ సెన్సేషనల్ కాంబినేషన్లో తెరకెక్కుతున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమా కొత్త షూటింగ్ షెడ్యూల్ ప్రారంభ మైంది. పవన్ కళ్యాణ్ హైదరాబాద్లో అఫీషియల్ గా షూటింగ్లో జాయిన్ అయ్యారు. పవన్ కళ్యాణ్ ఎంట్రీతో సెట్స్ లో జోష్ నెలకొంది. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరా బాద్లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్ తో పాటు, సినిమాలోని ప్రముఖ తారాగణం కూడా షూటింగ్లో పాల్గొంటోంది. మైత్రి మూవీ మేకర్స్ బ్యానరర్ పై నవీన్ యెర్నేని, వై.రవి శంకర్ భారీ స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాలో శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ఈ చిత్రానికి రాక్స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఆయనంక బోస్ సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు, ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. రామ్-లక్ష్మణ్ ద్వయం యాక్షన్ సీక్వెన్స్లను కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఆనంద్ సాయి ప్రొడక్షన్ డిజైనర్. స్క్రీన్ ప్లే కె. దశరథ్ రాశారు, అడిషినల్ రైటింగ్ సి చంద్ర మోహన్.

## తిరుమలలో నందమూరి బాలకృష్ణ 65వ జన్మదిన వేడుకల హంగామా

నటసింహం, పద్మభూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ 65వ జన్మదినం తిరుమలలోని అఖిలాండం వద్ద ఘనంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బి. శ్రీధర్ వర్మ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకలు భక్తులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా 650 కొబ్బరికాయలు పగలగొట్టి, 6.5 కిలోల కర్పూరంతో గ్రాండ్ హారతి ఇచ్చారు. శ్రీధర్ వర్మ మాట్లాడుతూ, బాలయ్య సినిమాలతో పాటు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ద్వారా ప్రజలకు అద్భుత వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ప్రజలకు మరిన్ని సేవలు చేయాలని తిరుమల వెంకన్నను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకల్లో రుపేష్ వర్మ, సుబ్బు ఇతర ప్రముఖులు పాల్గొని సందడి చేశారు. బాలయ్య జన్మదినం సందర్భంగా భక్తి, ఉత్సాహం, జోష్తో నిండిన ఈ ఈవెంట్ తిరుమలలో హైలైట్గా నిలిచింది. బాలకృష్ణ అభిమానులకు ఈ వేడుకలు పండగలా మారాయి.



## జూన్ 14న తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ -2024 వేడుక

కొంత విరామం తరువాత సినిమా నటీనటులను, సాంకేతిక నిపుణుల ప్రతిభను ప్రోత్సాహించే సంప్రదాయ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం మళ్లీ శ్రీకారం చుట్టింది. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్సును ఇటీవల ప్రకటించిన సంగతి తెలిసిందే. 2024లో విడుదలైన ఉత్తమ చిత్రాలకు వాటిలో





నటించి ఉత్తమ ప్రతిభను చూపిన నటీనటులకు, సాంకేతిక నిపుణులతో పాటు 2014 జూన్ నుండి 2024 డిసెంబర్ 31 వరకు సెన్సారు జరుపుకున్న చిత్రాల్లో కూడా ఉత్తమ చిత్రాలను ఎంపిక చేసి ఇందులో భాగంగా అవార్డ్స్ ఇవ్వనున్నారు. ఇటీవల విజేతల జాబితాను కూడా ప్రటించారు. కాగా అపూర్వ వేడుక కోసం హైదరాబాద్లోని హైటెక్స్ వేదిక సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. జూన్ 14న అంగరంగ వైభవంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ వేడుకను తెలంగాణ ప్రభుత్వం నిర్వహించడానికి సన్నాహాలు చేస్తోంది. దాదాపు కొంత విరామం తరువాత ప్రభుత్వ అందిస్తున్న తెలంగాణ గద్దర్ అవార్డులు -2024 అందుకోవడం పట్ల అవార్డుల విజేతలు, తెలుగు సినిమా ప్రముఖులు, తెలుగు సినిమా ప్రేక్షకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రతిభను గుర్తించి తగు రీతిలో సత్కరించబోతున్న తెలంగాణ ప్రభుత్వం మీద ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు.

## 'సయారా' నుంచి జుబిన్ రొమాంటిక్ ట్రాక్ 'బర్బాద్'

యష్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ మీద మోహిత్ సూరి తెరకెక్కిస్తున్న న్యూ ఏజ్ లవ్ స్టోరీ 'సయారా'. ఈ మూవీతో అహాన్ పాండే తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో అనీత్ పద్దా హీరోయిన్గా నటిస్తున్నారు. రీసెంట్గా రిలీజ్ చేసిన 'సయారా' టీజర్, టైటిల్ సాంగ్ అందరినీ ఆకట్టుకుంది. ఇదొక న్యూ ఏజ్ లవ్ స్టోరీ అని, నేటి ట్రెండ్కి, యూత్ని అద్దం పట్టేలా ఉందని టీజర్ చూస్తే అర్థం అవుతుంది. తాజాగా సయారా నుంచి రెండో పాటను రిలీజ్ చేశారు. 'బర్బాద్' అంటూ సాగే ఈ పాటను యంగ్ సెన్సేషణ్ జుబిన్ ఆలపించారు. ఈ పాటకు దిరిష్ సాహిత్యాన్ని అందించడమే కాకుండా బాణీని సమకూర్చారు. ఇక ఈ రొమాంటిక్ లవ్ సాంగ్ కోసం జుబిన్ను ఎంచుకోవడానికి ప్రత్యేక కారణం ఉందని దర్శకుడు మోహిత్ తెలిపారు. ఈ మేరకు మోహిత్ మాట్లాడుతూ.. 'ప్రేమ పాటల్ని పాడేందుకు ప్రతీ తరంలో ఓ గాయకుడు పుట్టుకొస్తారు. ఈ తరానికి జుబిన్ అలాంటి ఓ గ్రేట్ సింగర్. సయారా ఆల్బమ్లో జుబిన్ ఒక ఫీల్ గుడ్ రొమాంటిక్ ట్రాక్ పాడాలని నేను అనుకున్నాను. నేను బర్బాద్ ట్యూన్ విన్నప్పుడు జుబిన్ గాత్రం సరిగ్గా సరిపోతుందని భావించాను. జుబిన్ స్వరం చాలా ప్రత్యేకమైనది. జుబిన్ పాట పాడితే వాటికి లైఫ్ వచ్చినట్టుగా అనిపిస్తుంది. ఆయన గొంతులో ఇలాంటి రొమాంటిక్ లవ్ సాంగ్స్ ఇంకా ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి. ఏ గాయకుడికైనా ఇది అరుదైన లక్షణం. అందుకే అలాంటి గాయకులు పెద్ద స్థాయికి వెళ్తుంటారు.





## త్రిప్తి కోసం టాలీవుడ్ ఎదురు చూపులు

బాలీవుడ్ లో కొన్ని సినిమాలు చేసినా సరే యానిమల్ తో సూపర్ క్రేజ్ తెచ్చుకుంది త్రిప్తి డిమ్రి. ఒక్క సినిమాతో అమ్మడి ఫేట్ మారిపోయింది. బీ టౌన్ హాలిలిట్ బ్యూటీల్లో ఒకరుగా ఆమె సూపర్ ఇమేజ్ తెచ్చుకుంది. యానిమల్ తో కెరీర్లో జోష్ పెంచుకున్న త్రిప్తి డిమ్రి ఆ నెక్స్ట్ వరుస ఛాన్స్లు అందుకుంటుంది. ఇప్పటికే బాలీవుడ్ లో 3 సినిమాల దాకా చేసిన త్రిప్తికి టాలీవుడ్ నుంచి కూడా ఆఫర్లు వస్తున్నాయని తెలుస్తుంది. ఆల్రెడీ సెట్స్ మీద ఉన్న సినిమాల కోసం కూడా త్రిప్తిని హీరోయిన్ గా అడుగుతున్నారట. ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ కాంబో సినిమాకు త్రిప్తిని తీసుకునే అవకాశం ఉందని టాక్. అదే కాకుండా మరో రెండు సినిమాల్లో కూడా త్రిప్తికి ఛాన్స్ ఇస్తున్నట్టు ఫిం నగర్ టాక్. అందులో ఒకటి పాన్ ఇండియా సినిమా అని తెలుస్తుంది. త్రిప్తి డిమ్రి తెలుగు ఎంట్రీ కోసం ఆమె ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. యానిమల్ సినిమాతో ఆమెకు వచ్చిన హాలిలిట్ ఇమేజ్ ని కొనసాగించాలని చూస్తుంది త్రిప్తి. టాలీవుడ్ నుంచి వచ్చిన ఆఫర్స్ కూడా తన గ్లామర్ షో కోసమే అన్నట్టుగా తెలుస్తుంది. త్రిప్తి స్కిన్ షోకి తెలుగు ఆడియన్స్ కూడా ఫిదా అయ్యారు. యానిమల్ తో ఆమె సోషల్ మీడియా ఫాలోవర్స్ సంఖ్య పెరిగింది. అంతేకాదు ఆమె చేస్తున్న బాలీవుడ్ సినిమాలకు కూడా సూపర్ బజ్ వస్తుంది. ఇక అమ్మడి ఫోటో షూట్స్ అయితే నెక్స్ట్ లెవెల్ అనిపిస్తాయి. కెరీర్ పరంగా యానిమల్ తో వచ్చిన ఈ హైని ఏమాత్రం తగ్గకుండా జాగ్రత్త పడుతుంది త్రిప్తి డిమ్రి.

## "నిశ్శబ్ద" టీజర్ లాంచ్



మనోజ్ కుమార్, ఆశిత రెడ్డి హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా "నిశ్శబ్ద". ఈ చిత్రాన్ని శ్రీ రిషి సాయి ప్రొడక్షన్ బ్యానర్పై శ్రీనివాస్, ఎం.సంధ్యారాణి నిర్మిస్తున్నారు. హారర్ థ్రిల్లర్ కథతో దర్శకుడు రమణమూర్తి తంగెళ్లపల్లి రూపొందిస్తున్నారు. చిత్రీకరణ పూర్తి చేసుకున్న "నిశ్శబ్ద" సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. నిర్మాత శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర టీజర్ ను హైదరాబాద్ లో ఘనంగా రిలీజ్ చేశారు. అనంతరం చిత్రబృందం కేక్ కట్ చేసి నిర్మాత శ్రీనివాస్ బర్త్ డే సెలబ్రేషన్స్ జరిపారు. ఈ కార్యక్రమంలో యువ హీరోలు కృష్ణ, సంజయ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ హీరో కృష్ణ మాట్లాడుతూ – "నిశ్శబ్ద" సినిమా టీజర్ చాలా బాగుంది. మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. డైరెక్టర్ రమణమూర్తి మంచి హారర్ థ్రిల్లర్ మూవీని చూపించబోతున్నాడు. ప్రొడ్యూసర్ శ్రీనివాస్ గారు ఇలాగే చాలామంది యంగ్ టాలెంట్ కు అవకాశాలు ఇవ్వాలి అన్నారు. నిర్మాత శ్రీనివాస్ మాట్లాడుతూ – ఈ రోజు నాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెబుతున్నా. "నిశ్శబ్ద" టీజర్ మీ అందరికీ నచ్చిందని ఆశిస్తున్నా. సినిమా కూడా అంతే బాగుంటుంది. త్వరలోనే మా మూవీని థియేటర్స్ లోకి తీసుకొస్తాం. ఇంకా నాలుగైదు ఇంట్రెస్టింగ్ మూవీస్ మా ప్రొడక్షన్ నుంచి రాబోతున్నాయి. ప్రస్తుతం ఆ చిత్రాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. వీలైనంతమంది కొత్త వాళ్లకు అవకాశాలు ఇచ్చి కంటెంట్ ఉన్న మంచి చిత్రాలు నిర్మించాలని ప్లాన్ చేస్తున్నాం అన్నారు.

## 'డీడీ నెక్స్ట్ లెవల్' స్ట్రీమింగ్

ఈసారి సరికొత్తగా సూపర్ నేచురల్ ట్విస్ట్తో జీ5 సరికొత్త మ్యాడ్నెస్కు తలుపులు తెరిచింది. పాపులర్ హారర్ కామెడీ 'డెవిల్స్ డబుల్' ఇది ' డీడీ నెక్స్ట్ లెవల్'గా అందరికీ సుపరిచితమైన సంగతి తెలిసిందే. 'దిల్లుకు దుడ్డు'లో ఫ్రాంచైజీలో నాలుగో భాగం ఎక్స్క్లూజివ్గా తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో కేవలం జీ5లో మాత్రమే స్ట్రీమింగ్కు సిద్ధంగా ఉంది. క్రియేటివ్ రైటర్, డైరెక్టర్ ఎస్.ప్రేమ్ ఆనంద్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. హాస్యాన్ని అద్భుతంగా పండించి ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తటంలో తనదైన ప్రత్యేకతను సంపాదించు కున్న సంతానం ఇందులో ప్రధాన పాత్రలో నటించారు. ఇంకా సెల్వ రాఘవన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, గీతికా తివారి తదితరులు ముఖ్య పాత్రల్లో నటించారు. ది షో పీపుల్, నిహారిక ఎంటర్టైన్మెంట్ ఈ మూవీ సహ నిర్మాతలుగా వ్యవహరించారు. ఈ యాక్షన్ హారర్ కామెడీలో గందరగోళంతో పాటు ఆశ్చర్యపోయే కామెడీతో పాటు కాస్త చిన్నపాటి భయం కూడా ఉంటుంది. వ్యంగ్యం, స్లాప్స్టిక్ కామెడీ కలగలిసి వినోదాత్మకంగా సినిమాను రూపొందించారు. ఇది కచ్చి తంగా ప్రేక్షకులను కచ్చితంగా ఎంటర్టైన్ చేస్తుంది. కథ విషయానికి వస్తే.. విమర్శనాత్మక స్వభావంతో వ్యవహరించే ఓ సినిమా రివ్యూవర్పై ఓ దర్శకుడు ప్రతీకారం తీర్చుకోవాలనుకుం టాడు. అందువల్ల తనని ట్రాప్ చేయించి ఓ ప్లానింగ్ ప్రకారం శాపగ్రస్తమైన చిత్రంలో ఇరుక్కునేలా చేస్తాడు. ఓ మాయా డైరీ ఈ కథనాన్ని నియంత్రిస్తుం టుంది. అప్పుడు సదరు రివ్యూవర్ ప్రాణాంతకమైన ఆట నుంచి పోరాడి ఎలా బయటపడ్డాడనేదే సినిమా. తన వాక్ చాతుర్యంతో సినిమాలకు రివ్యూలు చెప్పే కిస్సా (సంతానం)కు విచిత్రంగా ప్రవర్తించే దర్శకుడు హిచ్కాక్ ఇరుదయ రాజ (సెల్వరా ఘవన్).. రహస్యంగా ఓ సినిమాను చూడ టానికి వ్యక్తిగతంగా రమ్మని ఆహ్వానిస్తాడు. కిస్సా సాధారణంగా డ్రామాతో కూడిన సినిమా అనుకుని వస్తాడు. కానీ నిజానికి సినిమా అలా ఉండదు. ప్రొజెక్టర్ ఓసారి ఆన్ కాగానే, కిస్సా ప్రపంచం ఒక్కసారిగా తలకిందులుగా మారుతుంది.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044